1946

ఆంధ్రప్రతిష్ఠ

శతావధానులు

సత్యదుర్గేశ్వరకవులు

శ్రీ చింతామణీ ప్రెస్, క్యు. హెచ్. ఇ. జి. 38
కాపీలు 250 27-9-46 రాజమండ్రి.

శ్రీమత్పరదేవతాయైనమః

ఉ ష స్సు

మూడువందలయేండ్లు పైబడు కాలము దనుక దక్షిణ భరత ఖండమును బరిపాలించిన సంగమ సాళువ తుళువ ఆర్వీటి వంశముల చరిత్ర ఇందలి ఇతివృత్తము.

ఏ జాతి, ఏ జాతీయభాష, ఎంతకాల, మెంత ఉన్నతినై, అనుభ శించి తులకించెడినో; ఆ జాతి, ఆ జాతీయ భాష, లోకమున అంతటి మహోదయముతో అంత దనుక తులతూగగలదనునది స్వభావోక్తి. ఇది అనుభవజ్ఞులకు విశ్రంభనీయము. కాబట్టియే- “ఇదమంధతమః కృత్స్నంజాయేత భువనత్రయం, యదిశబ్దాహ్వయం జ్యోతిరా సంసారం నదీప్యతే.” ఆచార్య-దండి ఉపదేశమిట్లు శ్రేష్ఠ దాటుచున్నది - కావ్యాదర్శమున. నిజమునకు అదియే సువర్ణయుగము. అట్టి శుభోదయ దర్శనమునకే ప్రజ సర్వదా ప్రయత్నించుచుండ వలయును.

భావి దేశాభ్యుదయ విధాతలగు యువతీ యువకుల జాతీయ జీవితములను జక్కబరచునది కావ్యము. కనుకనే కః—

“ కావ్యం యశసే ఽర్థకృతే శివేతరక్షతయే
సద్యః పర నిర్వృతయే కాంతాసమ్మిత
త యోపదేశయుజే.”

మ మ్మ టు డు.

Poetry reveals to us the loveliness of nature, brings back the freshness of youthful feelings, revives the relish of simple pleasures, which warmed the

strengthens our interest in human nature, by vivid delianations of its tenderest and softest feelings and through brightness of its prophetic visions helps faith to lay hold on the future life.

Channing.

ప్రాచ్యపాశ్చాత్యులిట్లెలుగెత్తి చాటుచున్నారు. దేశ పురోగమనమునకు ఉద్యమించెడు యువ ప్రజ, మహనీయులగు తన పూర్వికుల ఆ మహోత్కృష్టపు జెయిదములను ఆకళించుట; ప్రప్రథమ కర్తవ్యము. ఆ నాడుగాక, అజ్ఞానహిమకణముల జెమ్మగిల్లిన తద్రక్తనాళములకు గవోష్ణత చెనకదు. దేశశ్రేయోదాయులగు నవనవ్యాసృక్స్రోతః పూరములాకుల్యప్రతోళులందప్పుడ పొంగి పొరలి జాలు వారును. కాబట్టి తాదృశమైన కావ్యోదయ మెప్పుడును దేశమునకు ఆవశ్యకమే. అయిన, ఆ కావ్యసంపద— "శ్రోతుర్మనో వశీకృత్య హితంవక్తి సహేతుకమ్." సాహిత్యసారము. పుట ౮. శ్లో॥ 15.

"Poetry, according to Milton's famous saying, should be simple, sensuous, impassioned.' Essays in crit'cism. P. 100. By Matthew Arnold.

ఈ ప్రవచనములకనుకూలముగ ఉన్నప్పుడే లోకోపకారి కాగలదు. అప్పుడే- "విశ్వశ్రేయః కావ్య" మ్మను వాగనుశాసనుని ఉక్తి అన్వర్థమగును,

ఒకవైపున, గాకతీయాంధ్ర సామ్రాజ్యము మాటినది; మరొకవైపున భరతఖండము నిరంతర బాధలకు గురి అయి ఉన్నది. అట్టి విషమావసరమున, ఆంధ్రులకు తుంగభద్రాతీరము సుస్వాగత మిచ్చినది. అంతట నుండి, తిరిగి ఆంధ్ర ప్రాజ్య సామ్రాజ్య సంపద [illegible]

"పునశ్రీ" శీర్షిక పొందపెట్టబడినది. ఇట్లే, తక్కిటి అధ్యాయముల శీర్షికలును అర్థవంతములు.

అనాడా సందిగ్ధ సమయమున, హరిహరదేవరాయ అఖిలాంధ్ర సామ్రాజ్య సంస్థాపకుడను కీర్తి దొరకగలిగెననిన: దాని కంతకు మూలము, కేవల భగవదవతారమగు ఆ విద్యారణ్య మహర్షి అండయే.

చివరి మూడువంశముల వారును, ఆంధ్రులనుట విదితము. ఇక, మొదటి వంశపు జన్మకథ గ్రహణీయము. వీరివట్ల, చరిత్రకారుల త్రోవలు భిన్న భిన్నములుగ ఉన్నవి— కన్నడులని కొందరు, తెలుగు వారని మరికొందరు. మహర్షి— విద్యారణ్యు డాంధ్రుడని: శ్రీ. కం వీరేశలింగంపంతులుగారు, తమ కవుల చరిత్రలో వ్రాసి ఉన్నారు.

ఆ సోదరులును, ఆంధ్రులనియే కొన్ని నిదర్శనములు వక్కాణించుచున్నవి. హరిహరరాయలు, బుక్కరాయలు: వీరు సంగమ రాజపుత్రులు. ఈ సంగమవంశ మాంధ్రీయమని ఈ— "These indications, al-though dim, point distinctly to the telugu descent of the Sangama line of kings".
Eliot & Dawson. III P. 247. పంక్తి స్పష్టీకృతి చేయుచున్నది.

ఈ— "The Government founded by foreigners was also supported by foreigners and in the Centre of canara, a Telinga court was supported by a Telinga army". Wilks: vol. 1 P. 9. పంక్తియు, వారి ఆంధ్రత్వమును ధ్రువపరచుచున్నది.

మరియు- "Warrangal has fallen .... but a branch of this family appears to have removed to Vizayanagar on the Tungabhadra and founded a

Kingdom there"...........ఫెరిస్తా. Therefore, on the evidence of the Contemporary historian Barni, we are justified in assertaining that Harihara and Bukka, the founders of the Empire Vizayanagar, were persons of Telugu Extraction. .... Kampili and Vizayanagar. P. 26.

ఈ పంక్తులను తత్సమస్యను, పరిష్కరించుచున్నవి. ఈ అంశమును బలపరచెడు గ్రంథము లింకను కొన్ని కలవు.

ఇక ఇప్పు, డది విద్యానగరాంధ్ర సామ్రాజ్య మనదగును. ఆయీ ముఖ్యకారణముల, బ్రస్తుత కావ్యమునకు "ఆంధ్ర ప్రతిష్ఠ" అని నామకరణము చేసితిని.

ఒరిస్సా రాజు తనయకు గృష్ణదేవరాయలకు, జరిగిన వివాహము పట్ల గొన్ని భిన్నాభిప్రాయము లున్నవి. అయిన, దిమ్మరుసునకు మేనల్లుడు రాయలకు సమకాలికుడు అగు నాదెళ్ళ గోపమంత్రి వ్రాసిన ప్రబోధ చంద్రోదయ వ్యాఖ్యలోని ఈ—" ప్రతాపరుద్రస్య గజేశ్వరస్య పుత్రీం పవిత్రీకృత భూతధాత్రీం; ప్రత్యగ్రహీ ద్యః ప్రకటప్రతాపో భద్రాం సుభద్రా మివపాండవేయః. "శ్లోకము పరమార్థమును వెలిబుచ్చుచున్నది.

సమకాలికుల ప్రవచనము లనతిక్రమణీయములు. ఆమె భర్తృనిర్వాసితయై, కొంతదనుక ఏకాంతవాసినిగ రోజులు గడపబెట్టినట్లు

"The fact that the other two Queens figure prominently in some of the records of the reign, while the orissaprincess figures nowhere, lends colour to the tradition that she was neglectd".

అదేకాలమున, ఆమె తన భర్తకు సందేశముగా బంపిన తుక్కా పంచకములోని ఈ—

"చరణ వనాంతే నవ మంజరీషు, న షట్పదో గంధఫలీ మజిఘ్రత్:
సా కిం న రమ్యా? స చ కిం న రంతా? బలీయసీ కేవల మీశ్వరాజ్ఞా."

శ్లోకము తదేకాంత వాసమును స్పష్టీకరించుచున్నది— ఆమెకు తుక్క, అన్నపూర్ణ అను రెండు పేరులు కలవనియు, తుక్క అనగా దుర్గ అనియు తజ్ఞులు నుడువుచున్నారు. ఆ సమయమున ఆమె కడపజిల్లాలోని కంభమువద్ద త్రవ్వించిన తటాక మిప్పటికిని దర్శనీయమై యున్నది. ఈ కథ తత్వశ్రీ ఘట్టమున దర్శనీయము.

రామరాయలు చక్రవర్తి యని పలువురి ఆశయము. అతడు కేవలము ప్రతినిధియే. అయిన, పేరు ప్రతిష్ఠలు గలవాడు: సర్వతంత్ర స్వతంత్రుడు. నాటి చక్రవర్తి సదాశివదేవరాయలు.

అందుకు— **A few epigraphs from Miduturu in the Karnool district (Nos. 409, 410, 412-14 and 417 of 1926) mention two chiefs .... as the King's (Sadasiva Devaraya's) fewdatories. Annual Report on South Indian Epigraphy 1925-26page113** ఇది సాక్షి యనదగును. శ్రీ చిలుకూరి వీరభద్రరావుగారును తమ "అళియరామరాయ" అను గ్రంథమున ఇట్లే వ్రాసి యున్నారు. 1542. క్రీ. శ. ఇది అతని పట్టాభిషేక కాలము.

తాళికోట సమరరంగమున గడుంగడు బలాధికుడగు రామదేవరాయని పతనమునకు పొందపెట్టబడిన పుక్కిటి పురాణములు కొన్ని యున్నవి. అవి కేవలము సత్యదూరములు. అంతటి మహాబలిష్ఠుని పతన మూరక మాటలతో నగు కృత్యముకాదు. ఆ ఓటమికి ముఖ్యముగ కుట్రయే మూలమని ఈ— "**These two Captains,**

being of one religion with the four kings who were Moores (Mahammadans), wrought means with them to betray their own king into their hands." Purchas, X, P P. 92—3. by C. Frederick. వాక్యము ఘోషించుచున్నది. అట్లు కానిచో, తప్పక ఆంధ్రులే గెల్చి ఉందురు. బహమనీ ప్రభువు లంద రొకటై వచ్చినను. అఖండ సామ్రాజ్య ధౌరేయులగు ఆంధ్రులనట్లు కన్నెత్తియైన జూడజాల; రిక, గెల్పెక్కడిది? నిజమునకు వారికంతటి బలమును, లేదని ఇదే గ్రంధకర్త: "These four kings were not able to overcome this city and the king of Bezeneger"......... ఇట్లు వ్రాయుచున్నాడు. ఇది యంతయు, సమరశ్రీ ఘట్టమున జూడనగును.

దక్షిణ భరత ఖండము నంతను, విద్యానగరాంధ్రులు పరిపాలించిన ట్లీ కావ్యము నుడువుచున్నది. అయిన, ఒరిస్సా భామినీపతులు తేరా? అను సందేహము జనింపవచ్చును పాఠకులకు. భామినీపతులపై ఆంధ్రుల పలుకుబడి చెలామణియైనట్లు, కృష్ణదేవరాయని చరిత్ర. సదాశివదేవరాయని చరిత్రయు, వేనోళ్ళ జాటుచున్నవి. ఇక, కళింగోత్కళల రాజు కూడ, ఆంధ్ర కిరీటమునకు సామంతు డని ఈ—

"It seems, however, that the king of Orissa, one of those conquered by KrishnaDevaraya, acknowledged the sovereignty of Sadasiva, as we may deduce from the grant of 1558 of Timmaraja, described as son of the King of Orissa. Arvidu Dynasty of Vijayanagar. P 55. సూక్తి వ్యక్తీకరించుచున్నది. కృష్ణదేవరాయని కాలమున గూడ, ఉత్కలరాజు తలవంచినట్లు చరిత్ర చాటుచున్నది.

నేగునట్టి బయలు", ఇట్లు తనకవితావిహారమునకు, విక్రమించినాడు మనచరిత్రలో. ఆంగ్లేయులకు భరతఖండమున నివసింప దానొసగిన మహోదారుడు, మన తెలుగు చక్రవర్తి అని— " We know that in 1639 the King of Vijayanagar was named Ranga or Sri Ranga,................Mr. Day, the head of the English trading station at Madras, obtained from the King a grant of land at that place......................... on which Fort. St. George was afterwards constructed". A Forgotten Empire. P. 223. ఈ సంగతి ధ్రువపరచుచున్నది. ఇయ్యెడ, నేటి ఆంధ్రులు గర్వింపదగును. ఇందలి ఇతివృత్తపు పరిమితియు ఇంతవరకే— 1335–1644 A. D. ఈకావ్యము నిమిత్తము, పరిశోధితములైన ముఖ్య చరిత్ర గ్రంథముల నిందు వివరించితిని.

రాజమండ్రి.
28-8-46

ద్వాదేశి నశ్వరశర్మ.
శతావధాని.

గౌతమీ గ్రంథాలయము, రాజమహేంద్రి.

గ్రంథము.	గ్రంథకర్త.
హిందూదేశకథాసంగ్రహము (మహమ్మదీయమహాయుగము)	కొమర్రాజు లక్ష్మణరావుగారు
జీర్ణకర్ణాటకరాజ్యము	చిలుకూరి వీరభద్రరావుగారు
జీర్ణవిజయనగరచరిత్ర	కుందూరి ఈశ్వరదత్తుగారు
A Forgotten Empire (Vijayanagar)	Robert Sewell.
The Arvidu dynasty of Vijayanagar	The Rev. Henry Heras.

శ్రీరామమోహనభక్త పుస్తక భాండాగారము: రాజమహేంద్రి.

విజయనగరసామ్రాజ్యమందలి

ఆంధ్రవాఙ్మయచరిత్ర 1,2 భా॥ చేకుమళ్ళ అచ్యుతరావుగారు

అళియరామరాయలు చిలుకూరి వీరభద్రరావుగారు

ఆంధ్రసాహిత్య పరిషత్: కాకినాడ.

రాయవాచకము విశ్వనాథరాయనిస్థానాపతి.

Studies in Vijayanagar polity K. Eswara Dutt. M. A.

Kampili and Vijayanagar N. Venkataramanayya, M.A. PH. D.

ARTS COLLEGE, Rajahmundry.

Yet-remembered Ruler of a long forgotten Empire. S. KrishnaSwami Ayyangar
(KrishnaDevaraya of Vijayanagar)

Studies in the history of the third dynasty of Vijayanagar. N. VenkataRamanayya. M.A.

Vijayanagar: origin of the city and the Empire N. VenkataRamanayya. M. A.

P. R. COLLEGE, Cocanada.

Sources of Vijayanagar Empire S. KrisnaSwami Ayyangar

Social and political life in the Vijayanagara Empire Vol. 1-2 Dr. B.A. Saletore M.A. PH.D.

The Andhra Historical Re-search Society: Rjy.

Origin, Growth, and Decline

ి.

పుగారు
పుగారు

గాపతి.

A.

H, D.

ıgar

M.A.

M. A.

gar

H.D.
jy.

ulu

శ్రీ

కృతిభర్త:



శ్రీయుత బలభద్ర వెంకటరాజు,

శ్రీమత్పరదేవతాయైనమః

సమర్పణము.

శ్రీగలవాడు, భక్తకుల శీతకరుం, డఖిలార్థవేది, స
ర్వాగమ తత్త్వముల్ దెలిసినట్టి బుధాగ్రణి, మాధురీ ప్రభా
వాగమృత ప్రశస్తుల ప్రపంచ మయుండగు విష్ణుమూర్తి, శో
భాగురుదృష్టిమై గనుత, వైశ్యకులోద్భవు వేంకటార్యయున్.

పడగళల గోత్రుడగు బలభద్రి వెంక
టచల మను నాత డీ వంగడాన ముఖ్యు
డార్య భాషల నాసక్తి నంది తిరుగు
వాడు గలవాడు దేవతాభక్తి నెపుడు.

వర్తకమ్మున, నిరతమ్ము బరగు వాడు
ఆత; డాతని అర్ధాంగి ఆమె భావ
నమ్మ; వారల కిరువుర, కవతరించె
లలిత గుణియైన వెంకటరత్న; మవని.

అతనికి తత్సతీ తిలకమా అల సుబ్బమ యందు పుట్టె దే
వత లన బెద్ద లన్న గడు భక్తి నెలార్చెడు వాడు, పాత్రతా
వితరణ మున్న వాడు, గుణి, వేంకటరాజు; సుసాధ్వి సుబ్బరా
జతనికి ధర్మపత్ని; సిరి సంపదలుం గలవా; డశేషతన్.

అతడు బొండాడ గంగయ్య ఇతని బెంచి
పెద్ద జేసిన వ్యక్తి; ఆ పెద్ద మనిషి
తాత ఇతనికి, తల్లికి దండ్రి; పేరు

పెద్దవాడై పుట్టె వెంకటరమణ, ఆ
యన భార్య మంగతాయారు; పిదప
రెండవ వాడై ధరిత్రి ఉద్భవ మందె;
సూర్యనారాయణ సూను; దవల
మూడవ పుత్రుడై పొడసూపె ఉన్నట్టి
వారలలో, వీరభద్రరావు
నాలవ వాడై జనన మూనె వారల
యందు బ్రహ్మానంద; మపని యందు

ఇంక, ఆడు సంతున బ్రభవించె బెద్ద
కూతురై పుష్పవతి; చిన్న కూతు రయి జ
ననము నందిన, దల రంగనాయ కమ్మ
క్రమముగా నేటి; కీ వణి గ్దంపతులకు.

అనుకొన శ్రీ దొకప్పుడును, ఆంధ్రప్రతిష్ఠను నీకు అంకితం
బొనరుతు నంచు; స్నేహమును, ఉండిన యట్లగుపింపదింత కుఁ
మును పెటు జూచినఁ మనకు; బూ_ర్తిగ ఆ పరమేశ్వరీ శుభే
క్షణములె దీని కంతకును కారణ; మోయి, వణి క్కులాగ్రణీ!

అది, ఒకనాటి దివ్య దుదయం; బల చోటు బజారువీధి; అ
య్యెదనున అప్పు, డేనును మ దాపుడు వెంకటరత్నముఁ గృతి
పదమును గూర్చు మంత్రణములం బడియుండ; అదేక్షణంబునఁ

ఆతడు నందివాడకవి సంతతకు మున్నె ఎరింగి యుంట, దా
నాతని నుండి సన్నను మ దంతరముం గ్రహియించి, ఉల్లస
చ్చేతసుడై భవ ద్గృహము చెంతకు దోడ్కొని వచ్చె, సీకు వి
ఖ్యాతి ఘటించు పూన్కి అవు; డద్భుతనాంధ్ర కవిత్వభూములన్

అప్పు డెరిగితి, అతడు బొండాడ వారి
ఇంటి నరసింహ మని; భవ ద్వృద్ధి, కెపుడు
మలయు జూచెడు నీ మేనమామయని; వి
పశ్చి దభిమాని యని; బలభద్ర వంశ్య!

తొందరపుంబను ల్నదుమ దోగితో లేదో; అదేశుగాన, సు
మ్ముం దగ మేడపైకి గొనిపోయితి; నంతట మేనమామ సూ
టం, దులకించు అర్ధము కడంట గ్రహించితి; నాపయిం గృతిం
బొందితి; వాంధ్రపుత్ర! పరువుంగల నూనిసి నైతి; వింతకున్.

కట్టితి, పాండురంగనికి గౌతమి యొడ్డున ఆలయమ్ము; చే
పట్టి తఖండ సంపద గృపామయు డా తని గొల్చి; నేను, సా
మ్రాట్టుల కేని జేకొనగ రాని మహాకృతి నంద గల్గి; తి
మట్టుకు, ధన్య జీవివి సుమా; బలభద్రుని వెంక టాభిధా!

మన తెనుగుం బ్రదేశపు దుమా, మరలక్ బురణింప కుందునా?
ధనికులలోన వాఙ్మయపు దాహమొ; లేక, కవీంద్రచంద్రులన్
ఘనికతయో; చివిర్చి బహుధా పొదలాడిన: గాని, ఇంతకుక్
గనబడ దా అదృష్ట; మనఘా! మన గడ్డ మహాత్మ్య మెట్టిదో!

కలిగిన దింత; ఇంక, తెను గమ్మకు గూర్చెదు ముద్దు పట్టిపై
కొలగుము;నాది ఈ తెలుగు మేదిని,నాది తెలుంగు బాస అగ
పలుకుల మాతృ భూమికిసపర్యలొనర్పుము; కాంచు మింతగా
గలిగిన దానికిగ ఫలము; గాంచుము, వెంకటరాజ! శ్రేష్ఠతల్,

చక్రవర్తుల నిండుసభల వేదికలపై
పొంగలించిన తోకప్పుడు తలిర్చి
విరవీగినది పృథ్వీశుల దర్బారు
లందున గొంత కాలమ్ము నిలిచి
ప్రతినిధిరచ్చలగ గ్రాలె గొన్నాళ్ళుర్వ
గడ్డకు నాగరకత నమర్చి
తెగబారె మంత్రుల మొగసాలలం గొంత
దనుక స్వజాతీయ తను వెలార్చి
తెనుగు నుడికార; మిప్పు డా దినము లెల్ల
మారిపోయిన; విక, ప్రజా మందిరములె
మేలు కోవలె; మాతృ భూమిం గలట్టి
పూర్వ సౌభాగ్య, మపుడె పెం పొందు; నోయి!

మున్నూర్ఱేడులు 'దక్షిణా పథము సంపూర్ణంబుగా ఏలి చే
కొన్నాం ధ్రాంధ్రులఖండ వైభవయశఃకూజత్ప్రభుత్వోన్నతుల
ము; నాపూజ్య చరిత్రయే ఇది; ఇటుల్ పుష్పించె ఆనాటి ఆ

పునః శ్రీ

శ్రీకారమ్మున జెంగలించు మొలికల్ రేకెత్తెనో యిందుమ
న్నే కాలంబుననైన; జాగిలము లీక్షింపంగనే పారిపో
వీకుండేలున కీ మహాద్భుత మనో వీర్యాది శౌర్యంబు, లా
హా! కన్పింపగ హేతువేమొ; విధి వాహ్యాళీ విధంబెట్టిదో!

అదిధాత్రీ మహిమంబకావలయు; లేదా, ఆంధ్రసామ్రాజ్యప్రా
గ్విధిపౌనర్భవలాభముండవలె భావిన్; మొట్టుకే మానో, ఈ
హృదయశ్రీ వెదజల్లుచున్నయది యెంతే దివ్య సంఫుల్ల స
మ్మదితానంద ప్రసూనసౌరభ పయఃపూరమ్ము నేడిమ్మలన్.

ఇవి తుంగభద్రాపరిసర భూములు. అదుగో - ఆకసి సించునది భువనేశ్వరీ ప్రసన్నులగు విద్యారణ్యుల తపోభూమి. ఆవైపున గోచరమగునది మాకుల దేవతలు పంపావతీ విరూపాక్షుల ఆలయము. అది జగజ్జననీ - భువనేశ్వరి ఆయతనము. ప్రకృత మాపవిత్రస్థల మనన్య దర్శనీయము. హృదయ రవళియు నట్లే ఆవిష్క-రించు చున్నది.

మునుపటిస్వప్నమందుగల ముఖ్యవిశేషములిప్డు నెండియున్
గనులకు గట్టినట్లుగనె గన్పడు చున్నవి; కాలమెప్పుడుం
జనదొకరీతిగా ననెడుసామెత ఇయ్యెడనిక్కమాయె రు
ద్రమునివచన ప్రకారము గురుప్రసరున్ గనుగొంటి మాధవున్.

ఇంక, సామ్రాజ్య రమయులభింపగలదు
సంశయింపగ బనిలేదు, జరిగి తీరు
భగవదుదితమ్ము లెప్పుడు; భళిర! అదుగొ
ఇచ్చటికె వచ్చుచున్నాడ హీనుడతడు.

ఇదె నమస్కారమయ్య, యోగీంద్ర! నేడు
మానసంబే మొ, పరిమితిలేని హర్ష
వీచికలమధ్య ఆకాశవీధి స్వైర
గీతికలు పాడుచున్న; దేకీభవించి.

వేటకై జాగిలమ్ములు వెంటనుంచు
కొని ప్రవేశించితిని, ఈవిజనతలమ్ము;
అంత గుండేలు వీని వేటాడదొడగె;
ఏమిచెప్పుదు, వెరగగు నెంతయేని.

అరసితిసర్వ; మింక, వెను కాడక, ఇందొకపత్తనమ్మున
త్వరముగ గట్టి, ఆవెనుక, తత్పురిముఖ్య పురమ్ముకాగ, ఓ
హరిహరరాయ! ఏలుకొను మాంధ్ర మహాధరణీతలమ్ము ని
బ్బరముగ; ఆనెగొందిపుర పార్థివ! నీకుజయమ్ముగావుతన్.

మానవాకారమును బోలి మాన్యచరిత!
ఆ పురంబుండవలె; నట్టు లలరు నేని,
విజయవంతమ్ము ఆంధ్ర పృథ్వీశ్వరత్వ

ఈప్రదేశమ్ము నందు జన్మించు నట్టి
చెనటికైనను, ఎనలేని చేవకలుగు;
చూచితివికదా కుందేటి చోద్య పటిమ;
అసలు, దానికి అట్టి సాహసము కలదె?

ఆంధ్రం బాంధ్రతయున్ సమస్తమును పాడైపోయె, ఆకాకతీ
యాంధ్రశ్రీ నశియించుటన్; ఋషివరేణ్యా! నేటి మీ యాజ్ఞతో
ఆంధ్రత్వమ్ము పరిమళించెడి; తదీయారంభమున్ నేడె స
ర్వాంధ్రుల్ మెచ్చగ జేయగావలయు; విద్యారణ్య! క్షేమార్థికిన్.

అంతియేకాదు, భూపతివగుటనీవు
ఊహచేయవు; మన భరతోర్వి నేడు
పడెడు బాధకు మితిలేదు; పార్థివేంద్ర!
బాధ్యతాయుతమౌ ప్రభుత్వమ్ము లేమి.

ఒకసమయాన భారతమహోర్వికి బాలకవర్గము ప్రపం
చకమున సాటిలేనిదని సద్యశమున్ గొనినట్టి ఆంధ్రజా
తికి, విధి ఇప్పుడెట్టి గతి తెచ్చెనో చూచితె? ఆంధ్రరాజ! నీ
వికదెలుగుం బతాక మొలపింపుము; రోజులు మంచి వింతటన్.

తమయశశ్చంద్రికా తపవియద్వీధుల ఆంధ్రులు క్రీడించినట్టిదశలు
ఆత్మదోర్బలమున కరులు భీతిగుందదన్ను వారవని దిగ్విజయదినాలు
స్వప్రభావంపు సౌభాగ్యపీఠికలలో మనకత్తెలుగసిరులదిరియుగాలు

హృదయ దృక్కుల ఆదృతిగదియబట్టి
ప్రకృతదివసాలతో జతపరచి చూచి
తెలుగు జెండా ప్రభలు వియద్వీధి నెగయ
దిరిగి ప్రయతింపవోయి; పృథ్వీతలేంద్ర!

ఉదయాస్తాచల సేతు వింధ్యనగమధ్యోర్వీతలంబెల్ల, ఆం
ధ్రధరిత్రీ హృదయ ప్రభుత్వమున కార్యాలోంగుకాలమ్ము ముం
దుదయింపంగల; దుద్యమింపుము, పతాకోత్థానముల్ జేసి; తె
న్గుదివాణమ్మును భారత ప్రజకు దిక్కుంజూపి పాలింపగన్.

భవదాజ్ఞన్ శిరసావహించితిని, దేవా! మీరలత్యంతముల్।
స్తవనీయుల్, బహుశాస్త్రవేత్తలు, ఋషీంద్రఖ్యాతి సంపాదక
ప్రవరుల్, గావున; మీరు మంత్రిపదవీంద్రత్వమ్ము నందుండ, భా
వ్యవనీరాజ్యము నేలగా హృదయకావ్యశ్రీ మహాస్పంతియున్.

కనుక, దీనికి మీరలేకారణమ్ము।
నేనిజూపించి వెనుదీయబూనవలద।
టంచు బ్రార్థన; పిదప, నిర్మింపబోవు।
నగరమున, కాత్మనామము మొసగుము; దేవ!

అందులకేమి? కాని, ఋషినై ఒకమూల దపస్సు జేసికొం।
చుందివసమ్ములన్ గడపుజోగికి, నాకు; ధరాధిరాజ్యసాం।
బంధికమంత్రి పీఠమిడవచ్చునో; ఇచ్చిన, రాజ్యతంత్రపుం।

తాక్ష్యులున్నారు; వారికీజోక్యమిత్తు।
వేని, హరిహరరాయ! లాభింపవచ్చు;।
పిదప, నీకునుకొంచెము వ్రేగడంగు;।
తగినవానికి సాచివ్యధాత్రినిడిన.

మీకన్నన్ మహిలౌక్ష్యు లెవ్వరిక? సామీ! మీరలాత్మప్రభా!
శ్లోకుల్ గామి వచింతురిట్లు; ధరణీ లోకమ్ము నందెందునన్
మీకుం జాలినదిట్ట కన్పడునె? భూమీరాజ్య మంత్రిత్వమా।
ర్యా! కైసేయుము; నీవలర్హుడవు, విద్యారణ్యా! ఎప్పట్టునన్.

జోగులు రాజకీయముల జొచ్చిన లాభములేదు; వారికిన్।
సాగదు లౌక్యపుంబటిమ; చాలదు శక్తియు నంచు మీరలే।
లోగడ అన్నమాటలు ఛలోక్తులు; మున్నలమౌర్య రాజ్యల।
క్ష్మీగతికిన్ దివానెవరు? కేవలయోగికదా; ఋషీశ్వరా!.

పైకిచూచిన గౌపీనపాత్రధారి।
అతడు; చేసిన కార్యంబు లద్భుతములు;
వానికిన్ బ్రతి నాటి ప్రపంచమందు।
ఉండెనే? వాడు మీవంటి యోగికాడె?.

సెలవిక, యోగిపుంగవ! వశీకృత సర్వదిగంత తత్వ! నీ।
వలన దెలుంగురాజ్యము సుభాసితమై మునుముందు బెంపుసొం।
పలరి తురంగ లింపగల;దాంధ్రులకున్ దగినంత స్వేచ్ఛ రా।

సరె లెమ్మన్నట్లె పౌనర్పవచ్చు దెలుగుతన్నాథ! మాయాశ్రమాం
తరమందే దివసాంతముల్ గడపి, అంతన్ రేపు మీ యూరికిన్
దెరలన్ వచ్చును; భారతీయులకు ఆతిథ్యావనం బెంతయున్
గరణీయమ్ము కదోయి! రమ్ము గతశంకాయుక్త చిత్తుండవై.

అక్షయ నవ్యపద్ధతుల నాంధ్రప్రభుత్వము బాదుకొల్పగా
దీక్షను గొన్న మీకుగుల దేవులునా అలపంపయున్ విభూ!
పాక్షులు నుండు ఆయతన మల్లదె; అయ్యది యోస్వభక్తర!
క్షేత్రిణి నాడుపాస్య భువనేశ్వరి ఆలయము; మాంధ్రభూపతీ!

ఉదయమున లేచి కార్యంబులోలి దీర్చి
భావికార్యంపు సిద్ధికి వారిదర్శ
నమ్ము జేసుక వచ్చుట నయము మనకు
గావలయుగాదె? తత్సహాకారమిపుడు.

ఎంతటిమాట! వచ్చుటకు ఏమి? కడుంగడు పావనమ్ములౌ
ప్రాంతములన్ బదంబిడుట లస్మదగణ్య ఫలమ్మహోదయా!
కాంతిగదా; పదండిమరి, కౌతుకమున్ మొలతెంచుచుండె, ఆ
శాంతయశోవిశాల! హృదయమ్మున ఈనిలయాలు జూడగన్.

ఉభయుల ఆననంబుల మహోదయ పుష్పములుద్గమించి సౌ
రభమిడగా దొడంగె; అనురాగపు బాష్పలవోర్మిబిందువుల్
సుభగములయ్యె వారినెరిచూడ్కుల; భావిమహాంధ్రరాజ్యపుర్

ఉ ద య శ్రీ

ప్రథమసాచివ్యసంపద్విస్తరంబునసం,
దలరిమాధవబుధుండధివసింప।
ప్రాజ్యమహీరాజ్యమ్ము ప్రథమానుజుండైన
కంపభూపతిచూచి కాచుచుండ।
హొసలభూరాజ్య మోర్మికన్నడవీర
బుక్కభూపాలుండు ప్రోచుచుండ।
వనవాసి ధారుణీభారముద్యచ్ఛక్తి
మారభూపతి పూని మనుచుచుండ.

ఆంధ్రవిద్యానగర రాజ్యమాత్మశక్తి
అవఘళింపగ స్థాపించి హరిహరుండు
దేశదేశాంతరముల ఆత్మీయకీర్తి
క్రమ్మబాలింప సింహాసనమ్మునెక్కె.

మాధవవిద్యారణ్యుల
సాధనమునరిపుల గెలిచి సశ్రీకత్వా
రాధితగోవాపురిధా
త్రీధరుడాత్మీయమైన దేశముజేర్చెన్.

రాజ్యంబెల్ల సుభిక్షమయ్యె; రిపుగర్వంబీగె; రాజ్యమ్ము, సా
మ్రాజ్యంబయ్యె; విధిప్రభల్ వెలిగె; సంభావించె భాగ్యమ్ము; స్వా
రాజ్యంబో అనదోచె ఆఖరకు; ఆంధ్రశ్రీప్రకాశించె; స
ద్భోజ్యంబయ్యె మహీమహాదశ; మహాభూపాలుకాలంబున

హరిహరదేవరాయుని మహాంధ్ర ప్రభుత్వములంతకంతకున్
ఉరవగుచుండె; కన్నడము హొసలమున్నగు అన్యరాష్ట్రముల్
దరియ వెలుంగుభూమి బహుధా పెరిగెన్ కలిసెన్ విశాలసా
గరపటుతీరముల్; వివృతిగాంచెను ఆంధ్రులవర్తకం; బిలన్.

ఆంధ్రరాజ్య సంస్థాపకుడన్న కీర్తి
ఆతనికి దక్కె; దయనభయంబొసంగ
కాందిశీకావనీంద్రుల; కాత్మపూర్వ
కమ్ముగా: నాటి ఆంధ్ర భూకాంతుడతడు.

ఆతడు స్వీయనామము మహాంధ్రచరిత్ర పుటాంతరంబులన్
ప్రాత మెరుంగు లీనదగు పత్తడి యక్కరపుం దళత్తళ
ద్ద్యోతిత కాంతిలోనతులదూగగ మాధవు పేర భక్తిమై
ఆతరి హంపి దేవళమటంచొక దానిని గట్టె; నున్నతిన్

అతడు త్రిలింగభూపతి మహాధరణీ పరిపాలకత్వపుం
జతురిమ గల్గి తా నొక ప్రశస్తపుటాంధ్ర మహీంద్రుడయ్యె స
న్మతి విడనాడ బోడు; నడుమంత్రపు భాగ్యమునన్ గలంగు గ
ర్వితుని బలెన్; మహామహుల వృత్తము లెంచు బరార్థముల్ కద

కలగానయ్యె సమస్తలోకముల బ్రఖ్యాతమ్మనౌ కాకతీ
యుల ఆంధ్రాభ్యుదయంబటంచు మదినెంతో మల్లడిన్ గొన్న భ
శిలవాద్యాగణి హృత్సరోవరము; అత్యంతమ్ము హార్దాంబు

అతని కరవాల మందలి ఆంధ్రతత్వ
మురవణించుట గాబోలు, ఓడిపోయె
నాటి ఢిల్లీపరిభువు; తెన్గుధాటి నాటి
జడములనుగూడ, ఉరళింప సాగె నేమొ!

వంశ శ్రీ

హొసల పాలకుండయి మహోన్నతిగాంచిన బుక్కరాజు సిం
హాసన మెక్కెబిమ్మట; మహామహుండై అరిరాజ వీరసం
త్రాసకుండై దిగంత విస్తృతామలకీర్తి విశాలుండై దయా
భాసితుండై మహాంధ్ర జనపాలనతత్వ సమర్థ గామియై.

ఈ నరనాయ కాగ్రణి అహీనదయాహృదయుండునై తెలం
గాణపుగాకతీయనృపకాంతులకున్ సమరాన ఊతగా
దాన పరాక్రమించె; దనధాటికి; శత్రువు లోహాటింప, శ్రీ
ల్లీనరనాయకాదులు మరీమరి, ఆత్మల బిచ్చలింపగన్.

పోటీలేని బలిష్ఠు డప్పటి మహాభూపాలు రం, దుద్భటా
ర్భాటారి ప్రళయాంతక, ప్రముఖు, డీ రాజన్య; డెన్నేనియున్
బాటించెన్ స్తవనీయకృత్యములు; సంభావించె దా శైవపుం
బాటంబట్టియు, అన్యమార్గగుల; ఏర్పాటించె విద్వత్క్రియల్.

ఆరజపుంగవిత్వముహాయల్ పచరింపగ జెప్పితత్కథో
ద్ధారకుడైన నాటి కవితాపతి నాచనసోము; డాంధ్ర పృ
థ్వీరమణుండితం, డెగయుదెంచిన భక్తి నొసంగినట్టి జా
గీరుల, దొంగలించి వెలిగెన్; అది ఎట్టి సువర్ణకాలమో.

గౌరీదేవి వీర బుక్క మహీపాలుని అర్థాంగి. రెండవ
హరిహర రాయలు ఈమె తనూభవుడు. తండ్రి తరు
వాత ప్రభుత్వ భారము వహించి నిరుపమ శూరుడై

క్షితడు. దక్షిణ భరత ఖండము నంతను స్వాధికారమున ఉంచ గలిగిన రాజ్యవర్ధనుడు. మతాంతరములను స్వమతము సమైక దృష్టిగాంచిన సర్వమత సహిష్ణుత గలవ్యక్తి. విద్యాదేవి ఇతని కాలమున నిరంకుశముగా విహరింప గలిగినది. న్యాయము పరిఢవిల్లినది. ఈ యనకు చోళ పాండ్య మహీపతులు సమిత్రరాజులైన కరదీ కృతులు. గోవా నగరాధీశ్వరులును అట్టివారే. దేవాలయాదులకు బహు భూములను దానము చేసిన విశ్వదాత ఈమహీపాలుడు. శ్రీమతి మల్లాంబిక వీరి పట్టమహిషి.

అతని పుత్రుడు విజయబుక్కాఖ్య నింద్రు
డరుల కత్యంత దుర్గమంబైన ఆంధ్ర
విజయ నగరావనీ రాజ్యపీఠ మెక్కె
నంత; పౌరులు ప్రహ్లాదమందునట్లు.

విజయ నగరం బదెంతయు పెంపుజెంది
పశ్యదార్యుల నేత్రసంపత్తు కాగ
మల్లడించుచు నుండె ఈ మనుజవిభుని
కాలమున; అది నాటిసంస్కారమేమొ.

ఈ త డానాడు పూని త్రవ్వించినట్టి
పంట కాలువ అచ్ఛోద భాగ్యశాలి
నాటి ఆంధ్రత్వగరిమ మీనాటి దాక
చాటుచున్నది తెలుగు బజారులందు.

దురమున మూరులఁ దునిమె; తూరుపు దేశపు పెత్తనమ్ము ల
బరచుకయుండె; దివ్యమగు పద్ధతి నొక్కటి ఆనకట్ట నే
ర్పరచెను తుంగభద్రకు; సరాసరి తండ్రికి ఉద్దియై ప్రజా
దరమువహించె దెన్నవసుధాపతి ఈతడు; నాటిరోజులన్.

పిమ్మట గాడదేవపృథివీ పతి తత్సహజన్ముడాంధ్రరా
జ్యమ్మును ఏలబూనె; తదనంతరమాతని పుత్రుడౌదలన్
ముమ్మరపుందమిఁ విజయభూపతి పూనె; అనంతరమ్ము మూ
ర్ధమ్మున దాల్చె ప్రౌఢ వసుధాపతి తత్తనుజుం డఖిన్నుడై.

కడపటి కాకతీయ మహీ కాంతునకున్ దురమందు దోడుగా
వెడలి మహోగ్రతఁ రిపుల పీచమడంచి తదీయరాజ్యమున్
విడివడజేసె ప్రౌఢపృథివీపతి చిక్కులనుండి; రాజ్యమున్
గడలుకొనన్ జరించె; సమకాలపురావుతులోడి క్రమొక్కగఁ.

ప్రజలన్ వెంపరలాడి దేశగతసౌభాగ్యమ్ము నూడ్చఁ మహా
ధ్వజముం బాతిన నేటి కట్నపువిషాదం; బప్పుడుంగూడ, ఆ
రజపుం బాటలు దీర్చియుండగ; దదార్భాటమ్ము భేదించి స
ర్వజనీనుం డయి దేశదేశముల నంపాదించె; గీర్త్యున్నతుల్.

పోర్చుగల్ పారస్యకాది భూమిపతులు
బహుమతులనిచ్చి దూతలబంపు చుండ
ఇతని ఆస్థానమున; కీ మహీంద్రుకీర్తి
చంద్రికల తోట, కట్టె ప్రశస్తికలహా!

ఈ ధరణీశ్వరుండు కలిపించిన ఓలగమం దశాస్త్ర వా
గ్వాదములోన డిండిముని గర్వముమాన్చె మహామహుండు శ్రీ
నాథుడు; దానికిన్ నృపతి నచ్చి కవీంద్రుని ఓలలార్చె శో
భాధికమైన హాటకవి భాసితశాల; పసిండి కాసులన్.

శీతల గంధ వాహముల చెల్వపు హాయికి దారి జూపు వా
కైతల రాణి మేల్మినుడి కారవు రాచరికంపు వంట భా
షాతురకోటి తృప్తిపడు నట్లుగమించె; దదన్యసత్కళా
వ్రాతమునన్ ఫలించె; జన పాలుడు వీని ప్రభుత్వదక్షతన్.

విలయము లేని ధైర్యపరిపీత నృపాగ్రణి ప్రౌఢదేవరా
యలు; తదనంతరం బతని ఆత్మజ ముఖ్యుడు మల్లికార్జునుం
డిలధరియించి కొంతవడి నేలె; ప్రభుత్వముచేసె ఆపయిన్
గల ధరణీశ్వరానుజుడ; ఖండముగా నొకకొంత కాలమున్.

అల విరూపాక్ష నృపతియనంతరమున
అతని సేనాని అరిభీకరాకృతుండు
దండి గలయట్టి సాళువ గుండవంశ

ఈతని కాలమందు సుకవీంద్రులకుం దగినంత ప్రోద్బలం
బాతతమై లభించె; గృతినందెను జైమిని భారతమ్ము ఈ
భూతలనాయకుండు; పరిపూర్ణముదావహుడై, సరస్వతీ
మాతృదయాప్తుడైన, కవి మాన్యుడు పిల్లలమఱ్ఱిదేర్పడన్.

పండితుడైన సాళువనృపాలుని పిమ్మట, రాజ్యలక్ష్మిను
ద్దండుడు. తుళ్వ వంశమున దద్దయుముఖ్యుడు నర్సరాయ, లా
ఖండల కల్పుడై కొని అఖండముగా ఒక వెల్గు వెల్గె; బ్ర
హ్మాండము గా గవి ద్వన విహారములం బొనరించె; నెమ్మికన్

నంది మల్లయ్య కవియు అనంతరమ్ము
ఘంట సింగయ్య కవియును గలసి వ్రాసి
నట్టి అల వరాహ పురాణమందె గృతిగ
ఇతడు నరసింహదేవ పృథ్వీశ్వరుండు-

తిప్పాంబ, నాగమాంబ, ఓబాంబిక: ఈముగ్గురు నరస
రాయుని పట్టపుదేవులు. వీర నరసింహరాయలు తిప్పాం
బకు బుత్రుడు. శ్రీకృష్ణ దేవరాయలు నాగమాంబకు
జనించిన పుత్రరత్నము. అచ్యుతరాయలు, శ్రీరంగ
రాయలు: వీరు ఓబాంబికా తనూభవులు.

వీరనరసింహరాయ పృథ్వీశ్వరుండు
పండితుండైన నరసభూపాల వరుని
పిదప బట్టాభిషిక్తుడై విజయ నగర

తీటలడంగ ఆంధ్రనృపు దిగ్విజేతకిన్ గరముల్ మొగిడ్చు క
ర్ణాటక భూపతుల్ మద విహారమునన్ మితి మీరిపోయి స్వే
చ్ఛాటనముం బొనర్ప; అను జాఘ్నుత శౌర్యమహాస్సునన్ దదా
ర్భాటముమాన్పగల్గె మన రాయలు; తెన్గునసీబు పేర్వడన్.

సాళువ తిమ్మరాజు, పరిపక్వన పూజ్యుడు, రాజరాజు నే
రోలగమందునున్న అనురూపపు మంత్రుల ముఖ్యమంత్రియై
కాలము బుచ్చుచుండ; తుది కాలమునందొకనాడు, ధారుణీ
పాలుడు డాయ బిల్చి యిటు పల్కెను; స్వార్థపరాంతరంగుడై.

నాకవసాన కాలము కనంబడుచున్నది; తమ్ముడన్న నో
తేకువజూపి ఈసకల దేశమునేల గలట్టిదిట్టు; మం
త్రి! కొమరుండు కాంచునెడ ఎంతయుగుజ్జుడు; కాన, వానిని౯.
వీకకొలంది, నీవ పృథివీశ్వరునిం బొనరించి కాచినన్.

కావున, గృష్ణరాయుని మకామున కేగి, తదీయనేత్రముల్
చేవదలిర్పుభీకి, దయసేయుము, నాకిటజూపగా; మహా
ధీవర! దాన, గుజ్జుని అధీనమగున్ ధరయెల్ల; గృష్ణరా
జేవిధినైన అప్పుడెదిరింపగ జాలడు; తథ్యమింతయు౯.

నీకుసహోదరుండు; ధరణీశ్వరపుత్రుడు; పండితుండు; సు
శ్రీకమనీయమూర్తి; ఉదరీకృత సర్వజన ప్రియుండు; రా
జా! కలయందునైనమెదురాడడు నీ; కటువంటి సద్గుణా
[illegible] అనురూపమె? నీకు; దెల్పుడు [illegible] పతీ!

అతడు భవత్తనూభవుని కంటెనఖండుడు; చక్రవర్తిగా
గుతలమునేల గ్రాలెడి అకుంఠిత తేజుడు; రాజ్యవృద్ధినా
యతముగ బోషణింపగల ఆంధ్రమహీసుతు; డట్టిసూరునిన్
గతమొనరించినన్, దమకుగాక, మరేరికి లోటు? భూవరా.

ప్రకృతము మీరు నాహృదయ వాక్యములక్ష్యముచేసి కృష్ణుని
విక్రృతుబొనర్తురేని; తమ వీరిడిసేతకు నేటి ఈప్రజా
సకలమెకాక, భావినృపజాలకమూ నిజ వంశమెల్ల; ఆం
ధ్రకువలయేశ! మిమ్మొకవిధంబగు భావముతోడ జూచెడిన్.

అదియునుగాక, భూప్రజలకందరికిన్ హితుడైనవాని ఈ
విధముగ వేపకూడ; దటు వేపిన, ముప్పుఘటిల్లు; వెండియున్
ప్రథితు, డతండు, ధీరుడు, పరాక్రమశాలి, కపీంద్రు, డట్టి జె
ట్టిదుడలరారినన్, దమకడిందికి ఊతగదా; మహీశ్వరా!.

తనయుడు గద్దెనెక్కి వసుధాపరిపాలన చేయునప్డు, నీ
అనుజుడు రాజ్యలోభమున ఆత్మజునేవిధి మోసగించునో
అని అనుమాన మొంది ఇటులంటివి; కాని, మహాశయుండతం
డని ఒకయింతయున్ దలప; వక్కట! ఆతని పుట్టువెట్టిదో!

పలికవైతి; ధర్మవు గ్రహించిన వాడవు; పెద్దయింటిధీ
శాలివి; అట్టి నీవిటులసత్కృతి చేయగనోపుదయ్య; భూం
పాల! ఈదీయమైన అపవాదొక మీయదెకాదు; మంత్రికిన్

పలికినమాటకుఁ బదులుపల్కి యథేచ్ఛగ రాజరాజు నా
జ్ఞలు వృథచేయు నేరపు మజా చవి చూచెనో; లేక, వెంటనే
మోహపుతోడ స్వార్థపు ప్రియమునం దుపపత్తి చూపెనో;
తెలియగ జెప్పవోయి! సుమతీ! బలుపారిన నిశ్చయమ్మునన్.

ఇతడు స్వార్థోపపత్తి వాంఛించి నన్ను
గూడ తర్జింప సమకట్టె; కుతల పతుల
వద్ద గుమ్మరిపురుగుల పగిది తిరుగు
వారికే కద రోజులు; వసుధ నరయ.

స్వైరత గోలుపుచ్చు సచివత్వ మొనర్చుట కంటె సత్క్రియా
ధోరణి దేశసేవ దలదూగుట మంచిది మమ్మనంటి స్వే
చ్ఛారతులైనవారికి; విశాంపతి మీ అభివృద్ధి గోరి ఈ
తీరున బల్క; వ్యర్థపు గతిం బచరించెదు కోపమొందనే.

రావులు మీరు మీకడ నిరంతరసేవకవృత్తి మాది; ధా
త్రీవర! కావునన్ దమ అధీనము సర్వము; రాజరాజు నా
జ్ఞావిధతత్త్వముం దెలియజాలని జాల్ముడ గాను; కాని, మీ
భావిని గోరి ఇట్లురక పల్కితి; చెప్పెడిదే ప్రాసర్చదన్.

బలుపారన్ సచివుండిటుల్ పలుకగా ప్రత్యక్షమై యెంతయున్
బలకాయించె బ్రహర్షమాత్మ; ముఖభావంబందు నుత్సేకపుం
దళుకుల్ వెల్లిగొనెన్; ఒకానొకకళా ధామంబు పాలించె దృ
[illegible]

మలగొనియున్న మానస సముంచిత హర్షము వ్రేగొకింత అ
గ్గలముగ నూలుకొన్న వెనుకన్, సచివాగ్రణి! నేటి కాత్మ సు
త్తల మడగెన్; ముదావహము తద్దయు గూర్చినవాడవైతివా,
కలఘురయంబునన్ జని ఎకాయెకి రమ్ము; మనస్థసిద్ధిమై.

అని నృపుడు పల్క దిమ్మెరా జతని మొండి
పట్టుదలకు నెగయుదెంచు బలుపువంత
గురుతులన్ బైకి కనబడకుండ అల్ల
సల్లనన్ గడివెలుపల కరిగ నొదిగి.

అపు డొకకొంత సేపు మదియందు నడావుడి తాండవించె; అ
చ్చపుగనుదోయి జీకటి బజారులు దీరిచి ఆవరించె; నుం
త్రిపురుషవాళి; కంత, దిమిరీకృత మేఘ తడిల్లతిన్ మనో
విపి నొకభావరేఖ బొదలించెడు పంక్తి వెలుంగు దోచగన్.

పరిమితి లేని ఉత్సుకత భావపరంపర జౌకళింపగా
త్వరపడ నుత్సహించు పదపద్ధతిలో నొకయింత తొట్రుపా
టెరియగ; మంత్రివాళి అల కృష్ణనృపాలు నివాసమందిరాం
తరమున కేగి కాంచె; జనతాప్రియు భావిమహానృపాగ్రణిన్.

నేమమె? సార్వభౌమసుత శేఖర! నాజను పల్కు నోటరా
నేమొరవంత మోమున అహీనకళాకృతి అంకురించి హా
ర్ధామము జొచ్చి వద్దని పదంబుల వారధి గట్టబోవ గా

నుడివినదంతయున్ విని కనుంగవ నెవ్వడి బాష్పబిందువుల్
గడలగ రాజపుత్రుడు ఎగాదిగ మంత్రివరేణ్యు జూచి ఉ
త్తలపడియున్న నెమ్మనము తాలిమి దొరొగొల్పెగా; బదాలు వ
ణ్ణిల; వదనంపుస్వేదకణ లేఖల దైన్యము దోప; నిట్లనెన్.

నాయొనర్చు తప్పులు కనంబడ దెల్పుడు దిద్దుకొందు శ్రీ
ద్ధాయుతభక్తి; ఇట్టురక ధర్మువు వీడి మదీయనేత్రముల్
తీయగ బాడియే? వసుమతీశ్వరు లిట్టి అనుజ్ఞ లిత్తురే
ఏమొడనైన? న్యాయమున కిందు గృహంబులు లేవ? ధీవరా!

రాజటు చెప్పెబో, సచివరాజ! స్వతంత్రుడవైన నీవునున్
ఓజవలిర్ప గూడదని ఉర్విపతిన్ దగ మందలింప లే
దా? జవసత్వముల్ తొలగెనా? అదికాక, తనున్ సతమ్ము అ
వ్యాజపుభక్తి గొల్చు అనుజాగ్రణి; నగ్రజుడిట్లు చేయునో!.

పతితంబైన స్వతంత్రభావలగి తైశ్వర్యంబులన్ దోగు ఈ
చతురంతాధిపులింట బుట్టుకలు నీచంబైన పాపమ్ము లే
క తటస్థింపవు; పేదకుండు సుఖమున్ గాన్పింప; దేమాత్రమో
స్థితి యున్నట్టి గృహస్థు డెంతటి సుఖోద్దీప్తుండో! ఉర్వీస్థలిన్.

పరవాలేదిపుడైన, నామదిని అప్పాజీ! మహీరాజ్యసం
భర మీయూడల దాల్చు ఉత్సుకత ఏమాత్రంబు లే; దా వసుం
ధరణీభోగములం ద్యజించి యిదె సన్యాసిత్వముం బూని ఏ

అరయిక లేక, కేవలము స్వార్థపరుండయి, అన్నగారు సర్
షారిగొనఁజూచు ఈజతనముం గనఁగా వెరఁగొందుచుండె అం
తరమిపు; డెప్పుడైన వసుధాస్థలి గోరినయట్లొకింతయుఁ
గురుతఁగుపింప; దైనపుడు, కూడునె? రాజున కిట్టి యోజనల్.

పలుకవదేమి? నీవును నృపాలుని మాదిరి నాపయిన్ రుషా
విలత వహించితో; సచివవీర! నిసర్గదయన్ దెమల్చితో
బలిమి, మహీంద్రునాజ్ఞ నిరవాకమొనర్చుట తప్పమిఁ; విప
చ్చలితు ననుం గనుంగొనియు సాంత్వనముల్ పచరింపవేలొకో

ఏమియును లేదు; కాని, పృథ్వీశుముదల
ముదలసేయమి ఎంతయు మోసమొకట
చిన్నతనమునుండి నిన్ గన్న పుత్రు
పగిది జూచుట నెవ్వగ తిగుచు నొకట.

నిరవధిక ప్రభుత్వమున నెక్కొని యున్న అపార ధారుణీ
శ్వరుడత; డీవో సద్గుణవిశాంపతిపట్టివి; వారియాజ్ఞ స
త్వరపరిపాలనీయము; భవత్తనురక్షణమో అవశ్య మె
ట్లరసిన; ఇప్డు చీకటికొటారుల జిక్కితి నోయి పుత్రకా!

అన్నిట పెద్దవాడవు; మహాశయముల్ గలవాడ; వాంధ్రరా
జ్యోన్నతి క్రొమ్మెరుంగుల మహోజ్జ్వలమై తులకించు నీదు వి
ద్యోన్నతనామధేయ; మిక, తప్పక చేయుము రాజునాజ్ఞ నీ

నీకు గల జ్ఞానమందు గసీస మింత
కలిగియున్నను బాగుండుఁ గాదె? నృపుడు;
పాపకర్మకు వెరవని ప్రభువు నాజ్ఞ
వమ్ము గావించినను వృజినమ్ము రాదు.

కావున వేరొక తెరగున
భూవిభు నూల్కొనగ జేయ బోయెద; తుది, నీ
భూవిభవము నీయదియగు
శ్రీవరదా! కృష్ణరాయ! సెలవిక; దేవా!.

కలదు గదా నృపాలున కొకండు కుమారుడు? వాని దక్క ఈ
తెలుగు ప్రభుత్వ మన్యుని సుధీనిధి! ప్రక్రియ జెందు నన్న? ఏ
లాలయునె? ధర్మమున్ విడిచి ఉర్వీపతిన్ దగ మోసగించి భూ
తలమును బల్మిం లాగుకొన; దక్షనృపాలుర కేరి కేనియున్.

భూతల రాజ్య భారమును మోయుటకున్ సకలైక ధర్మదృ
గ్జాతి సమర్థు; డాతడు ప్రజాదరముం గలవాడు గావలెన్
భూతదయాబలంబుల బ్రపూర్ణుడు గావలె; జెప్పరాదు కా
నీ, తమవద్ద నయ్యవి లభించెడు నన్నియు గూడ; ధీనిధీ.

మీకు నాపయి నున్న నెమ్మిక కొలంది
వ్యవహరించెద రిట్టు లప్పాజి! మీర;
లంతియేకాని; నేనొక అధికుడనె? కు
తలమునం గల పోటుబంటులు; తలంచ

మరియున్ భూప్రజయెల్ల నిన్ తెలుగుసామ్రాజ్యాధిపుం జేయ సం
బరముం జెందుచు నున్న దిప్పుడు; ప్రజావాదంబు పాల్యమ్ము భూ
వరులా వారికి; మోస మట్లయిన, ఆవంతేనియుంగూడ కా
దరయన్; పోయెద ఆజ్ఞనిమ్మిక, తెలుంగాధీశ! విద్వత్కవీ!

అని వచియించి మంత్రివరు డల్లన గృష్ణుని బాసి మేక క
ళ్ళను గొని రాజరాజు శిబిరంబునకుం జని చూపగా; నతం
డను పమహర్ష భారమున అన్నకొనన్ పెదతమ్ము కన్నతే
అని మది విశ్వసించి కొనియాడె నమాత్యు; ననేక రీతులన్.

ఉబ్బిన హర్ష రేఖలు ముఖోపరి నట్టిటు నివ్వటిల్లి క్రే
ళ్ళుబ్బగ; రాజరాజుకడ ఉత్తరువుంగొని లోనలేచు పే
రబ్బురపాటు లోపలనె అల్లనడంచుచు; రాజవాసమున్
నిబ్బరమైన చూడ్కి పురణింపగ వెల్వడె మంత్రి అంతటన్.

మహః శ్రీ

ఒకసమయాన మంత్రి తనయున్న గృహోపవనాంత భూమిలో
నికి జని; మానసోత్సవము నేత్రమహస్సును పొల్చుచోట; ఒ
గ్గికమొయి గూరుచుండి; నడతెంచెడి ఊహాలలోన: కృష్ణరా
జిక ధరణీంద్రుడో; నతని కించుక బోధ యొనర్పగా దగున్.

అని యొకఊహ మానసమునందున నిల్వగ; మంత్రిగారు, వి
గ్గున అటనుండి లేచి తనకుంగల వస్త్రులు జీరకాదు తే
ననువుగ దాల్చి మోసల దయారయి నిల్చినగుర్రమెక్కి - కృ
ష్ణుని భవనమ్ము జేరగ అనూనరయంబున వేగ; వేగినన్.

ఎదురయి వచ్చి స్వాగతము నిచ్చి కదుంగడు దోయిలించి అం
త, దనగృహంబులోనికి యథావిధి తోడ్కొని గౌరవాసనం
బు దగనొసంగగా; సచివముఖ్యుడు, కూర్చొని లేతనవ్వు త
ద్వదనకళాగృహాల జెలువారగ; కృష్ణుని మోము జూచుచున్.

ఒకడు రహస్యపున్ వచన మున్నది నీ కెరిగింప నిప్పు; డం
దుకె ఇట కేగుదెంచితిని; తూర్ణముగా ఇటు లేచి రమ్ము సి
వాకపరి; రాజపుత్ర! అని ఉక్తుల ప్రేమరసమ్ము చిప్పిలన్
వికసితభావముల్ వదన వీధుల లాస్యము సేయుగా ననెన్.

అనినన్; వెంటనె మంత్రిశేఖరుని డాయన్ వచ్చె దా బూర్వపుం
జనవుంజేసి నృపాలపుత్రుడు; డటు రా, సర్వస్వతంత్రత్వమున్
గొని వేసెన్ ఒకచెంపదెబ్బ నత డా కుర్రన్; పడెన్ గ్రింద గ్ర

తదుపరి ఒక్కమాఱుగ ఎదఁ జనియించిన దుఃఖముబ్బి పె
ల్లిదమవగా; గనుంగవ బొఱింబొఱి నశ్రులు చిందువంద; గ
ద్గదిక స్వరంబులం బొదుగ; గౌగిట జేర్చి నృపాలసూను నా
ప్రధితుడు: ఎంతనొచ్చితివొ రాజసుతా! యని బుజ్జగించుచుఁ.

కొంతవడి కాంధ్రరాట్సూను డంతరమున
దెప్పిరిలి; మంత్రిమోమును దేరిపార
గంటి కొలికల కన్నీటి కణము లెగయ
గాంచె; గఠినుల కైన నక్కటిక మొలయ.

అప్పటి ఆయవస్థకు మహాత్ముడు డెందము తేమగిల్ల; లో
ముప్పిరిగొన్న ఉమ్మలిక పొంపిరివోవగ; భావతత్త్వముఁ
జెప్పెడు మోమునన్ ననుపు జిందగ; ఓ ప్రభుపుత్ర! నేటి నా
తప్పు క్షమింపరాని; దిక, దండ్యుడ; నౌనని పల్కె నొత్తుచుఁ,

పలుకగనే మహాంధ్ర జనపాల సుతుండు—సుధీవరేణ్యా! నీ
సలిపిన చేష్ట మంచిద; నిజమ్ము ప్రమాదము లేదు; పెద్దవా
రలపని ఎట్టిదైన నతులంబె కదా అని పల్కె; నమ్రపుం
దళతళ లాననమ్మున బదార్థపు భావములెంచి చూపగన్.

అది విని, తద్విధేయతకు ఆదటవోవక, మాటిమాటికిన్
కదిసినప్రేమ రాట్సుతుని గౌగిట జేర్చుచు; ఇట్టిసద్గుణా
ప్రధితుడు రాజ్యపీఠిక నలంకృతిజేసిన, ఆంధ్రమేదినీ

అని ప్రమదంపు టూహా హృదయమ్మున వచి తలిర్చి విచ్చగన్.
ఘనుడు—మహీంద్రజానన మొగాదిగ జూచుచు: రాజపుత్రి!నీ
వనయ మఖండసౌఖ్యముల నందుచు నేచిన చక్రవర్తికిన్
దనయుడ; వెట్టి కష్టమును దక్కొని యుండని వాడ వింతకున్.

బహుజన పాలనం బరయు పార్థివచంద్రుడ నౌదువింక; నా
డహరహమున్ ద్వదాజ్ఞ నడయాడెడి వారమె కాని; నీకు నో
సహృదయ! బుద్ధి చెప్పుటకు జాలెడివారము కాము కా
న, హృదయ వీధి ఈపని కనంబడ, నిట్లొనరింప వచ్చితిన్.

ఈపని బోహాణించుటకు ఏమి గతంబని నీవు నన్ను నే
డోపక పృచ్ఛ సేయ దగు; ఉత్తమనాయక! రేపు నీవు ధా
త్రీపతివై స్వపాలితుల దీవ్రపు జూపుల జూచినన్ నినున్
జూపరు నిందసేయు నని చూపితి; కొంచెము కష్టపుంజవిన్.

ఏలిక ఎప్పుడున్ బ్రజల కెంతయు దాహితవర్తియై తదీ
యాలఘు ప్రేమ సాదరణ కర్హుడు గావలె; అప్పుడే, మహీ
పాలున కన్ని రీతుల అపార బలంబు లభించు; నాడు, భూ
పాలుని శత్రు వెంత బలవంతుడు నైన, జయింప; డర్భకా!

మరియున్, శ్రీగలవాడు పేదలను సంభావింప; డవ్వారి దు
ర్భరకష్టంబుల నైన, నెమ్మది గ్రహింపం జాల; డట్లున్న, భూ
వరు డత్యంతము నింద్యుడౌ; గనుక, భూపాలుండు తా నెల్లరన్

వితరణకోసమే తమకు విత్త మొసంగెను దేవుడంచు గ
ర్వితమతు లూహసేయరు; గరిష్ఠ ధనైక మదాంధులై దరి
ద్రతతికి సాయమున్ జరుప; రంతియ కా, దిక వారలన్ రుపా
మతి నెగతాళిచేయుదురు; మాన్యులటుల్ జన; రోయి, పుత్రికా

పార్థివుడు ప్రజల సుఖము భద్రపరచి
చూపుటకు గాని, ఆత్మీయ సుఖము కొరకు
కాదు; చూడగ, అట్టిడు కంటకు డగు
ప్రజకు; చెడునయ్యా, తుదకు; భూపాలపుత్రి!

రాజనిన, ధాత్రి ఆ రామరాజె రాజు;
రాజ్యమన, రామరాజ్యమే రాజ్య; మతని
మార్గమును బట్టి వెళ్ళెడి మనుజపతుల
కే, లభించును మంచి పేరిల; గుమార!

అన, విని రాజరాజసుతు డాత్మ గడుంగడు హర్షమంది; ఓ
అనఘ చరిత్ర! మీరలు పరార్థపరుల్ ప్రథమైకమంత్రులై
తనరెడు భాగ్య మాంధ్రవసుధాపతికిన్ లభియింప; రాజ్యమం
దున జెడు గెట్లు పుట్టు? నిక, దుర్యశ మెట్టు? లధర్మ మెట్లగున్?.

అంతట, ఒక్కనాడు సమయుం బరుదెంచగ గృష్ణరాయ లా
శాంత మహాంధ్ర రాజ్యమున కంతకు, దా నభిషిక్తు డయ్యె; సా
మంతులు,మంత్రు,లన్యులు,ప్రమాతలుగా దను గొల్చియుండ; ది
గ్దంతుడు తిమ్మరాజు వసుధాపతి చెంగట జెంగలింపగన్.

జయశ్రీ

సాళువవంశజుం, డటు విశాంపతి కాగనె, రాజ్యమంతటన్
కీలకపుం గడీలు బరగించె మరింత దృఢంబుగా; జమూ
పాలనకున్ నవీన ప్రతిపాదనలుం గదియించె; గోట్టనుం
కాలను మాన్చె; గాంచె జనగౌరవ; మూనె; యశోమరీచులన్.

ఆ నవమోహనాంగి కలయందు కనంబడినట్టి ఆ పరా
ధీన ఫలాన అంచు గురుతించుటకున్ మతి చాలకుండె; ఆ
శానవ మల్లికా ముకుళ జాలము లట్లని ఊరబోక, ఏ
మో, నన లెత్తుచున్నవి; ఫలోదయ మెట్టుగ దంచనున్నదో!

అది ఒకవేళ ఉత్కలధరాధిపు పుత్రిక యేమొ; వాని క
ట్టిది ఒక కూతురుం గలదటే! అవునున్నది, వింటి; నావయిన్
అధికతరాను రాగిణి యటంచును వింటిని ఆవయిన్ విశా
రద యనికూడ వింటి; బళిరా! మరి, బ్రహ్మ ఎటుల్ రచించెనో!

గజపతికూతురే అయిన, గష్టము; ఆ తరుణీమణీహృదం
బుజమున నాకునై విధి అమోఘపు సౌధము గట్టిఉంచినన్
విజయ పురీప్రభుత్వ పదవీపతికిన్ పరిపంథిముఖ్యు లా
గజపతు; లట్టిచోట, మొనగట్టుదురే? మొగమాయ గాంతకున్.

సారవిహీన, మెంత ధనసంచయ మున్నను మానవీయసం
సార; మనంతచిత్రగతి జాలెదు ఈ జగమెల్ల జీర్ణకాం
తారము; నేత్రలాభము వృధా; అల చంచలనేత్రియే, జగ
ద్ద్వారము మెట్టదేని; విధి కంతటి శక్తి ఎటుల్ లభించెనో!

అనుచు ఒకనాటి దివసాంత మందు నిట్లు
కృష్ణు డేకాంతముగ వినోదించుచుండ
ముఖ్యవిషయమ్ము లెవ్వియో ముచ్చటింప
వచ్చె అప్పాజి అప్డదే ప్రాంతమునకు.

అంత, నఖముఖపర్యంత మవనిజాని
జూచి ఇతడేదో పెద్ద ఆలోచనమున
ఉండియున్నట్లు కనుపించు చుండె ననుచు
నిర్ధరించుక పలికె, తా నిట్లు; లపుడు.

ఏదియో దీర్ఘ యోజనాసాదివోలె
గోచరించెద; వది విన గూడు నోయి!
మాదృశాద్యన్యు; లాంధ్రి సామ్రా ద్వరేణ్య!
షిదప, ప్రత్యు త్తరించె వృద్ధ్వీశు; డిట్లు.

అవనిక్, పుట్టినదాది నేటివర కావ్యాయయంబుమై నన్నుప
ద్రవముల్ నుండి తెమల్చి పెంచితివి; విద్యాబుద్ధులన్ నేర్పి ఈ
అవనీరాజ్య మొసంగి; తట్టి మదతీతాప్తుండ వీవే, రహో
భవ గోప్యార్థ మెరుంగ రానిమెడ; అప్పా! అర్థ్మ లెవ్వా రికన్?.

కడచిన రేయి స్వప్నమున గాంచితి, కాంచినమాత్రనే వియ
త్తడి దవతారమో యన హృదంబుజమున్ బెకలించి పైటలో
నిడుకొని పోవునంతటి ప్రకృష్ట నవాంగన నొక్కదాని; ఆ

ఇదియ? భవద్విచారణకు హేతువు; తెన్గునృపాల! అప్రియం
వద అల ఓంఢ్ర భూ విభుని పట్టియ కావలె; అంత నేయుగం
బొదవిన కన్య వేరొకతె యుర్వర లేదిపు డైసనుణ్, పసెం
వద యగు; ఆలతాంగియు, భవత్కరమున్ గొనజూచు; నెప్పుడున్.

మానుము చింత; దీని కనుమానము చెందకు; మిట్టికూన్స్ నీ
కా నవ మోహ నాంగి; సది యట్లరహింపగ ని; వ్మ్న దే సమే
శానుడు భామినీపతుల సద్గ మొనర్చెను, ముందు సభ్యుమి
త్రీణుడవౌ భవద్వివుల తేజము గూల్పు; దెలుంగు భూపతీ!

అది యటు లుండ; దక్షిణ ధరాధిపు లియ్యెడ పెద్దకుట్రలన్
బొదలుచునుండి రెంతయు; ప్రభూ! యిక, ఇప్పుడు చైత్రయాత్రయే
ఒదవు నెటుల్ దలంచినను ఉత్తమ నేతలకున్; స్వదేశ సం
పద లెగయున్ రచింపు; మరి వర్గ శిరః కటన ప్రబంధముల్.

పరుల కేరికి తెలియని పరమ గోప్య
వర్తనంబుల ఇంతలు పన్నుచుండి
రే ను చారుల వలన గ్రహించి నాడ
అరుల నణచంగ ఇదె సమయంబు మనకు.

కృష్ణు [illegible] శాత్రవు లింతలేసి
పనుల [illegible]బడి నారె? అప్పాజి! అయిన
ఎల్లి [illegible]ంబు లెల్ల జేయింపు మింక
జరుగ [illegible] కైక సమర ములకు.

ఈ నవ సార్వ భౌము నెదిరింపగ శాత్రవు లింత లేసి శా
స్సనములన్ బొనర్తు రని వింటి నొకప్పుడు; నైన, సర్వసా
రీణుడ వీవ యుండ, ఎవరేమి యొనర్చెద? రందు, నిట్టి శా
లీనులె? సమ్ముఖీను లయి లేచి ఎదిర్చెడి బంట్లు; ధీవరా!

ఏ నొకరుండ జాలుదు, నికృష్టుల వీరల నొంచి ఈ తెలం
గాణపు తొంటి గౌరవ మఖండ ప్రత్యోఘుల నిల్వ బెట్టగా;
సేనల గూర్ప నేల? అనిసీము చరించెడుపట్ల సర్వక
ర్మీణుడ వీవు తోడయి చరించిన జాలదె? మంత్రిపుంగవా!.

నిజమునకు మీర లంతటి నేత లౌదు;
రైన, నిది ఆత్ర మొందుట కదను కాదు
ముందు రాబోవు నది పెద్ద పోరితంబు
వలయు ఎంతేని పదిలమ్ము; పార్థివేంద్ర!.

ఎల్లి దర్బారు నందు యోజించు కొంద;
మింక, సెలవా? యటంచు దా నేగె మంత్రి
అంత, శ్రీకృష్ణ దేవరాయలును అచటు
వాసి పయనించె; విశ్రాంతి భవనమునకు.

ఒక సుభవాస రంబున, యథోచితవృత్తి సురార్చనల్ ముగిం
చుక సమ రాంచి తంబులగు శుభ్ర పటంబులు దాల్చి దేహళీ
నికటము జేర వచ్చె ధరణీపతి; అల్లదె మ్రోగె, దుందుభీ

ప్రభు వటు లేగుదెంచగనె, వాకిట నున్న సమస్త వాహినీ
ప్రభువు లొకే విధాన నతులన్ బొనరించిరి శాంతి మై మహీ-
విభునకున్; చేసి రాపయి వివేకమతిన్ సమరప్రమాణముల్
ప్రబల నిదర్శనంబులు; శుభంబు జయం బని; రంత నుల్లరున్.

ఆ యెడ, రాజరాజు దరహాసరుచుల్ దెదజల్లు ఆనన
శ్రీయుత దృష్టి నక్కడి వజీరుల నల్లర నాదరించి; దే
శీయ దళంబు లెంచి పరిశీలనముం బొనరించి, అన్య దే
శీయ బలంబులం గని, వచించె నిటుల్; మృదు వాగ్గభీరతన్.

నిరుప ద్రవముగ ధర్మ
స్థిర మతి జరియించి భరత దేశపు గీర్తిన్
నెరపుడు దేశాంతరముల
విరివిగ; ఓ వీరులార! పెంపు ఘటిల్లన్.

చేలన్ ధ్వంసము చేయబోకుడు; పరస్త్రీలన్ నయభ్రష్టులై
వాలాయింపకుఁ; దుచ్ఛవర్తనకు నిష్పంటించి మార్గస్థ గ్రా
మాలన్ దోచకు; డన్య సేనలకు యుష్మద్వృత్తి ఆదర్శమై
గ్రాలన్ వర్తిలు; డాంధ్రకీర్తి నిలుపంగా జూడు; డెందేనియున్

త్వరపడి మీర లేమయిన తప్పిదమున్ బొనరింతురేని, భూ
వరునకు చెందు నయ్యది; అపారముగా ప్రజ లేచి నింద సే
తురు మిము; దాన, లక్ష్యము అధోగతి పాలగు కావునన్, ప్రజా
దరణకు పాత్రులయ్యెడి విధాన చరింపుడు; నిల్పుడున్నతుల్.

ప్రాణము లొడ్డియైన, సమరాంబుధిలో నెదు రీదుటే పర ధ్యానము లేని యోధుల మహాశయు; మయ్యది ఆకళించి ఎంతేనియు సాహసంబున చరింపుడు యుద్ధమునందు; సర్వాకర్మణత వేడినెత్తురు శరీరములన్ ప్రవహించి మించగన్.

ఆపయి, దేశ దేశముల ఆత్మ మతి ప్రభ రాజ కీయ కార్యోపచితిన్ మహాప్రధ మహోన్నతి గాంచుచు అర్ధ భారత వ్యాపిత మైన ఈ తెలుగువారి ప్రభుత్వము లష్ట దిక్కులన్ జూపిన వృద్ధమంత్రి; నటు జూచి సమిజ్జయ సూచి సంజ్ఞలన్.

చనుడు, చనుడు,
వేగ జనుడు,
సమర గేయ
ముల రవళి,

నభమ్ము దీటు
కొను విధాన;
పరుల గుండె
లదరి, బెదర;

సేనలార!
స్వామి భక్తి,
చెలగి చూప

ఆంధ్రులార!
కదన భేరి,
అదుగో, మ్రోగు
చున్నది: "ఇక

జయము, జయము,
చైత్రి యాత్ర
సలుపు" డంచు;
దరలు డింక.

అని సమరగేయ ముద్రేక మతిశయింప
నద్ధ బిలుపింప సిద్ధమై వరలు సైన్య
మానసంబుల నెత్తురు మరగునట్లు
ఫెప్పుగల గుఱ్ఱ మెక్కి గొంతెత్తిపాడి.

పెండిలి కాకమున్న పృథివిం గయిసేసిన కృష్ణదేవు, డు
ద్దండ చమూ సమేతు డయి దక్షిణాపుం దెస కేగ; శత్రు రా
ణ్మండలి యెల్ల బెగ్గడిలు మానసముల్ సవరించుకొంచు రా
నుండిన భండనమ్మున మహాద్విపతిన్ మరలింప నెంచగన్.

ముందు, మయిసూరుమండల మందు నున్న
శివసముద్రమ్ము, నిర్మలశ్రీ చెలంగి
తనరు శ్రీరంగ పట్టణ ధామ, మంత,
మ్రుటూరును, గెల్చె; లోకోత్తరుండు,

గంగవంశపు రాజుల గసిమసంగి
కొడగు మళయాళ నేతల నడచి పాండ్య
చేర చోళాధిపుల నంత, పార ద్రోలి
పేర్చె; శ్రీకృష్ణరాయ పృథ్వీశమౌళి.

ఆవిధి,దక్షిణాపథము నంతయు గైవసముం బొనర్చి పృ
థ్వీవరు డేగ, ఉత్తరపు దిక్కున; కాంధ్ర జయప్రభల్ సమ
గ్రావని బిక్కటిల్లి అరిగాపుల చూపులలోని మబ్బు పె
ల్లావలకుం దొలంగునటు లాత్మవిహార మొకింత చూపగన్.

ఉత్కలాధీశు పాలన నొదిగియున్న
ఉదయగిరి దాకె శత్రువు లోహటిల్ల
ఆంధ్ర రాజాధి రాజు మహా మహుండు
జయ విహారంబు లలవోక సలిపి సలిపి.

వీరభద్ర గజపతి పృథ్వీశు దాకి
ఉబుకు నేత్రైర మెరయగ నోడబుచ్చి
అతని పాలన రక్షితం బైన కొండ
వీటి దుర్గము గెల్చి గర్వించె బలసి.

వినుకొండ, బెల్లముకొండ, నాగార్జునకొండ, అద్దంకి, అమ్మనబ్రోలు,తంగేడు, కేతవరము: ఈ మొదలుగాగల దుర్గములును గొండవీటికి దీసిపోవునవి కావు. అతిబలాఢ్యములు.మహారాజాధిరాజ,రాజపరమేశ్వర,శ్రీవీరప్రతాప, శ్రీకృష్ణదేవరాయలవారు వీనిని గూడ జయించి మించిరి.

వేగిధరిత్రి నాంధ్ర పృథ్వీశ్వరు డంతట, ముట్టడించె; ఆ
పై, గదిసెన్ జయోద్ధతి సవాలొనరింపగ బొట్టునూరు; అం
దా గతమైన దిగ్విజయ మంతయు దెల్పెడు కంబమున్ గవి
ద్యా గమల స్తుతుల్ నెరయ బాతె; మనఃస్మృత విక్రమ క్రియన్

బాహుబలేంద్ర వంశజుల పాలిత భూమికి రాజధాని, ని
ర్వ్యాహత మైన సీమ, అల పత్తన; మంతటి పొట్టునూరు, దా
బాహుబలంబునన్ గొని నృపాలుడు వ్రేల్మిడి; బిమ్మట న్మహా
బాహులు మత్స్యవంశజ నృపాలురు పాలన సల్పు భూములన్.

పొడలు వడ్డాదిసీమకు బోయి, దాని
నెట్టనన్ బట్టి, జయభేరి గొట్టి నిలిచి
విజయ లక్ష్మి పరంపర విరుల జల్లి
ఏగ సింహాద్రి; కాత్మ మెంతే దలిర్ప.

అంచితమైన భక్తి హృదయమ్మున జొక్కి తదీయ దేవు సే
వించెను; పెద్దనాది సుకవీంద్రుల కైతలు చౌకళింప ఇ
ప్పించె నుపాయ నాదికము; లిమ్మగు ఆమెత లెన్నియో కదం
బించి పొనర్చె సజ్జనుల కెందరికో; జయసూచికమ్ముగన్.

అట జని, ఓఢ్ర దేశమున కంతకు గేంద్ర పురీంద్ర మైన ఆ
కటకము మీదికిన్ నృపుని కంటి మెరుంగు ప్రయాణమయ్యె; అం
తట, బడవాంధ్ర నెల్లర యథావిధి పంచి సమిత్ప్రయత్నముల్

ఆనుపద, మాంధ్రరాజు రిపుధామము జేరి అనేక రాజ సై
న్య నివహాముల్ తలిర్చి తన కండగ నిల్వగ శత్రురాజుతో
ఘనతరయుద్ధమున్ జరిపె; గాని, అతండును పోటుబంటుగా
వున; ఇరులం బెనంగి సచివుం గని పల్కెను నిఃశ్వసించుచున్.

ఇంతకుమున్ను పోరు లొనరించితి మెన్నియొ; నేటిభంగి, ఆ
వంతయు గూడ ఎందపజయం బను మాటయు లేదు; కాని, ?
డింతకు శత్రు వీగ; డదియేమొ! విధిక్రియ ఎట్టులున్నదో
సుంత యెరుంగరాదు కద; చోద్యము లయ్యెడు; నేటిపద్ధతుల్

ఇతని కుమారుడే కద, అధీశ్వరు డయ్యెడ గొండపీటికిన్;
జితుడయి పారిపోవక, వజీరులతో ఎదిరింపగల్గెనే?
అతడు రణాన మమ్ము; మరి, అంతకు మించు బలీయుడేమొ ఈ
కుతలవరుండు; వీని కొనుగో లెటు సాధ్యమొ; చెప్పగోరెదన్.

ఆంధ్ర కళింగ రాష్ట్రముల నాత్మధరిత్రికి మేళగించి, నీ
రంధ్ర పరాక్రమ క్రమ విరాజితుడై పొలుపారు ఉత్కలో
ర్వీంద్రు డితండు; వీని బొలయించుట కష్టతరంబ ఎంత ని
స్తంద్రునకైన, నేటి వసుధాతలమందున; గృష్ణరాడ్ప్రభూ!

ఇట్టి బలాఢ్యునిన్ బ్రధన పృథ్వి జయించుట కష్టసాధ్య; మి
ప్పట్టున భేదమార్గమును బట్టి చరించుట రాజనీతి; ము
న్నిట్టి అపాయవేళల, మహీశ్వరు లివ్విధి గుత్తరించి చే
బట్టి, నిర్మలంబగు అపారజయప్రభ; ఆంధ్రభూపతీ !

అని వచియించు తిమ్మరుసు సస్మిత చూడ్కుల జూచి పలికె: నీ
వనిన వచస్సు మంచిది; మహాశయా! దాని తెరంగు గూడ జె
ప్పిన బ్రమదావహంబు కనిపించెడి, నంచు జవాబొసంగె, ఆ
తెనుగు నృపాలు; డాత్మ ములదేరిన ఉత్సుక భావనోదితుడై.

వానికిని, వాని సైన్యాధిపత్య మరయు
వారికిని, భేదభావమ్ము పరిఢవిల్లి
ఐకమత్యమ్ము చెడిన; ఓఢ్రాధిపుండు
ఆజి జిక్కుట సులభ; మాంధ్రావనీంద్ర!

అని తిమ్మరుస్సు వచింపగా; అధిపు డత్యంతమ్ము హర్షించి: వెం
టనె కావింపుము దానికిక వలయు జందం బీవ నే; డంచు, దా
ననగా: సర్వము సిద్ధమైనయది దేవా! యంచు, మంత్రీంద్రుడుక్
దెనుగుం బల్కు బెడంగు లొక్కమొగి ఉత్సేకింప వాక్రుచ్చినన్

ఏది వినుచుము నీవు పన్నించి యున్న
తెరగు నా కొక్కమారు, మంత్రీ! ఒకింత
అనుచు, రారాజు వేడ; మంత్రాంగవిదుడు
పలుకు పొందిక లిగురొత్త పలికె; నిట్లు.

మీరును మీరు బంపిన నిమీలిత లేఖలు నేడ చేరె; అం
దీరలు వ్రాసియున్న ఇతివృత్తములన్ గ్రహియించె, ఆంధ్ర భూ
మీరమణుండు; మీరచన మెచ్చె; పదంపడి మీరలందరున్

ఇట్లు లేఖలు కొన్ని రచించి నేర్పు
గలుగు పరిచారికల కిచ్చి మరల వారి
కడకు బుచ్చగ వలయు; అక్కతన, లేఖ
లన్నియుం జిక్కు మధ్య నా యవనిపతికి.

అవి కని, ఉత్కలాధిపతి: ఆత్మననున్ సమరాన బట్టి శా
త్రవపతి కొప్పగించి తగు లంచము లొంద దలంచి రాత్మసై
న్యవరు లటంచు, భీతి గొని ఆజికి రా విరమించి సంధికిన్
దివురపు; డట్లులైన, మన దేశపు దిగ్విజయమ్ము; భూపతీ!

అసదృశంబైన యుక్తి నీ వనిన దిపుడు
మంత్రిశేఖర! లె మ్మట్లు మరలయు నాయి
పాలికలను కిప్పుడేనును బోయివత్తు:
అనుచు రాజేంద్రు డేగె; దా నాజి కంత.

చివర, కప్పాజి తాను వచించినట్టి
దంతయును అక్షరాల అయ్యావసరమున
జరిపె; ఆమీద, వాని యోజన ఫలింప
భూపునకు సైన్యపులకును బోదిగ ఎడము.

ఆ యవకాశమున్ గొని, నృపాగ్రణి, పేర్చి మహోత్కలావనీ
నాయకపట్టణమ్ము నొకనాడు ఫిరంగుల గాల్చె, విక్రమ
శ్రీ యొసగంగ; అంతట, అశేష భయోచ్వలి తాంత రంగుడై

కొంత సేపున, కెద గలగుండు డిగ్గ
అధిపు, డేకాంత సభ చేసి ఆత్మవర్గ
ప్రముఖు లెల్లర బిలిపించి: ప్రస్తుతమ్ము
చేయ దగు కర్జ మేదో వచింపు డనియె.

కాలము బట్టియే నడపగా దగు ఎంతటి వారికైన, భూ
పాలక! వెండియున్, రిపునృపాలు డజేయుడు; ఈడు లేని ఉ
త్తాల ధరాధి రాజ్యపతి; దైనము వానికి తోడుచూపు; ఇం
కేల, రణాభిలాష? ఘటియింపుము సంధికి రాయబారముల్.

సభ గలవార లిట్లు పెలుచన్ వచియింపగ; ఉత్కలావనీ
ప్రభువరు, డంగవించి తనపాల నెలర్చెడి మంత్రి జూచి: భూ
విభు డల కృష్ణరాయని నివేశన భూమికి రాజకీయ వా
ప్రభువగు నొక్కనిన్, బనిచి రమ్మొకసారి; అమాత్యశేఖరా!

అనుచు, ఒడ్డోలగము బాసి అవల కేగ;
పారిషద్యులు వెనువెంట దారి; రంత,
మంత్రి రారాజు చెప్పిన మాడ్కి ప్రౌఢి
బరగు నొక్కని బుత్తెంచె; దెరగు కొరకు.

అరి కుల దుర్గ మంబులు మహాంధ్ర నృపాలు నివేశ నంబులన్
దరిసిన రాయబారి, వసుధాపతికిన్ గబురంపె; శాత్రవో
ద్ధరిత ప్రశాంతి చిహ్నిత పతాకల నంతకు బూర్వమే సమి
ద్విరమితుడైన ఆంధ్రపృథివీపతి, మంత్రిని జూచె; గొల్వునన్.

చూచిన చూపులన్ నులయు సూక్తుల వైఖరి, మంత్రియాత్మ ప్రే
శేచ; ననుక్షణంబు, ఉరరీకృతి నంపె అతండు; పైన, వా
చాచణుడైన ఉత్కల విశాంపతి దూత త్రిలింగ రాజ్యల
స్వైరచర చారణుండు తులకించెడు కొల్వున జేరె; మెల్లగన్.

వచ్చినరాయబారి ననపాయత జూచి సముంచి తాసనం
బిచ్చి సగౌరవేక్షలు పయిన్ బ్రసరింపగ జేయు; నాతడుఁ
వచ్చిన కృత్యమ్మున్ దెలిపె; భార్థివు నానతి బూని తిమ్మరా
జిచ్చె జవాబు; దానికి వచించెను వెండియు నాత డావయిన్.

మునుపు మదీయ పూర్వుల ప్రభుత్వములం దెనలారియున్న సీ
మను, బలవంతుడై తగవుమాలి దురాక్రమణమ్ము చేసె మీ
జనపతి; ధానికిప్డు తగుశాస్తిని బొందె; నిక స్వారాజ్యమున్
వెనుకటియట్ల తా ననుభవింపగ వచ్చును కృష్ణమట్టుకుఁ.

మరియు, దెలుంగు రాజ్యము బ్రమాదపరిస్థితి నుంపగా భవ
న్నరపతి ఆ తురుష్క నరనాయక వర్గము తోడ గుట్రలన్
జరిపినవాడు; దాన, నిజశౌర్య మొకించుక మచ్చుజూపి పో
నరసియె వచ్చియుంటి; మది, యైనది; అయ్యెదె, మా అభీష్టముఁ.

అని మహీంద్రుడు స్వాయముగా నతని ఎదుట
సహజ గంభీర వాక్సరి చ్ఛాయము జొచ్చి
జలిక మాడెను; తత్సహజ ప్రవృత్తి
కా త డెంతయు మురిసి కొండాడె నృపతి.

సకలస్వైర యుతంబుగా తిరిగి రాజ్యశ్రీ బ్రసాదించి నే
నికి, ఆపైన, దదీయ పాలిత మహిం డింద్రించు మా ఓఢ్ర జా
తికి, వర్జింపగ రాని బంధువయి తెంతేని; బ్రపంచాన లే
రిక, నీకుం జమవచ్చు భూపతులు; తండ్రీ! కృష్ణరాయప్రభూ!

ఆంధ్రరాట్ప్రభు మన్ననలంది; తాను
కదలి వచ్చిన పని నిరాఘాటముగ ఫ
లించెః నని సంతసింపుచు, ఏగ మగిడి;
రాణ తులకింప, ఓఢ్రుల రాయబారి.

తెనుగు పేరోలగములోని తీప్పు నరసి
అంతు లేనట్టి దఘ్న హార్దార్ణవమున
ఏకమై పోయె గొంతసే పాకళింగ
రాజచంద్రుండు నిండు దర్బారులోన.

అపజయ కారణంబున, మహాటవులం బడి పోవ నున్న మా,
కిపుడు మహోపకార మొనరించిన ఆ నృపమౌళి; కింక, ప్రి
త్యుపకృతిగా మదంబ అల దుర్గదయన్ బొడతెంచి ప్రస్తుతం
బుపచిత యౌవనాభ్యుదయ ముంగల తుక్ష నొసంగుటే; తగున్

మరియు, బుత్రిక ఆంధ్ర భూవరుని వలచి
యున్న; దనురక్తు డతడును గన్నె యందు
కనుక, దాంపత్య మిది దైవ ఘటిత మనగ
వలయు; నెంతయు సౌభాగ్య మొలయు గలదు.

అని తలపోసి ఓలగమునందలివారల నూలుకొల్పి భా
ర్యను సలహా పొనర్చి ఇతరాప్తుల సమ్మతి జిత్తగించి వెం
టనె అత డాత్మజాత నల నాయకమౌళికి ఒప్పగించి అ
ల్లునిగ గ్రహించుకో గలిగె రూఢిమెయిన్ దన కంతివానిసిన్.

ఆంధ్రమహీశ్వరుండు, హృదయమ్మున పొంగి; ప్రతాపరుద్రదం
తీంద్రుని పుత్రికామణి గ్రహించి; జయించిన ఓఢ్రరాజ్యముల్
సాంద్ర దయాంత రంగపు బిసాళి బయల్పడ, ఓఢ్రదేశరా
ట్చంద్రునకే యొసంగెను; ప్రజల్ వినుతింప దెగించి వెండియున్.

గెలిచిన సీమలన్, దిరిగి కృష్ణనృపాలుడు శాంతి పాలనల్
నెలకొలుపన్ సమర్థత గణించిన యట్టి తెలుంగు నేతలన్
మలసిన వేడ్కమై దనకు మారుగ నిల్పె; దెలుంగు బావుటా
వెలుతురు దేశ దేశ పరి వేష్టితమై నవ రోచు లేర్చగన్.

దారిపొడుగున స్వాగత గౌర వాది
సభల, జయ జయ ధ్వనుల, బ్రశస్తి గొనుచు
సతులు కవులును వెంట రా, సార్వభౌము
డరిగె నిజపురి; కాంధ్ర సైన్యంబు లడర.

తత్వ (శ్రీ)

అది విజయోత్సవాల దరహాసము సేయు చమేయ సౌఖ్యసం
పదల దెలుంగు రాజ్యరమ వాస మొనర్చు సువర్ణకాల; మా
సదవసరాన కేంద్రపురి స్థాపన మంతకు మించి వేయి రె
ట్లధికముగా దొడంగె; సుభగాంచిత మంగళవాద్య ఘోషలన్

నాడు శిల్పప్రపుష్పయోగ సన్నాహముల ని
మగ్నమై యుండె రారాజు మందిరమ్ము
నలుగడల బచ్చతోరణముల దలిర్చు
ద్వారముల తోడ గలకల లాడు చుచట.

పెండ్లి కూతురి తో పాటు విజయ నగర
మునకు వచ్చిన అల పరిజనము నందు
కలదు బహుతంత్ర నిపుణ ఒక్కర్తు దాసి
దాని బిలుతురు ప్రజలు మంధర యటంచు.

అది ప్రతాప రుద్రగజప త్యవని పాలు
వీరసింహుని గృహ పరి చారిక; ఇత
డాతనికి మేనయల్లు; డీయన యనుజ్ఞ
నిర్వహించుటకే వచ్చె నిచ్చ; డిటకు.

ఇంచుకయైన లోటు కనుపించని శూరుడు; బాంధవంబునం
దెంచగ మేనబావ; ఇక, ఎంతటి సుందరమూర్తినే స్మరా
ళించెడి రూపవంతు, డల ఈశ్వరు; డంతటి మేటి, ని ట్లుపే
క్షించి తదన్యహస్తము గ్రహించితి; వే మి వచింపగావలెన్!

మివుల బలాఢ్యతన్ బహుళ మేదిని నేలెడు నీదు తండ్రి ను
క్కీవమున ఉత్క్రమించి అడకించినయట్టి అరాతిముఖ్యు డీ
కువలయనాథు; డట్టియెడ, గౌరి వరించితి; పుట్టినింటి పె
క్కువ నిలబెట్టుకో వలదె? కోమలి! త్వాదృశ రాజ పుత్రికల్.

కని పోషించిన తల్లిదండ్రుల మనఃకష్టమ్ముల్ దేర్చి ఆ
ఋణమున్ దీర్చి తదీయ వృద్ధి కిక, నీవే పూనుకోకున్న; స్వే
చ్ఛను గోల్పోయి అజస్రమున్ పరునిపంచన్ ఎట్టులో కాలయా
పనముం జేసెదు అగ్రజన్ముడనై? నిర్వర్తించువా; డీశ్వరీ!

ఇదుగో మొలకత్తి; దీని గ్రహించి నేటి
రాత్రి కృతకృత్య వగుము; స్వారాట్టు తండ్రి
గారికిం గూర్చు పట్టివి కమ్ము; పెండ్లి
యాడు మా వీరసింహు; మేనత్తసుతుడు.

అని యా మంథర పలికిన
విని “ హరిహరి ఎంతమాట వినిచితివే ” నే
డని మూసికొనియె వీనుల
విన నోపరు గాదె? సతులు పెనిమిటి నిందల్.

మంథరా! ఇట్టి వ్యర్థ సంభాషణమ్ము
గట్టిపెట్టుము; చాలిక; క్ష్మాతలేంద్ర
ప్రాభవుండత; డేమని వదరు చుంటి

అని మండిపడుచు గజపతి
తనయామణి అన్నపూర్ణ తర్జన సేయన్
గొనకొని ఏదియొ ఇంకను
అన బోయెడు దాని నట్టి ఆపి కరమునన్

పాలికలన్ బలమ్ము పడిపోయిన పిమ్మట, దిక్కులేక చే
వలతిగ చిక్కువడ్డ పరిపంథికి అన్నకు రాజలాంఛనం
బుల దన రాజ్యమందు మునుపుంగల ఉన్నతి నిచ్చి ఆదృతిన్
జలిపిన ఉత్తమోత్తమ విశాంపతి ఈ మహాసియు; దల్పు డే?

ఎవ రెటువంటి ఉత్తములో; ఎవ్వరి కెంతటి శక్తి ఉన్నదో;
ఎవరి ప్రభుత్వ మెట్టిదో; ఒకింతయు, యోజన సేయకుండ ఇ
ట్లవరతి నేచి వాగ దగునా ఇట? నోటికి వచ్చినట్లు; సం
భవమ టె? నీదు తాహతికి పార్థివముఖ్యుల నాడిపోయుటల్.

భుజ బల దర్ప శౌర్యము లమోఘముగా ప్రకటించి గెల్చుకో
న్న జనకు రాజ్యముల్ దిరిగి నాన్నకె ఇచ్చిన స్వార్థ హీతు డీ
విజయ పురీంద్రు; డిట్టి పృథివీ పతి నూళ్ళి నకారణంబుగా
గజపతి కంటగింప; డిది కల్పిత; మెవ్వారు చెప్పి పంపిరో.

వైరమొ, స్నేహమో, అది అపావృత మైనది; నేటిదన్న దు
ర్వారపు బాంధవం బెటుదలంచిన; గావున, దల్లిదండ్రు లి
ట్లారయ గానిపింపదు రవంతయు గారణ; మైన, హాయిగా
దారెడు కూతు కాపురము దగ్ధము చేతురె? కన్నవా; రిలన్.

స్వపర భేదము లేక సమసిన యువనరా
జ్యము వెండియున్ నిల్పి నట్టి మేటి
వైరిభావం బీగి పగతుర సయితమ్ము
అధికారముల నుంచినట్టి ఘనుడు
బంధితులై జేత బడు నన్య కాంతల
నైన దల్లిగ జూచునట్టి నేత
వివిధ పాండితి గల విద్వత్కవుల నెల్ల
ఆశ్రయుండై మంచునట్టి ప్రభువు

అట్టి నిస్తుల రాణ్మౌళి నటమటించి
పూర్తి చేసిన; ప్రజలు లబో లబో మ
టంచు మొత్తుక ఏడ్వరే? అవల, నన్ను
లేపి దూయవె? దేశ చరిత్ర లెల్ల.

గాటపు ప్రేమ సూత్రమును గట్టిన నాథుని, జంపి ఈ ప్రజన్
జేటుల ముంచి అక్కలను జింతలపాలొనరించి నేను నా
నోటను మట్టిగొట్టికొని నుగ్గయి పోవుటకే గదా భవ
న్నాటకభావ? మెంతకయినం దగుదానవు నీవు; మంధరా!.

అని మందలించి పలికిన
విని నావచనంబు లీమె విన; దెనే ఆ
పని నెరపి స్వామిఋణ ము
_క్తిని బొంది అజస్రమున్ సుఖించెద; నెలమిన్.

కాలవశాన కూతు సరి కర్పణ చేసిన జేసె బో, మహీ
పాలుకు; దిష్ట మున్న దన బావను దక్కి తదన్యు జేర సం
చేల వచింప గూడ దిది? ఎంతయు బ్రేముడి దన్ను గోరి కే
ల్గేలున గీలుకొల్ప దమకించు వరున్ నిరసింప బాటియే!

కోటివరాలొసంగినను గొండొక జన్వని గోర; డెన్న డీ
బోటిని అత్మలోన దలపోయుచునుం; డటువంటి రక్తునిన్
గీటున బుచ్చి భిక్షులకు గేవల శాత్రవు కేలు బట్టు టే
పాటి ఉదారకృత్యి? మిది బాలిశ వైఖరి కాదొ! చూడగన్.

జరిగిన దాని కోసము విచారణ ఇ ష్టసమంజసమ్మె; ముం
దర గల కార్య నిర్వహణ నోకను, నే నధినేత్రినై నిరం
తర సమదీక్షతో నిక, యథావిధిగా నడిపింపగావలెన్
పరమరహః ప్రవృత్తి; నెరపన్‌వలె మా దొరవంపు నెమ్మయిన్.

ఇపు డొకమంచియుక్తి తలమెత్తిన; దిట్లు జరించినన్ దెలుం
గుపతి పోకాలు; ఉత్కళులు గోల్కొన గల్గుదు; రీమె కాపురం
బు ఫయిసలా యగున్; దుద కమోఘముగా నట భిక్షులెల్ల నా
యుపకృతికిన్ గృతజ్ఞులయి ఉందురు; మెత్తురు నన్నజస్రమున్.

విధివశంబున ఒక వేళ విభుడు బ్రతుకు
నేని, అనుమానమున దీని నిరసించి
వెడల గొట్టించు; అప్పుడు వెరసి రెండు

రాజగృహంబునందు గల రావృతులెల్ల రశేష హర్ష వి
భ్రాజిత వైఖరిఁ మసలు వారలె కాని; తదన్యు లెవ్వరున్
యోజన సేయగా బొలిచి యుండరు నా; డటువంటి దెల్ల ఇ
ట్టె జరిగెన్; బ్రిభాతపు నటీనటకుల్ పొడతెంచు నంతకున్.

ఎంతటి ఘోర; మీ పని రచింప దెగించిన దా కళింగ భూ
కాంతుని కూతురా! తెలుగుకాంతుని బోర జయింపలేక ఈ
ఇంతిని రేని పాలిటికి మృత్యువుగా నిటు పంపెనో అతం;
డంతియు కావలెన్; సుదిన మైనను, నేడు; తెలుంగు జాతికిన్.

అంపిన, అంపె నన్ను; తన హైందవధర్మవు క్రేశిసేసి ఏ
కొంప సదా నివాస మునకుఁ విధి నిర్మిత మైనదో, అదే
కొంపకు నిప్పు బెట్టుకొని కోల్పడి పోవుట కేమివచ్చె? ఈ
తంపులమారి; కాడుది గదా ఇది? దీనికి ఇంత తెంపటే!

ఇది మన పెండ్లి కూతురె గ్రథించెనొ; లేక తదన్యు లెవ్వరై
న దెగి గ్రథించిరో; తన వినాశము దాన ఘటించుకో దలం
పొదవెడు నాడు దెందయిన ఉండున? ఈ కథ యెల్ల చూడగా
తదితర తంత్రమే యని ఎదన్ బొడక; ట్టనృతంబొ, నిక్కమో.

ఎన్నడుం గూడ, శత్రు మహీంద్రు తోడ
వియ్య మందగ రాదెంత విక్రమమ్ము
గల మహీశాను డైనను; గలన బోర

అని యదేవనిగా ప్రజ లంద రహ్యము
అనుకొన దొడంగి; రా ప్రతీహారి యేమి
మాయ జేసెనో; నొకర్తు మాయు నవిలి
ఎన్ని కొంపలు కూలిపోయినవో! ధాత్రి.

అసత్తే, దీప్య దఖండ రాజ్య ధన విద్యా ప్రాభ వోన్నత్యగ; మా
పసకున్, నిప్పున కాద్యమట్లు ఘన కోపా టోప తేజో గుణం
బసరా మైనది; రాజుగారి కిక, కార్యాలోచనం బెప్పు డీ
మన మెవ్వారలు చిక్కబట్టగలరో యీ మాయా ప్రపంచంబునన్.

అప్పటి కప్పు డేన్నృపతి ఆనతితో నొక దాసి హాజ్యగ
చెప్పెడి దంతయున్ దెలియ జెప్పిన, అంతకు మున్నె వెల్లువై
ముప్పిరిగొన్న వంత మతిపోయిన రాణి, తదేకధారగా
జొప్పడు కంటినీటి తొలి చూ; పటు గీటిచి ఏడ్చె; గొల్లునన్.

అది కని చేటియున్, సహజమై యుబుకుత్తను కంటినీటి పె
ల్లిదమును గోట మీటు; చిక, లేవగదే తలసాల నౌకరుల్
మొదలగువారు నిన్న గొనిపోవగ యానముతోడ వచ్చియుం
డుదు; రిది రాజశాసన; మెటుం బరికించిన దప్పదంచనన్.

వచ్చెద; గాని, భూవరుని పాలికి నన్నొకసారి చూడ రా
నిచ్చునొ, కొంచె మేగి శ్రిపు ఎంచక వాకబు చేసి ర; సమ్మతిం
డిచ్చుటు వచ్చినన్ సరె; ఒకించుక ఉన్నది రాజుగారితో
ముచ్చట చేయు దగ్గ; దిదెపో, తుదికోరిక; పూరగింపవే.

అనుపమ మైన కోపమున అగ్గయి పోవుచు నుండె నేడు మా
జనపతి; రాజ కీయ పరిష ద్గను లంతటి వారలే, కనుం
గొన వెనుదీయు చుండి; రిక, గోమలి! నా యటువంటి దానికిన్
పనుపడునట్టి! తాదృశ నృపాలుని దర్శన; మిట్టి వేళలన్.

ఏకత మాడగా దరుణమే ఇది? లె మ్మిక, మాకు మాట రా
నీకుము; కేలు మోడ్తు; పయనింపుము శాసన మందిరమ్ముని
ఏకట దీర్చునట్లు గనిపింపదు నే; డని, చేటి చెప్పగా
ఆ కమలాక్షి: మంచిది తయారయితిన్ గొనిపొమ్మ టంచనెన్.

అటు పయనమ్ము గట్టి నృపు డంపిన సాయుధపుం బలాలు బా
సట నడువన్, పురాకృతము సారెకు సారెకు ఈసడింపుచుం
గటకము, లూరు, లేరులును, కాననభూములు దాటి ఆమె ఒ
క్కట బస చేసె; ముఖ్యపురి కావల, దవ్వుల నున్న బీడులన్.

ఇచ్చటనుండి ఒక్క అడుగేనియు, ముందుకు సాగ; నింక,మీ
వచ్చిన త్రోవ మీరు చన వచ్చును; భార్యకు భర్తృ గేహమే
నిచ్చలు దిక్కు కాదగిన నేల; గమింపను పుట్టి నింటికిన్
జచ్చిన, నిందె చత్తును; విశాంపతి కా, దెవరే మి పంచినన్.

అని దొరసాని అప్డు తన అంతిమ నిశ్చయ మిట్లు దేల్చగా
విని, అటు జూడ లేని పను; ప్తీ దెస జూచిన రాణి ఆజ్ఞ; రెం
డును, పరిపాలనీయము లెటుం దలపించిన, అస్మ దాది నే

ఎన్నటికైన, రాణియు మహీంద్రుడు నొక్కట యాచు నేది ఎ
ట్లున్నను; జూడగా నిటునటున్ మనసే చెదువార మింక; దా
న న్నగరంబు జేరుకొని నాయకమౌళికి ఈ యుదంత మె
ట్లున్నదొ అట్లు చెప్పి మరియుం జనుదెంచుట శ్రేయమన్నిటన్

అని తమలోన దాము సలహా లొసరించుక లేచి కేంద్ర శా
సన పరిష త్పురంబునకు జయ్యన సాగి గమించె నా చమూ
గణములు కొన్ని; తక్కటి నికాయము లచ్చటనే వసించె; ఏ
గిన మొన, లే జవాబు దొరకించుక వచ్చునో అన్నిరీతులన్.

భటు లటు జెప్పగా విని దివాణమువారు దపియ్యమైన ఆ
అటవి, దదర్థ మొక్కడు మహాల్ వెలయించిరి; సేవి సేవిసి
పటలము బంపి; రాపయిన, బంచిరి కొంత అనీకినీ గణం
బట దొరసాని కాపుదలకై తగు జాగృతితోడ నుండగన్.

అచ్చట, రాణి యోగినిగనై నిరతమ్ము పరార్థజీవికన్
వచ్చుచు బోవు పాంథ జన పంక్తికి నచ్చెడు భోజనాదికం
బిచ్చు, చనాథులం గనుచు, నీశ్వరు గొల్చుచు, నొక్కరీతిగా
బుచ్చు దొడంగె; ఆ విజనభూమి వసించెడు కాల మంతయున్.

చివరకు, వీరసింహు డెటు జేసెనో! ఉత్తమ రాజ వంశ సం
భవు లిటు లేనిపోని అపవాదములం బొదవెట్టి కాపురా
లవియగ జేయ వత్తురె ఎటైన? తమున్ వరియింప లేదటం

స్త్రీ లయినంత మాత్రమున, లేదొ స్వతంత్రత వారికిఁ మహీ
గోళమునందు; వార లల గొడ్డులటో జమ నత్తురో; వివా
హాలను, వారలున్ బురుషు లట్లు యథేచ్ఛ మెలంగ జాలరో
పోలరొ వారికిన్ నడల బుద్ధుల; ఎందుల కీ దురంతముల్?

అక్కట! ఎంత పాపమున కై ఒడిగట్టెనొ ఎట్టకేల కా
రక్కసి; దండడించి పొదలాడెడు కాపుర మొక్క గంటలో
ముక్కలు జేసి వైచినది; మోక్షము ఉండిన, ఇట్టి పాపికిన్
జిక్కునె ఎన్నడే నది? ఇసీ! అవు డిందుకె వెంబడించెనో.

అత డొక మూర్ఖుడా; కులట, అంతకు మించిన మూర్ఖురాలు;పో
ఇతడో, అశేష రాజ్య రమ నేలెడు ఉత్తమ చక్రవర్తి; సా
హితి గలవాడు; పిమ్మట, గవీశ్వర; డట్లయి కూడ, నుంతయున్
మతి బచరింప కింత అవమాన మొనర్చె; ఇకేమి చెప్పుదున్!

తొలి భవ పాప కర్మ మది తోడయి వచ్చుట నింత పుట్టె; ఉ
త్తల పడ కూడ; దైనను, వృథన్ ముడి పడ్డదె అప్రతిష్ఠ అం
చలదురు డెంద మా విషయ మాత్మ మెలంగెడు నప్పుడెల్ల మొ
క్కలముగ; మంచి, దెన్నడును గాల మొకేగతి ఉండబోదుగా

యౌవనపుం బ్రభుత్వ ముదయంబయి పొల్చిన దాదిగా; మనో
భావ వియ న్మరీచుల, భవ త్ప్రతి రూపము నిల్పి ప్రేమ పూ
జా విధులఁ సతమ్ము దివసంబుల బుచ్చెడు నటి నేను; నీ

పుట్టితి ఉత్కలేశ్వరుని పూజ్య గృహంబున; నేడు, తెన్గు నా
మాత్రిట్టుని చేసి నైతి; పిన్న మాయను గాక, అఖండ వైభవం
బుట్టి పడంగ స్వస్తికల బాలిక వాడగు నాకు; అక్కటా!
ఇట్టి పరిస్థితుల్ పాటనసరించుటకుం గలవా? ప్రతోభికల్.

ఎంతటి రాజ నైనస, హృదయేశ్వర! మానవ జన్మ జేసి ఆ
వంతయు సత్యముం దలియ నైతివి; మంచిది, వేంకటేశు డ
త్యంతము నీకు ఇష్టమగు దైవమగా? అతడైన, నాటి గ
ల్లంతు వెలార్చ లేదొకో! చెలామణి యైనది పో; విధి ప్రభల్.

ఇంత యెరుంగ నైతి, హృదయేశ్వర! ఆ జగడంపు దాసి గొ
రంతలు పల్కరాని అపలాపములన్ జత జేసి కూర్చి కొం
డంతలు చేసి చెప్పి నవు; డక్కట! ఈ కపట ప్రవర్తనం
బంతకు, సూత్రధారుడు యథార్థముగా అల వీర సింహుడే.

కలనులలో ఎదుర్కొని అఖండముగా దలపడ్డ మేటి శ
త్రులకును గూడ గ్రమ్మర గతుల్ గలిపించిన యట్టి నీవ, నే
డలచెద; వంత మాత్రపు దయార్తికి నైనను, నోచలేదటే!
వలచి వివాహ మాడిన భవ ద్గృహలక్ష్మి; మహీశ్వరాగ్రణీ!

అని యిటు నాటి గాథ మతియందు మెలంగెడు నప్పుడెల్ల, న
మ్మనమున గొల్లు మంచు అల మానిని రోజులు బుచ్చుచుండె అ
వ్వనమున; అంత, మెల్లగ ప్రపంచము నంతను ముట్టడించి ప్రా
కినవి; తదీయ దివ్యతర కీర్తి సుధాంశు ప్రపూర్ణ దీధితుల్.

ఇటు లతి శుద్ధ జీవిక వహించిన, దంతేటి ఘోర పాప సం
పుటికి దెగించునా? ప్రజల మోసము చేసెడు దొంగనాటకా
లిటులె రహించు; కా దది, జనిం చను తాపము పాప జీవికిన్
జటకున ఒక్కమా; రని ప్రజల్ దలపింపగ సాగి రయ్యెడన్.

అంత, నేరమ్మునకు మూలమైన వ్యక్తి
బైట బడినది; అంతయు, దేట దెల్ల
మయ్యె; బ్రజ లెల్ల నిర్ఘాంతు లైరి; జగతి
నిజము నిలకడమీద ధ్వనించు; నెపుడు.

కెలకుల నున్న ప్రేయసిని కేవల మొల్లమి చేసి నాడు చి
క్కుల కెర జేసితిన్; దెలివి గోల్పడి కానల కంపి; తెంత ఉ
త్తలపడినానొ, యంచు వసుధాపతి నొచ్చి గృహాన ఉన్న రా
ణులు త్వరపెట్టగా, సతి నమానత దోడ్కొని వచ్చె నింటికిన్.

కవిశ్రీ

ఒక సుముహూర్తమందు, సక
లోర్వీపతుల్, సచివుల్, కవీశ్వరుల్,
నికట ప్రవర్తనుల్, బుధులు,
నెయ్యురు, మున్నగు వార లెల్ల నె
మ్మిక సభ బన్ని యున్న తరి;
మేకొని రాజు ప్రధాని గాంచి: ఇం
తకు, గవిగారి రాకడ ప్ర
ధాని! కనంబడ; దెంత చూచినన్.

అనిన, వారును వచ్చెద రాలసింప
రనుకొనిన వేళ కింతకు; ఆంధ్రరాజ!
అయిన, ఆత్మస్వాతంత్ర్య మంది తిరుగు
కోవిదులలోన; గవి నిరంకుశుడు గాదె?.

మాటని నంతనే, సుకవి మాన్యులు వచ్చిరి; రాజరాజ! ఆ
రాటము మాని వారి కెదురై చని స్వాగత మిమ్ము; లెమ్ము; వి
ద్యాటకు లెందునున్ ఘనులె; అందు, గవీంద్రు డితండు; గావునన్
గాటపు గౌరవమ్ము బొడగాంచ గదుంగదు నర్హ్మ; దుర్వారన్.

అని, సమయోచితోక్తి దర హాసము లాననసీమ ఇంపునై
దొణికిన లాడ మంత్రిపద ధూర్వహు డిల్లన బల్కగా; అదే
క్షణమున, రాజరాజు, కవిగారి [illegible]

సుదినము నేడు, సత్కవుల జూచుట కల్గెను; నేను మీకదా
సదనమునందు అందరు? ప్రశస్తపు టాంధ్ర కవీంద్ర! అంచనన్
ముదిత మనస్కుడై కవియు భూవరునిం గని: నేను మందరున్
సదనమునందు, దైవిక నిసర్గ దయన్; ధర ణీశ్వ రాగ్రణీ!.

మును పాకనాడు, నీవు కడు మోద మెలర్పగ: పెద్దనార్య! మా॥
కనుపమమైన కావ్యము హూాయల్ దయివారగ బోహణించి నెం
టనె కృతి నీయ గోరెద; నటంచు వచించిన యట్టి మాట, నె
ట్టనమయి నేటికిన్ ఫల విడంబిత మైనది; కృష్ణ రా ట్ప్రభూ!

నన్నయ్య భారతామ్నాయమ్ము గృతి నంది
వేగిభూవిభుడు సేవించె నాంధ్రి
యజ్వా తిక్కన్న రామాయణమ్ము గ్రహించి
నెల్లూరి విభుడు మన్నించె బలుకు.
జైమిని భారతాశ్రయ మంది సాళువ
గుండభూవరుడు పేర్కొనె దెలుంగు
యమకవీంద్రుల వరాహపురాణ మెల్ల బా
టించి నీ తండ్రి పోషించె భాష

ఆంధ్ర కావ్యోదయంబున, కాద్య మైన
ఈ మనుచరిత్ర; మీవు గ్రహించి నేడు
ఆంధ్ర భోజుండ వను, యశం బందు మయ్య

అని, ప్రాస్తావిక పద్యముల్ చదువగా, ఆంధ్ర క్షమా వల్లభుం
డనఘా! ధన్యుడ నైతి; వాంఛ ఫలితం బయ్యెన్; గృతి ప్రక్రియల్
వినగా ఉవ్విళు లూరుచున్న యది ఈ విద్వత్సభా భూమి; చ
క్కని రీతిన్ వినిపింపు; మీ సభయు దద్గానార్థమే కావునన్.

అనిన, విని పెద్దనామాత్యు డాత్మ నలరి
గ్రంథముం దీసి అందలి రసిక ఘట్ట
పత్రములు కనుంగొనుచు; భూపాలు గాంచి
పలికె, నుడికార పుడర ద్రబ్భంగి; మగుడ.

ఉన్నత రాజ వంశమున ఉద్భవ మందితి; వంది తోత్రముల్
మన్నన సేయు జాలు కవిమాన్యుడ వైతి; మహాంధ్ర రాజ్య సం
పన్నుడ వైతి; వాంధ్ర జనపాలక! నా కృతికన్య కింక, నీ
కన్న గరిష్ఠు లెవ్వరు? మహాకవి భాగ్యము పండె; నేటికిన్.

ఏ కృతి నెట్టి ఎమ్మె పచరించెడినో; అవలీలగా, సమా
లోకన చేయు గల్గు కవులున్, బుధులున్ గల ఈ సభాస్థలిన్
లౌకిక ప్రజ్ఞ జాలు కవిరాజ వరేణ్యుడ వీవు, మత్కృతి
శ్రీకి విభుండ వైతివి, వరించి స్వయమ్మగ; ఆంధ్ర భూపతీ!

అని, తన కావ్య మందు గల అన్ని వెలార్చు మనోజ్ఞ ఘట్టముల్
వినిచి, సభాతలమ్ము బృధివీపతినిన్ మితిలేని హర్షపుం
జనకుల ముంచి, వెలసెను; వశీకృత మైనది కొలువు కూట; మా

ఇదివఱ కెన్న, డిట్టి కృతి నే కవియుఁ రచియింప; డింతకున్
ప్రథమ ప్రబంధ మై తెనుగు బాస రహించెడి భాగ్య మొక్క ఈ
మృదు మధురంపు కావ్యమున కే లభియించెనొ; కాక, ఇట్టి హృ
త్స్పదన తడి తృప్తిభా వద విసర్పిత భావము లెట్లు చేకురున్?.

ఏతపముం బొనర్చి జనియించితినో! సరిక్రొత్తయై, మనః
ప్రీతికి డావలంబయి, మరే రికి పొందగ రాని, ఈ మహా
ఖ్యాత యుగ ప్రబంధ మున కంతకు నాథుడ నైతి నేఁడు; ధా
త్రీతల రాజ్య మిచ్చినను, దీరున? నీ ఋణ; మో కవీశ్వరా!

ఏ కరణిన్ మతించిన, మహిం గల శాశ్వత కర్మలం గృతి
స్వీకృతి ఒక్కడే కద నశింపని; దట్టి కృతిఁ ఒసంగి ఈ
లోకములో యశమ్ము, పరలోకములో స్థిరమైన వాసమున్
జేకుర జేసి; తాంధ్ర కవి శేఖర! నా; కిక, ఏమి కావలెన్?

కృతిపతి ఇచ్చు ద్రవ్యమది ఎంతయినన్ అగు గాక నీకు; శా
శ్వతముగ ఖర్చుగాక నిలువం గలదా? ఇక, నీ వొసంగు ఈ
కృతిమణియో—అనశ్వర, మహీన; మెటుల్ పరికించినన్ భవ
ద్వితరణమే అఖండము; కవీ! ను దుపాయన లబ్ధి కంటెనుఁ.

పాటించితివి ఆర్యభాష ముమ్మరమైన
బహు గ్రంధ సాహితీసహజ శక్తి
సంతరించితి వాంధ్ర సర్వస్వ మందున్న
సర్వ పాండిత్య ప్రశస్త

ఆర్జింప గల్గితి వందు నిందును గూడ
సర్వ జనీనత౯ జాలు కవిత
సేకరించితివి విశేషించి దాన ధ
ర్మము లిచ్చి లోక సన్మాన్య కీర్తి

ఏది కొదవయ్యె నీకు; కవీంద్ర! నీవ
ఆంధ్ర కవితా పితామహా అనెడి బిరుద
మునకు అర్హుడ వెంతేని; భూతలాన
ప్రస్తుతం బున్న కవిసార్వ భౌము లందు.

మరియును, రెండు భాసల బ్రమాణ మనోజ్ఞ, ప్రబంధ రాజముల్
విరచన సేయగా దగిన పెద్ద కవీంద్రుడ వీవ; గండపెం
డెరము ధరింప నిర్వ్యాడ గడించి సమర్థుడ; వంచు, రాజు శ్రీ
వరు పదమందు నుంచెను; సభాతల మంతయు జూచుచుండగ౯.

అంతట, పెద్దనార్యుడు మహాకవి కుందు గభీర భావ మా
వంతయు పీటెబుచ్చక, మహాశయ! నీవు విదగ్ధ పాండితీ
స్వాంత మెరుంగ జాలు కవి చంద్రుడ వౌట గదోయి, నా కవి
త్వాంతము మెచ్చ గల్గితివి; ధన్యుడ నైతి; కవీంద్ర మిత్రమా!

అనుచు, కృతజ్ఞత౯ నెరపు నంతన పాలకి వచ్చె పెద్దనన్
గొని పుర మేగ; ఆపయిన, గోవిదు డైన నృపాలచంద్రు ప్రా
ర్థన నతడెక్కె; భూమిపతి తాన స్వయమ్ముగ బట్టె యెత్తె వా

సత్కవిత్వం బున్న సర్వం సహా రాజ్య
మెందుల కంచు వచించు వారు
పార్థివుడే వచ్చి పల్లకి బయి కెత్తె
ఇత డెంత వాడో అం చెంచు వారు
కవులు లేరే వీని కన్న బెద్దలు పెట్టి
పుట్టె నితం డంచు బొదుగు వారు
ధాత్రీవరుండె పాదాన పెండెర ముంచె
కవిభాగ్య మని వచ్చి కనెడి వారు

తరలి మంగళ వాద్యముల్ నెరపు వారు
అనుసృతిఁ వచ్చు రాజు లోనైన వారు
బలసి చెలరేగ; కవిగారి వాహనమ్ము
తరలె మెల్లగ; జయజయ ధ్వనుల మధ్యం

నగరపు రాజ వీధుల ఘనం బొలయాన్ విహరించి; పిమ్మటఁ
ముగిడి, సభాతలమ్ము గరిమన్ గయిసేసిరి వార; లావయిన్
మిగిలిన భక్తిఁ, బెద్దన కమేయపు గానుక లిచ్చి గౌరవం
బుగ బచరించె రాజు; కొలువున్ ముగిసెఁ; గరతాళ నాదులన్.

విక్రమశ్రీ

అధిపు, డలవోక దర్బారు నందు మంత్రి
ప్రముఖు వీక్షించి: బీజపురాధి నేత
ఏమి ప్రత్యుత్తరించెఁ? బూటకించి చెప్పు;
మనిన, అర్పించె గమ్మ; మా టాడ, కతఁడు.

అవుడా కమ్మ ధరాధిపుండు కని కోపాటోప విస్ఫూర్తి ని
ద్దవు గన్నుం గవ ఎఱ్ఱబార, రదన ధ్వానమ్ము గావించుచున్.
త్రప లేకుండఁగ, సర్వముం దెలిసి ఆ రాజేంద్రు డీభంగి దా
నప లాపమ్ములు వ్రాసెఁ; గంటిరె? అటం చాడెన్; సభాభీలతన్

సేవకవృత్తి మాకడ వసించెడు సైదను వాఁడొకండు, ప
ర్గావులు దొంగిలించె బహుళంబుగ నల్వది వేలు; నేఁడు మీ
తావున దాఁగె; స్నేహము వృథఁ బొనరింపక, మాకు వాని బృ
థ్వీవర! ఒప్పగింపు; మని తెల్పుచు, లేఖను వ్రాసి పుచ్చినఁ.

ఎఱిఁగి, యెఱుంగనట్లు నటియించి తెలుంగు నృపాలు ద్రోహి నె
బ్బరికము లేక దగ్గరకు బిల్చి సమాశ్రయమిచ్చె; అట్టి వా
డరియగుఁ గాని, మిత్రుఁ డెటులౌ? నిక, మీరు రణ ప్రయత్న సం
చరణము నందె ఉండుడు; ప్రశస్త చమూపతులార! అందఱుఁ.

చిరత విరోధమున్ గురించి చివ్వకు బూనె మహీంద్రు, డంచు మీ
రురక తలంతు రేమొ; అల ఉత్తమ దుర్గము రాయచూరు లో
బరచు కొనంగ, నేటి ఉపపత్తి సమంజస మైన; దాత డీ
[illegible]

రాయచూ ర్దుర్గ మాంధ్ర సామ్రాజ్య మందు
దనర వలె; అది, పిన్న ముత్తాత గారి
మరణ శాసన; మిదియు, అక్కరణ మునకు
దగిన సమయమ్ము; లెం డింక, తడయ వలదు.

ఇన్నిటి కంటె ముఖ్య మగు హేతువు వేరొక డున్న; దింతకున్
ము న్నిట నున్న ఆ ఉదయ భూధర దుర్గము వారు, నేడు దా
కొన్న ప్రదేశ మాపుర; మకుంఠిత దీక్షను వార లందు, ఎ
న్నె న్నియొ పన్ను చుండి; రెటు లేని, మముం దలమాటు చేయగన్.

ఏది యెరుంగ నట్టు లగుపింతురు బైటకు; జూడ బోవ, ఈ
మాదిరి గానిపింతురు క్షమాపతు; లిట్టులె యుండు రాజకీ
యాదుల అంత రార్థ; మిపు డయ్యెడ మాటుగ నున్న రామరా
యాదులు చెప్పియున్న విషయం బిది; త్రోయగ రాని; దెమ్మెయిన్.

ఎంతటి దాగురింతయొ గ్రహించితిరా! ఇప్పుడైన, మీర? లిం
కం తియు కాక, మా మనుజు లందర నాకిపు డొప్పగింపు మం
చంతగ జెప్పి నాడు మన మంపిన దూతను రాజసింహు, వా
రిం తయు లక్ష్య పెట్టక, కదించి అడంచిరి; బందిగమ్మునన్.

ఇక, యిపు డేచి ఆజి ప్రకటింపగ దగ్గదొ కాదొ, మీరలే
ఒక టయి నిశ్చయింపు; డిపు డూరట చెందిన, ముందు ముందుద
ప్పక మన పైన ఈ దురము వారె వెలార్చెద; రప్పు డంతయున్

గొలువు సమస్త మా తరిని గోల్కు మసంగి తదీయ సమ్మతిక్
వెలువడ జేయు, ఆంధ్ర పృథివీ పతి రచ్చ ముగించె; అంత, బె
ద్దలు వినిపించి నట్టి ఫలదాయకమా ఒక నాడు; దైవ పూ
జలు అభిషేకముల్ నతులు జల్పి సమి ద్గమ నాభి లాషియై.

పడవాండ్రలో బెద్దవాడైన కామనా
యకునకు గొంత సైన్యం బొసంగి
అతనికి వెనువెంట త్ర్యంబక దా సను
వానికి ఒ క్కింత బలగ మిచ్చి
అతని వెనుక తిమ్మప్ప నాయకు డను
సేనానికిన్ గొంత సేన బనిచి
అతనికిఁ దరువాత అలరు నాదెప్ప నా
యకునకు ఒ క్కింత అంగ ముంచి

అంత, గొండమరెడ్డికి గొంత; పిదప,
నగర పాలుడు గోవిందునకు ఒకింత;
ఆవెనుక, మామ శ్యామరాయులకు గొంత;
బలము సమకూర్చి ఆంధ్ర భూపాల మౌళి.

పదపడి, ఇంకను బలములు
పదిలమ్ముగ బంచి సైన్యపతులకు ఇడి ఆ
పిదప, శరీరపు రక్షణ

తాన్య, రారాజు సర్వ సేనానియు నయి
ఆంధ్ర ఖడ్గ ధారలో —
మహాంధ్ర పౌరుషమ్ము మెరయ;
విక్రమించి రాయచూరి
విపుల యుద్ధ రంగ మందు;

అరుల బీల్చి పిప్పి చేసి
అలరి విజయ లక్ష్మి జెంది
ఆంధ్ర దేశ కీర్తి నిలుప రా!
సహోదరా! నడువర!

కటక పురిని గాల్చి
ఓఢ్ర కాంతు వశుని జేయు నప్డు;
కొండవీటి రిపుల దునిమి
కొరలి విజయ మందు వేళ;
దాక్షిణాత్య పతుల వెంట
తరిమి తరిమి గెలుచు నాడు;

కదన భూమి బెగ్గ డిల్లి
కంప మొంద జూపి నట్టి;
ఆత్మ దేశ భక్తి జూప రా!
సహోదరా! నడువర!

అని, సమి గ్గీతముం బాడు చశ్వ మెక్కి–
దళము లన్నియు దన వెంట దరలి నడువ
వెడలె రాచూరి వైపున క; డరి అలరి.

దారి పొడుగున రోదసీ ధామ మెల్ల
విరిగి పడు నట్టు లల రణ భేరి మ్రోగు
చుండ, జని చని మల్లయ్య బండ వద్ద
విడిసె సేనల తోడ; బృధ్వీశమౌళి.

రాయ చూరున కనతి దూరస్థ మైన
గ్రామ మది; అంత, నచట రారాజు దైవ
పూజ నాదిక మంతయు బూర్తి చేసి
కొన, బురోహితు డరు దెంచె; ఘను డొకండు.

వచ్చి రారాజు జూచి; దేవా! అరాతి
నెదిరి పోరాడుటకు ఇది యెంతో మంచి
సమయ మని యెగ; సకలాంధ్ర సార్వభౌము
డ, డరి ఆజ్ఞలు కోట ముట్టడికి అనిపె.

అనిపిన ఆజ్ఞలన్ శిరములందు గ్రహించి సమస్త భార తా
వని బలవంతమైన, అల ప్రాకట దుర్గము, రాయ చూరి కో
టను, వడి ముట్టడించెను పటాలము; లంతట, బెద్ద పోరు రే
[illegible] రణ భీకర [illegible] నాదముల్.

దశలక్షా పటుసైన్యముం గొని మహాంధ్ర క్ష్మాతలేంద్రుండు, నీ
దశ మందుం గల రాయచూ ర్నగర సర్వస్వమ్ము బంధించె; దు
ర్దశ పా లైరి తురుష్క సైనికులు; ధైర్యంబెల్ల గోల్పోయి, రో
శశి రేఖా ధ్వజ పాల కాగ్రణి! చమూ సంఘాధి పాగ్రేసరుల్,

అనుచు అగచాట్లు దెల్పు వీక్షణాల, మిపుల
వెలవెలం బారు మోముల, బిక్కు బిక్కు
మనెడు గుండెల, తడబడు నట్టి నుడుల
విన్నవించిరి చారులు; విభున, కపుడు.

విని, ఆ బీజపు రావనీ పతి మనో వీథిన్ బ్రసంగించి; ర
చ్చను గల్పించి; ప్రభుత్వ ముఖ్యులను బ్రస్తావించి; వె న్వెంటనే
తన సైన్యంబుల నెల్ల గూర్చుకొని; ఆంధ్ర క్ష్మా పతిన్ ఢాక వ
చ్చెను, కృష్ణోత్తర తీర భూమికి; మహాసి త్వి ణ్ణినా దార్భటిన్.

వచ్చిన వాని హృద్గమన పద్ధతి చూడ దలంచి, ఆంధ్ర రా
జచ్చటనే రహించె; అత డా కిటుకున్ గ్రహియింప లేక, నా
వచ్చిన వార్త ఆంధ్ర నర పాలునకున్ విశదంబె! ఐన, దా
నిచ్చటి కేల నన్ను ఎదిరింపగరా; డని, కొల్వునం దనన్.

బల పరాక్రమ వంతుడ వైన నీకు
జడిసి రాలేక అచటనే అడగి యుండె
ఆత, డని కొంద రనిరి; కా దనచు వెంట

అమిత శ్రీ గల రాజరాజతడు; నిన్నాసంతయున్ లెక్క సే
యమియే హేతువు రాకపోవుటకు, రాజా! అంతియే కాని, నీ
క్రమ సంపత్తికి జంకి; డట్టనుట, మూర్ఖత్వంబ; నిర్నిద్ర వి
క్రమమున్ గల్గిన రాజులే, అతని శౌర్యాక్రాంతులై; రెందరో.

అని వచియింపగా, విని; నిజాత్మ నొ కించుక పర్యటించి; కృ
ష్ణను, సచమూ గణుండయి ప్రశాంతముగా దరియించి; కృష్ణా
యని వసతి ప్రదేశమున కా, వల దొమ్మిది మైళ్ళ దూర మం
దున, విడిసెన్; ద్రిలింగజన ఘూర్ణ్వహుడంతట, ఆయుధంతమున్.

విని, యొక కొంత సేన తన వెంబడి రా; నరి సద్దగింపగన్.
మునుకొని, యేగి యేగి రిపుభూపతు సీమకు, మూడు మైళ్ల ద
వ్వున, ఒక వాసయోగ్యముగు భూమి ముకా మొనరించె; నింటిపై
కెనసి రటించు సాధ్వస ప్రవృత్త నవి ఘ్నస వాద్య ఘోషలన్.

శుభ దివ సాది నంత, రణ శూరత మోహముల దాండవింపగా,
ఉభయ బలంబులున్ గదిసె సుద్ధతి; బిమ్మట, యుద్ధ భీకరో
ద్రభసత హద్దు మీరె; వసు ధాంబరముల్ సక లాని ఘోషణా
ప్రిభల సపూర్వ రమ్యత వెలార్చె గనం గల ధైర్యశాలికిన్.

అట, జయాపజయంబుల సరయు గలుగు
వాడు, భగవంతుడే; కాని, తే డొకండు
అన్యు; డా విధి పోలత మతిశయింప;
గొంతవడి, కాంధ్ర సేనల యుంతి థనమున.

అరుల ఫిరంగి దెబ్బల మహాచలనం బుదయింప; అందు, గొం
దరు పరతెంచ సాగి; రది, ధాత్రిపు డారసి వ్రేలి నున్న ఉం
గరమును దీసి వెంటనె ఒకానొక రౌతున కిచ్చి: నీవు నా
మరణమె సంభవించిన, అమాంతముగా జని రాణి వాసమున్.

చొచ్చి నా చావు గురుతుగా జూపి దీని;
సంప్ర దాయాను గుణముగ, సహ గమనము
చేయ వలసినదని చెప్ప వోయి, నాదు
మాటలుగ, రాణులకు; మరు మాట లనక.

ఉరవడి నిట్లు పల్కి ప్రధనోర్వి జలించెడు సేన గాంచుచుం
వరుసగ మూడు రాష్ట్రముల పార్థివు డౌ అల ఓఢ్ర రాజుతో
జరిపిన ఆజి, నున్న అల సత్వ పరాక్రమ శక్తు లిప్పు డే
దరి కరిగెనో? దెనుంగు ప్రధ దగ్గ మొనర్తురె? తెన్గు పుత్రకుల్.

శైలోదార బలాఢ్యు నాంధ్ర ధరణీశ గ్రామణిన్, యుద్ధమం
దోడింపం దగి దేశ దేశముల ఎంతో కీర్తి గైకొంటి: నం
చేడిల్షా గరివించి ఉబ్బు దివసం బేతెంచెనా, ఏమి? క
ష్టా! లా వెల్ల నశించెనా? అయిన, గారా? మీర,లాంధ్ర ప్రజల్.

ధైర్య మెల్ల గోలుపుచ్చి
తల్లడిల్లి తొలగు వారు
రాజు గారి ద్రోహు లౌదు;

నీతి జాతి లేని వార
లనేకు లుండి ఉంట కంటె,
నికర మైన దేశ భక్తి
నగడు శూరు డొకడ చాలు;

ఎట్టి యుద్ధ మందునైన
ఇట్టె విజయ మంద వచ్చు;

జుట్టి బట్టి ఈడ్చి తన్ని
కొట్టి నెట్టి నరకి రండు,
అజ్ఞ బారు పిరికిపంద
లందరిన్ దయాళ్ దొలంగి;
వెనుక ముందు లాడ వలదు
వెడలి రండు; సేన లార!

అని, తన చుట్టు నున్న బల మంతకును ఆజ్ఞ నొసంగి; తాను, చక్కని తురగమ్ము నెక్కి; ఒడిసెంబగు శూరత నాజి మధ్యకుం జని; .బ్రిధ నోద్విహారములు సల్పుచు నుండగ; వెన్నుజూపి పారు, నల బలంబు లన్నియు అరుంతుద శౌర్యము మున్మరింపగన్.

అదుగో, గండర గండడౌ మన మహీశాగ్రేసరుం; డిప్పుడు జ్వాలుడై పోరున జొచ్చి తాన కదన వ్యాపారతన్ బేర్చి శత్రులి బోకార్చుచు నుండె; రండిక, సమిద్రోషమ్ము తీవ్రింప అయ్యోధకుల్ బోదము; రాజరాజునకు ఎంతే స్వామ్యమందింపగన్.

మరియు, నిటువంటి ఛండాల మరణ మునకు
గురి యగుట కంటె, అని రిపు కోటి నడచి
వీర మృతి నందినన్ మేలు; పిదప, నాజి
బ్రభువు బాయుట; తీరని పాతకమ్ము.

ఈ విధి, వానిలో నవి గతించిన దానికి నొచ్చుకొంచు భూ
మీవరు జేరి పోరిత మమేయముగా నొనరించి శాత్రవ
శ్రీ వణకన్ రిపుప్రజ మసిం బొనరించి జయమ్ము తెచ్చి ఆ
త్మావని కిచ్చె; ఆంధ్ర వసు ధా పతి హర్షము మేర మీరగన్.

వడిలుఖాను డంత, బొనరించుట కేమియు లేక; నాడు తా
నోడిన దానికిన్ గడు మనో వివశత్వము నొంది కుందుచున్
బోడిమి మాలి తత్ప్రధన భూమి బలాయితు డయ్యె, సర్వమున్
వీడిచి; దిక్కు లేక, బహు వీరులు మున్నగు వార లంతటన్.

హాసగిరి కృష్ణరాయలకు బూర్తిగ బంధితులై; అమూల్య వ
స్తు సముద యంబునున్ దొరికె దోరముగా; నటులయ్యె,సత్ప్రథా
భ్యసనుడు గాన, స్త్రీల బసి పాపల బూర్తిగ వీటిబుచ్చి మం
చి సరసు డాంధ్రరా జని పచేళిమ కీర్తి గడించె; ఉర్వరన్.

కలిగిన ఆ మహా విజయ గర్వ ప్రహర్షములన్, దెలుంగు సే
నలు తునుమాడ ఆయుధ గణంబులు లేమి, శరీర రక్షణన్
జలుపు కొనంగ జారు ప్రతి సైన్యములన్ బరిమార్చు చుండ; రా
జులు కని: తప్పు తప్పు వల; దంచు, రయంబున ఆజ్ఞ లంపినన్.

అవనిప! శత్రు శేషము రవంతయు నుంచగ రా దటంచు, సై
న్యవిభులు వచ్చి వేడ; వసుధాధిపు చెంగట నున్న వార లం
దవ రెది చేసినన్ నృపుని దే యగు నయ్యది తప్పొ ఒప్పొ; నా
ప్రవిమల కీర్తి కా పని అపథ్యము; కావున, మాను డింతటన్.

అంతియె కాక, కదనంబునందు మనకు
ఎవడు శాత్రవుడో యూతి డేడిలుపతి
పరచియే యుండె; ఇక, పరిసంధి ఎవరు?
వీర లన్ననో, పాల్యు; లే విభుని కైన.

అని, ఋజు మార్గ వర్తియు,మహా కరుణా హృదయుండు నైన, అ
య్యనిమిష రాజ తుల్యుడు మహాంధ్ర నృపాలుడు నొక్కి చెప్పినన్
విని, అల సైన్య పాలకులు వీరిడి సేతలు మాని యేగి; రా
వెనుక, ద్విష త్పటీయ గృహ విశ్వమునన్ విహరించి పిమ్మటన్.

పొంపిరి వోయి యుద్ధమున బోయిన వీరులకున్ శిఖి క్రియల్
పెంపెస లార జల్పి నిరు పేదలకుం గడు దాన ధర్మముల్
తెంపరిదై పొనర్చి మొయిదీన బ్రహర్షపు చిహ్నముల్ పురా
ణింప, ససైన్యుడై మరలె; ఇంతకు ముందటి వాస సీమకున్.

భామినీరాజ్య పాలక పంచకమున
గడు బలోద్రేకు డేడిలుఖాను; డతడు
పోర జితు డయి వీగె; రాచూరె ఇంక

ఘనుపటి కోట ముట్టడి, అమోఘముగా ఉరణించి దట్టమై
పెనుపు వహించె; ఆజియును, పెద్దదియై పొలసాదె; అంతలో
ఘనమతి పోర్చుగీసు మహికాంతుని దూత ఒకండు, రాజకీ
యు నిపుణు, డేగుదెంచి వసుధాధిపునిన్ గలిసెన్; ససైన్యుడై.

పరమ సమర్థుడౌ అతని బాసట, బోరిత మంత కంటెనున్
విరివిగ సాగె; శత్రులును బేర్చిన యుద్ధతి నిల్వరించి, రం
దరు నొకమై; మహోగ్రతను, దాల్చె సమీక మొకింత సేపు; భీ
కర రణ యంత్ర శబ్దములు క్రిమ్మకొనెన్; వియదుర్వరాములన్.

పదపడి, రాయచూర్నగర పాలుడు పోరిత మాడు చుండగా
జదిసి ధరన్ బడెన్; బొలిచె సైన్యము నందున దొట్రుపాటు; అ
య్యాది కని తత్పురీ ప్రముఖు లందరు, శ్వేత పతాక లెత్తి భూ
పు దరియ వచ్చు చుండ; అది భూపతి కాంచి దయార్ద్రచిత్తుడై

అనుపదమె, ఆజ్ఞ లంపించి ఆల మాపి
తిమ్మరుసు మంత్రివరు నామతించి; హృదయ
సదన మందలి కరుణా రసమ్ము చిమ్మ
అవయవమ్ముల నంతట నలము కొనగ.

ఎదురుగ నేగి దిక్కు చెడి ఎంతయు గుంది కృశించి ప్రాణ సం
పద కభయమ్ము గోర మనవద్దకు వచ్చెదు ఆ మహా ప్రజన్
గదిసి సమాద్భుతిం జలిపి క్రన్నన ద్రోహ్ని వి ర మ్ము లంచు; వె

౫౮: భయమ్ము నొందకు డొకింతయు; మీరసయి చక్రవర్తి ఎం
తో గరు ణార్ద్ర చిత్తుడయి ఉండెను పరిస్ఫుత; నంచు, వారలన్
బాగుగ నూరడించి జనపాలుని సద్దకు దోడి తెచ్చె, ను
శ్రీ గల తిమ్మరా ట్సచివ శేఖరు; డొప్పిన గౌరవంబునన్.

వచ్చిన వార లందరు, నృపాలుని ముంగట, భక్తి నమ్రతల్
విచ్చగ, దండముల్ సలిపి, పెల్లిదమై, కను దోయి నుష్ణ బా
ష్పచ్ఛయబిందువుల్ తొలుక;ఉత్సవనాయక! కావు;మెంతయున్
నొచ్చిన కాందిశీకుల- ననూన దయానతి; నంచు, వేడినన్.

ఉరక, అధైర్య మూని వెతనొందకు; డాత్మ భయాన కోద్ధతిన్.
దెరలుప జేయు; డంతయు, గతించిన; దింక, భయమ్ము లేదు; ని
బ్బరముగ ఏగుదెంచుడు; శుభం బగు; మీకును, రేప వత్తు మం
దరము పురంబులోని; కని, ధాత్రిపు డాదృతి బల్కె; బిమ్మటన్.

పరిమితి లేని హర్షపు ప్రభల్ కను చూపుల లాస్య మాడ, ద
త్పుర జను లందరున్ దిరిగి పోయిరి; పోయి: మహాంధ్ర ధారుణీ
శ్వరునకు స్వాగతం బను సువర్ణపు టక్షర భాసి పత్రముల్
పుర ముఖ మార్గ శీర్షముల బొల్పుగ ఉంచిరి; ఉంచి, పేర్మిమై.

లలిత సుమాల మాలలు కురంగటి మంగళ వాద్య ఘోషలన్
కలిసి పరీమళమ్ము పలు కైవుల నల్గడ నింపు చుండ; భూ
తలపుని రాకకై హృదయ ధామము లం దసియాడు నెమ్మి, ను

ఉదయమున లేచి; కాల్యంబు లోలి దీర్చి;
సాంధ్య వందన మాదిగా, జనెడు నిత్య
కర్మ లన్నియు, నోపిక గడపి; వెంట,
సైన్య పాలురు పలువురు సాగి నడువ.

తరలి పురమ్ము జొచ్చిన; బ్రధ్గిత సర్వమనో విచారు లై
కర మనురక్తి రాజున కఖండపు స్వాగత మిచ్చి, రా పురీ
వరజను; లంతటన్, బ్రభువు వారల యందు బ్రసన్న చిత్తుడై
పురి గల పెద్దలం బిలిచి పొల్పు వెలార్చు తెలుంగు పల్కులన్.

మునుపటి యట్ల, మీరు పరిపూర్ణ మనఃస్థిమితంబు నొంది ఉం
డిన, ఇట ఉండవచ్చు బురడింపుచు, 'దోహద ముండునేని; లే
దనిన, సమస్తముం గొనుచు, ఆత్మల కింపగునట్టి వేరు తా
వున కెట కేని బోవు నెడ, బోవగ వచ్చు; హృదిష్టపద్ధతిన్.

అని నిగదింపగా, నగర మందలి ఆ మహనీయు లందరున్
తెనుగు మహీంద్ర శేఖరు నుదీర్ణ మనస్సున కుల్లసిల్లి; ఓ
అనితర రాజతుల్య! ప్రజ నాదట జూచెడు నిన్ను వంటి, భూ
వుని పరిపాలనన్ విడిచి పో జనునే? మతి గల్గు వారికిన్.

అని, నయగారమున్, వినయ, మాదట, పేరిమి, బత్తి, నమ్మకం
బును, ఒకమారుగా బయలువోవు వచస్సులు వెల్వరింపగా
జనపతి సంతసించి; తన సైన్యము నం దొక కొంత భాగ మా
పునతర దుర రక్షణకు గా నట నుంచి; అనంతరంబునన్.

తరచుగ, నీతి లేని వసుధాధిపు సైన్యములన్ జనించు అ
ల్లరులు, స్వకీయ సైనిక కులంబులలో దలయెత్తకుండ, ఉ
త్తరువు లొనర్చె; అప్పటికి, తప్పి యె వనియు గానిపించినన్
దిరిగి రహింప కుండ, అతి తీక్ష్ణముగా బొనరించె; శిక్షలన్.

ప్రధన వశమున గలిగిన పట్టణంపు
ప్రబల నష్టంబు లన్నియు బాగు పరచి;
నగర పాలనకున్ దగు నట్టి పనులు
మలసి జరిపించె; ఆంధ్ర సామ్రాట్టు నాడు.

పెక్కువ లెక్కసేయ దగు బీజ పురీ పతి పాటు గాంచి; ఆ
తక్కటి మహ్మదీయ వసు ధాధిపు లందరు: నాటి ఆంధ్ర భూ
భుక్కు, స్వపాలితంబు లగుభూములుగూడ జయించునేమొ, అం
చెక్కుడు భీతి నొంది; తమ కేమియు హాని ఘటింప కుండగన్.

తమరు, బీజపు రాధీశ్వరుని వద్దనుండి కైకొనిన ఆస్తి
గ్రమ్మర, అతని కిప్పించి దయ జూప, ప్రార్థితులం.
ఇక, జిగీష విడిచి ఇందనుక జయించిన రాజ్యములతో
దనివొంది యుందురని; విశ్వాసము. అట్లొనర్తు రేని,
తమ వాల్లభ్యమున; కెల్ల కాలము, భృత్యులమై
యుందుము. కాదేని, ఏడిల్ షాతో ఏకీభవించి మే మం

ఇట్లు, లేఖలు బాగుగ ఎంచి వ్రాసి
రాయబారుల కిచ్చి రారాజు కడకు
బనిచి; రంతట, వారును బయలు దేరి
వచ్చి; రాంధ్రావనీంద్రుని వసతి కప్పుడు.

వచ్చి, తెలుంగు నాయకుని వైభవముఁ బలమున్ బరాక్రమం
బచ్చుపడంగ జూచి, హృదయంబుల నచ్చెరువొంది, వారు; వా
రిచ్చిన లేఖలఁ నృపున కిచ్చిరి; ఇచ్చిన, చక్రవర్తియున్
విచ్చి సమీక్ష సేసి వెను వెంటనె, ఏచిన వాగ్గభీరతఁ.

ప్రస్తుతము, తా మెల్లరు మాకు హితోపదేష్టలైనం
దుకు; వందనములు. బీజపురీపతి పట్ల బాలిచిన మా
ప్రవర్తనకు; ఆత డెంతయు, అర్హుడు. అతని నోడించి
పరిగ్రహించిన తద్ద్రవ్యమును; మగుడ, ఆతనికి బ్రసా
దించుటకు గారణ మగపడదు. నిర్హేతుక కృత్యము
లొనర్చుట; ఆంధ్ర సార్వభౌములకు, అనిష్టము.
తాము, బీజపురీపతితో గలిసి; క్షమించి; మా సెలవు
నకు తా నవసర ముండదు. తాలిమి గలిగి, సెలవొసం
గిన; మేమే, మీ సన్నిధికి రా నున్నాము.

అనుచు, జవాబు లేఖలు తయా రొనరించి ఒసంగి వారలఁ
బనిచె ఉపాయనంబు లిడి; వారును, రేని మహాశయమ్ము నె
మ్మనముల నెంచుచుం జనిరి; త్వమ్మవరు డంతట, రాజధానికిన్
[illegible]

చని, యొనరించె ఎంతయు ప్రశస్త భక్తి దలిర్ప దేవ పూ
జనములు; ఉత్సవంబులును; ప్రశస్తములౌ బహుమాన సంతతిన్
దనియగ జేసె; బాలలును, దాస్య గణమ్మును బయ్యాప్తి ప్రత్యుత్తై
ఘనముగ విందులన్ జరిపె గ్రామిణి బంధువు; లా మహా పురిన్

అంత, నూతన నిర్మితంబైన నాగ
లాపురంబున కేగి; రారాజు, సౌఖ్య
ముగ దినంబులు అయ్యెడ, బుచ్చు చుండ;
వచ్చె ఒక దూత, వడిలు నగ్రసముండై.

వచ్చిన రాయబారికి, నృపాలుడు వేలగ ముందు దర్శనం
బిచ్చెను కొన్ని రోజులు గతించిన పిమ్మట; ఈత డెందుకై
వచ్చెనొ యంచు లోన పలు ప్రశ్నల నెంచుచు, ఎంచి: ఇంక నీ
వచ్చిన కార్యముల్ దెలుప వచ్చు, నటంచు బనంగ; అనతిన్.

అపయి, రాయబారి వసు ధాధిపు జూచుచు: రాజరాజ! మా
భూపతి, ఆజి మీరు కొని పోయిన, ఆత్మ ధనంబులన్; దయన్
జూపి యొసంగి కావు మనుచున్ మిము వేడగ, నన్నుబంపె; దా
మీ పని కియ్యకొన్న, అతడెప్పుడు మీకు; విధేయుడై చనున్.

తాతల నాటి నుండియు, అతండు సుమిత్రుడు మీకు; అట్టి భూ
నేతను, మీర లిట్లు రవణించి రిపుం బలె నెంచి నేడు సం
ఘాతము లిచ్చి పుచ్చుటకు గన్పడ, దాత్మ ఎటుల్ దలంచినన్

జరిగిన దేదియో, జరిగె; జా గొనరింపక, ఇంక, అస్మహీ
శ్వరుని అనుగ్ర హింపగదె; భక్తుడు వీ కత డెంతయున్ నిరం
తర; మటు పోషణించి జనతా స్తుతులందులదూగు; మీ వసుం
ధర గల రాజ లోకమున, దద్దయు మేటివి నీవు; భూపతీ!

అని విశదీకరింపగ, మహాంధ్ర మహీపతి, ఆలకించి: ఆ
తని కపటమ్ము ఆతని గతార్థ నొసర్చెన; దంతె కాని, మే
మొనరిచి నట్టి దేదియును, ఉండదు నా; డయినన్, క్షమింతుమీ
వనిన విధాన; కావు మని ఆతడ వచ్చి పదంబు లానినన్.

అన, నది ఏడ గావలయు ఆనతి ఇం డని రాయబారి కో
రిన, ముదిగల్లు వద్ద నని రేడు వచించె; అతండు, మంచి దం
చ న, బయనంబు గట్టె వసుధాధిపు డయ్యెడ; కంత, బీజపూ
ర్జనపతి రామికిన్, హృదయ సౌధములన్ విహరించి ఉగ్రుడై.

క్ష్మాలోకంబున, సాటిలేని దశ లక్షా సైన్య సంప త్ప్రభా
లోలుం డైన మహాంధ్ర నాయకుని; ఆలోకింపగా శక్యమే
ఆలంబందున ఏరికైన? ధరణీంద్రా! అట్టి సన్నే, వలన్
గీలింపన్ దొరకొంటి; వెంతటిదగా! కీ డెంచి మే లెంచవో.

అని, త దావాస నగరికి అతని వెతకి
బంధితుం జేసి ఆత్మ నివాసమునకు
బట్టుకొని రా బలంబుల బంపె; నవియు,

ఇదివరకే, తెలుంగు ధరణీశ్వరు ఘాటిని మెచ్చు జూచుటన్
మది భయ మంది ఆ దొర అమాంతముగా అటనుండి పారిపో
యె; ద దితివృత్త మారసి మహీశ్వరు సైన్యము, లందు ఆతనిఁ
వెదకియు, గానమిన్ నరిసె బీజపురిన్; జెల రేగి అంతటఁ.

కొనకొని సైన్య మట్లు పురి గూల్చి గమించిన జాడగాంచి, ఆ
మనుజ విభుండు వచ్చె దన మన్కికి గ్రమ్మరి; వచ్చి అంతయుం
గని మొద సంగలార్చెను: ప్రగాఢ పరాక్రము డాంధ్ర రాజుతో
అనవసరమ్ముగా జగడ మందితి; నంచు, అనేక భంగులఁ.

అంత, శ్రీకృష్ణ దేవరాయలు ససైన్య
ముగ ప్రవేశించె ఆత్మీయ నగరి; గదన
ములును, ముగిసెను; ప్రాసె, ఆముక్త మాల్య
దను; గమించెను రోజు; లా న నిడి మొలమి.

చంచలశ్రీ

పరుల జయించితిన్; తెలుగు బాస ప్రధానము గాఁగ, భారతో
ర్వర గల, దక్షిణా పథ నృపత్వ రమా విభవంబు నంతయుం
విరియని బంటు నై, అనుభ వించితి; వృద్ధుడ నైతి నే; డికన్
జరిగిన రోజు లందు బలె, సాగదు డెందము; లోక వాంఛలన్.

అని, ఒక నాఁడు రాజు హృదయమ్మున బర్యటనంబొనర్చి పు
త్రునకు ప్రభుత్వ మిచ్చి ముదితుం డయి పూర్తిగ విశ్రమించె; ఆ
వెనుక, నవీన రాజు పృథివీశుల మేలుచు నుండ ఒక్క రో
జున అది యేమొ! రోగ పరి శోధితు డై పొలిసెం; విధిక్రియన్

సత్యమో, కాదో, "తిమ్మ నామాత్యు కొడుకు
విస మొసంగెను, నూత్న పృథ్వీశ మౌళి;
కి" ను ప్రచారమ్ము సర్వత్ర సలము కొనుచు,
వచ్చె, మెల్లగ; ముసలి భూపాలు కడకు.

అది సత్యం బని నమ్మి, ఒక్కయెడ
పుత్రా త్యంత శోకా కుల
వ్యధ, వే రొక్కట మంత్రి శేఖర
సుతా త్యాచార కోపమ్ము, నె
మ్మది సాంతంబుగ వేఁల్చుచుండగ;
మహామాత్యున్ దదాస్థానముం
గదియన్ రా, గబురంపె సాత్మజునిగన్;
క్ష్మాపాలు డత్యుగ్రుడై.

నరపతియానతిఁ శిరమునందు వహించి సపుత్రుఁడై సభాం
తరమున వచ్చి నిల్చెను స్వతంత్రుఁ డతం; డటు నిల్చి సభ్యు లె
ల్లరు ప్రకటించు నాటి విరళ ప్రతి సత్తుల చిన్నవోయి, అం
దరు నిట నిట్టి వైఖరులు, దాల్చుటకున్ గతి మేమియుండునో!.

అని, పొలివోని పట్టుదల నాత్మ ననేక విధాల చింతలఁ
బెనగుచు నుండగా; నృపతివీరుఁడు, కన్నుల నెర్ర జేసి: నా
తనయుని, అప్పగించి విగతాసుని జేయుట, కేమి హేతువో
విన దమకించు చుంటిమి; వివేకివి నీవు, వచింపు; మంతయుఁ.

అని పగదించె; ఆనిగడ, మా తని యాత్మకు వజ్రపాతమై
కనబడె; అంత, గోలుకొని: క్ష్మావర! ఎన్నడు లేని ఈ ప్రవ
ర్తన, తమ యందు నేడు మసలఁ గతమేమియొ; కాని, చూడగా
అనితర సన్నిభం బయిన, అచ్చెరు వయ్యెడు నాకు; ఎంతయుఁ.

మతిగల వాడవై, భరతమాతకు బుట్టి, సమస్త శాస్త్ర సం
గతి దగు సత్కవీంద్రుడన్నుగా యశ మంది, అశేష రాజ్య బా
ధ్యతను వహించు నీవె, యిటు లాత్రము నొందిన; రాజరాజ! ఏ
మతియును లేని అన్యులగు క్ష్మావరు; లెట్లు చరింతురో కదా!

అని యీ కైపున, మంత్రిశేఖరు డుపన్యాసమ్ము గావింపగా;
జనపాలుం, డతి రోష చిత్తుఁ డయి: రాజద్రోహముం జేసి ఇం
కను, ఏమేమొ ఉపన్యసించెదవు, లోకంబుఁ విడంబింప; నీ
గుణ మీనాటికి స్పష్టమైనది; మహాక్రూరుండవీ; వెమ్మెయిన్.

అనిన, విని మంత్రిశేఖరు: డసలు, చెడుగు
కాల మరుదెంచి నప్పు డ; కారణముగ,
మంచి వారలు, క్రూరుల మాడ్కి గాని
పింతు, రెవ్వారి కైన; మహీతలేంద్ర!

పొరపడుచుంటి వీ విపుడు, భూవర! ఎవ్వారు చెప్పి పెట్టిరో
మరలని యట్టి ఈ చెడుగు మాటలు; మానవు వీని, ఎంత ము
మ్మరముగ నమ్మ బల్కినను; మచ్చరమే ఒక వేళ నాకు నిన్
గురిచి ర హించునేని, ఇల గూర్తునె నీకు? గ్రహింప, వక్కటా!

అనిన, సహింపశక్య మవనట్టి ప్రమాద మొనర్చి ఏమియున్
బొనరువ నట్టివాని వలె బొల్చుచు నీ దరి నిల్చి యున్న, నీ
తనయుని గూకలింపక; వితండ వివాదములం బొనర్పగా
మన సెటు లొప్పునో కద; అమాత్య కులాగ్రణి! నేడు నీకిటన్.

అన్న మ దీక్షణంబులు బయ ల్పడ బీకి స్వకీయ పుత్రు రా
జ్యోన్నతి నిల్పగా, దమకు ఉత్తరు విచ్చిన యప్పు; డీర లా
సన్నుతు పట్ల జూపిన, అసహ్య ప్రవర్తనయే వచించు, నీ
కన్న మరొక్క వంచకుడు కన్పడ డన్య; డటంచు, ధీవరా!

అపుడు, నీ వాతనికి ద్రోహి వైతి వట్లు;
ఇపుడు, నీ పుత్రు డయ్యె మా కిట్లు ద్రోహి;
ఇరువురును, ద్రోహులే యౌదు, రెంచి చూడ;

యువరాజొక్కఁడు, పోయినంతనె; నమస్తోర్వీ ప్రభుత్వమ్మునీ
కవునా? సర్వప్రతీపభీకరుఁడు, లేదా? కృష్ణరాజేంద్రుఁడీ
అవనిన్; జిన్నతనంబునుండియును, నిన్నత్యంత ప్రేమమ్మునన్
అవలోకించినదానికా, ఇది? మహాత్మా! మంత్రిలోకేశ్వరా!

ఈ విధి, వృద్ధరాజు నిగదించిన పల్కుల రోసమంది; ప
మ్మో వచియింప బోవు, జనకోత్తము గ్రక్కున అడ్డగించి; వై
ర్యావహ చిత్తుఁడై, అతని ఆత్మజుఁడయ్యెడ, రాజుగాంచి: ఓ
భూవర! చాలు నింక, గడు బుద్ధిగలాడవు దూరదృష్టియున్.

చెప్పెదు మాటలాత్మ బరిశీలనసేయక, సంభ్రమించి, ఎ
ల్లప్పుడు మీరు శ్రేయమున కాత్మ బయల్పడ పాటుపడ్డ, మా
అప్పను; ఇట్లు లీ ప్రభువులందరి ముంగట ఆడిపోసె దీ
విప్పుడు; ధర్మమా ఇది? మహీశ్వర! నీ యటువంటివానికిన్.

చిన్నతనంబునుండియు, అశేషవు ప్రేమ రసమ్ము చిప్పిలన్
గన్నకుమారుకంటె, అధికంబుగ జూచుచు; ఈ యనంత రా
జ్యోన్నతి కంతకున్, నిను బ్రభూత్తము జేసిన ఈ మహామహున్
మన్ననదక్క, నల్గురి సమక్షమునందిటు చూడ, బాడియే?

వెనుక, త్వదీయ సోదరుని భీతులనుండి తొలంగజేసి ని
న్నెనరగ మంచివాడ వని ఉర్వికి నేలిక జేసినందుకా?
జనకుడు ద్రోహియా యటు; నృపచంద్రమ! కాటికిగాళ్ళుజాపియున్
ఘనతర మైన పాప పరిభవమ్మునకున్ గమియించె దేలొకో!

అవలోకింపవు కాని, ఈ యవని నధ్యక్షించు ఉద్దేశమే
అవనీనాయక! అప్పు కున్న యెడ, దా నానాడె కై సేయు; ఈ
యువరాజున్ బొలివుచ్చ నేల? యిప్పు డీ వ్యూహింప లేకున్న, ఈ
నివహంబైన, గ్రహింపదా? ఇతని వాణీ శీల పూజ్యార్థముల్.

చిరుతతనంబునుండి, కడు జెల్మి దలిర్పగ జూచినందుకున్
సరిగ సమీక్షు సేసిన, విశాంపతి! మోసము నీకు మంత్రియే
జరిపెనొ; నీవె ఆతనికి జల్పితివో; ఇపు డీ మహాసభాం
తరులయినన్ గ్రహింపరె? ఎదర్ జెడి నీవు గ్రహింప కుండినర్.

అనిన, గుమారభూపతి తనంతగ దా దెగటారెనో; అమా
త్యుని తనయుం డితండె, నిగతుం బొనరించెనో; అంచు, దత్సభా
జనము తలంచు చుండగ, బ్రచండ రుషా కలితాంత రంగుడై
జనపతి, వారి చేతులకు సంకెలలం దగిలించె; దిగ్గనన్.

అది పరికించి, ఆ సభికు లందరు అచ్చెరు వొంది: మాటలన్
విదిత మొనర్ప రాని పదవీ విభవంబున; ఇంతదాక, అ
త్యధికముగా రహించిన ప్రధాని; దశాగతి ఎట్లు మారెనో
కద! యనుచున్, విలాకు పడగా;సచివాత్మజు డుగ్ర మూర్తియై

మనుజవరేణ్యా! ఈ దురవమానముతో, దని వొంద కుండ; ఇం
కను, మము జిక్కులన్ జొనుపగా గమకించెద; వట్టులైన, నీ
మనమున రేగియున్న అనుమాన మనోవ్యధ, ఒక్క నా పయిన్
గనుక; పితన్ త్యజించి ఎట కంపెద వో, నను బంపు; మీ క్రియన్.

అనిన, "అనుమాన మొక్క నీ యందు కాదు;
కలదు, నీ తండ్రి యందును; కనుక, మీర
లిరువురును శిక్షణీయు లెంతేని ఇప్పు"
డనుచు వాచించె, అతఁ డా సభాంత రమున.

ఎంత దారుణ మయ్యా! నీయంత వాని,
ఇట్లు యోజింప కుండ, శిక్షించె; దకట!
నవన వోన్మేషితమ్ము మనమ్ము నీది;
అట్టి దీనాదు పాషాణ మైన; దేమొ!

కన్నెత్తి చూడ శక్యము కాని యట్టి ఉ
త్కలరాజు జతు జేయ గలిగె నీకు
పూర్వాలం దేరికి పొంద జాలని రాయ
చూరి నిగ్రహ విధి జూపె నీకు
ఎల్లప్పుడుః విక్రమించెడు భామినీ
నృపతుల చేత మ్రొక్కించె నీకు
నీ యంత వాడు లేనేలేడు లోకాన
అను కీర్తి గలిగింప దనరె నీకు

ఇతడు; సామాన్యుడే? మంత్రి వృషభు; డట్టి
వాని, విశ్వాస ద్రోహివై ప్రభువరేణ్యా!
ఇట్టు లవమాన పరచి శిక్షించు చుంటి
విపుడు; లే ద్రోహి...! పాపము వెరపు నీకు.

అని, దళవాయి యైన సుతుఁ డా, త్మ గలంగి ఉపన్యసింపగా:
దనయ! అనంతమైన వసుధాతల మేలెడు చక్రవర్తి ఈ
ఘను; డదెకాక, సత్కవి; అఖండ విశారదు; డీత డింకనున్
దనరిన, రాజ్య మెల్ల బహుధా పురణించి, సుఖంబులందెనున్.

ఒక మనమట్లు, కీ నృపతి యుల్లము మార్పు సహించెనన్న;అం
దుకు, మన రోజు లిప్పుడుగతుల్ చెడియుంటయె కారణమ్ము; మె
ట్టుకు, గడు మంచివాఁ డీత; డెటుం బరికించిన, భారతార్థభూ
మికి ఎనలేని రాజపరమేష్ఠి; అనర్హుఁడు నింద, కర్భకా!

సేతు వింధ్యాద్రి పూర్వ పశ్చిమ సముద్ర
మధ్య గల రాజ్యమున కెల్ల మనుజ పతివి;
కాని, సామాన్యుడవె నీవు? కాల వశము
న, న్విరోధుల మైత్రి మీఁ నాఁడు; దేవ!

మీరును మేము స్నేహితుల మేయయినన్, గత మేమి లేక యే
వైరుల మైత్రి మిప్పుడు; నృపాల! విధిక్రియ; అంతెకాని, త
ప్పేరిది లేదు; శిశు విధియింపును, శీర్షమె త్రుంచెదో; భవ
ద్ధారుణి వీడి పొమ్మనెదో; దగ్ధ మొనర్చెదో; ఏమి చేసెదో.

అంచు, అమాత్యుఁ డన్న వచనార్థపు టంతర పాళులం, బిసా
ళించు దయా పరీమళ బహిః ప్రతిపత్తికి నై ననుఁ, గళా
సించి మనః ప్రవాహమున ఏమియు దాఁ బిసివోవకే; తలా
రించి పరిక్రమించుచు, మహీపతి జెలుప [illegible]

వారితో పాటు, పట్టణ పాలకుండు,
తిమ్మరుసు తమ్ముఁడునునై, ప్రతీతి గాంచి
యున్న గోవిందు: గుత్రలో నుండు ననుచు
అంపె; శ్రీకృష్ణ జన్మ సీమాంతమునకు.

అట్టు లొకకొంత కాలమ్ము అరిగె; నంత,
జైలు జీవిక భరియింప జాల, కతని
కొడుకు ఖైదును తప్పించుకొని దవీయ
మైన కొండొక సీమకు, అరిగె; పరచి.

అలసి అతండు, నచ్చట దయా రొనరించె ఒకింత సేన, రా
యల నెదిరింప; గాని, అది యంతయు, ముందుగ నేగ్రహించి: ఆ
ఖలు నెట్టులైన బట్టికొని క్రమ్మరి రమ్మని, కృష్ణదేవరా
యలు ఒక తెంపరిన్ బనిచె; ఆతడు, నాతని దెచ్చె; బిమ్మటన్.

తొల్లిటి కృత్యమే, ఋగుల దూష్యము; సహ్యము కాని; దంతతో
ఉల్లము తృప్తి పొందదొ; మహోర్విపతిన్ నను, నిల్వరింతువా?
కల్ల; కులాన, విప్రుడవు కావున, బ్రాణము దక్క గల్గె; ఈ
ప్రల్లద మన్ననో, విడువ రానిద; దండ్యుడ వౌదు; వెమ్మెయిన్.

అని, తనముందు నున్న సచివాత్మజు, రాజుచివాట్లు బెట్టుచుం
గనలుచు బంచె, జైలు నధికారికి: వీనివి; వీని తండ్రి; వం
త, నెడపకుండ వీని పినతండ్రివి; కన్నుల నూడ బీక, వెం
టనె నియమింపు మొక్కని; అటం, చటు పిమ్మట వగె;లోనికిన్.

అనువేలంబ, అతండు ఆతని దదీయంబైన కారాగృహం
బున కంపించి తలారి దోడుకొని ఆ భూమిం బ్రవేశించి భూ
పుని ఆజ్ఞ వినిపింప; అప్పటికె, పొల్పుం దక్కి- యున్నట్టి తి
మ్మన,విన్నంత నెకొయ్యబారె; గడుగర్వ్యాంబుల విధవ్యాకృతుల్

కోప మి దేలా;
ఇంకను, నాపై,
దాసుడ నై తిని; కావవ? దేవా!

ఉన్నత సామ్రా
జ్యంపు సుఖంబే,
నమ్మితి శాశ్వత మం చలనాడు;

పార్థివ సేవే
మోక్షద మంచూ,
మూర్ఖుడ నై మది నమ్మితి ఎంతో;

భోగము లందే
టప్పుడు నిన్నా,
కొల్వగ లేనయితిన్; జగదీశా!

తప్పులు ఒప్పుల్
గా, గొన లేవా?

ఈ జగ మంతా,
మిథ్యలే; బాబూ!
ఈ ఇహసౌఖ్యము, నశ్వరమే రా!

కొందరు మూఢులే,
మర్త్య సుఖంబే
శాశ్వత మంచు, జరింతురు కన్నుల్
మూసుక పోయే
లాగు; నదేమో!

ఈ వసుధాతల పాలన కంతా
హాయిగ భోగా
లందుచు నాడు,
పెద్ద అమాత్యుడనై దివసంబుల్
బుచ్చిన నన్నూ,
జూడరో నేడు;

అంతము లేనిది, మోక్షము తేరా;
పొందితి జ్ఞానం,
బింక; మహేశా!

కాలము బుచ్చగ జేయుము నన్నూ,
నిత్యము నీపా

దండ మిదే, కొను;
మో మహనీయా!

కొంత సేపున, కొకయింత కోలుకొనిన
హృదయ హార్మ్యాన, ఈశ్వరు నెంచి యిట్లు;
జైలు నధికారి గాంచి: రా జాజ్ఞ నిర్వ
హింప దగు; నంచు, మంత్రి వాచించె; నంత.

కడచిన కాల మందు, దనకంటె అఖండముగా దినంబులన్
గడపిన, ఆ మహామహుని కన్నుగవన్ దొలిపించె; అక్కటా!
చెడు సమయాన, ఎంతటి వజీరుల కైనను, ఆత్మ గౌరవం
బుడిగి సహింపగా వలసి యుండు గదా; ఎటువంటి నైచ్యమున్.

కనుకలి గోలుపుచ్చుకొని, ఖైదుననే మరి కొన్ని నాళ్ళు యా
పన మొనరించి, కష్టములు బాయుటకో యన, నేగ మంత్రి; అం
తనె, నిజ మైన హంతకు కథల్ వినిపింపగ; దాను పీటతా
టన మయి నందుకున్ బ్రభు, వెడందగడింది కృశించె; గందుచున్

తెలియక పోయె, నే విధి మతిన్ బొనరించిన; ఎంతద్రోహమున్
జలిపినవాడ నైతినో, విశాంపతినై; ఇది, కొంత ముందుగా
దెలిసిన, దిమ్మనార్యుడు గతింపక నుండెడి నేమొ; కాని, రా

తల్లివి దండ్రివై, ప్రియము తామర తంపర కాగ, నీదు చూ
పెల్లను నా వయిన్ బరపి పెంచితి; చిక్కుల దోగు వేళలన్
వెల్లితు జేసి కాచితివి; వృద్ధి నొసంగితి; వింత యేల, ఈ
పెల్లిద మెల్ల, నీ విడిన భిక్ష గదోయి; అమాత్య శేఖరా!

ఇంత మహోపకారము గ్రహించియు, నిన్ననరాని మాటలన్
జంతల పాలు సేసితిని; చిక్కుల బెట్టితి; గేలిచేసి జీ
వాంతము ఖైదులో నునిచి; తంతియ కాక, త్వదీయ వీక్షణా
స్మంత మొనర్ప బంచి; తెటు సైచితివో, ఇవియన్నియున్; బ్రభూ!

నాడు సభాంత రాళమున నమ్మికకున్ దగునట్లు నొక్కి నీ
వాడిన మాటలైన మనమందు మతింపకపోతి; బో, దరిం
గూడిన సభ్యులైన, ఇది కూడ దటంచు వచింప రైరి, మా
మోడిరొ; ఇంత, కొక్క హితముఖ్యుని గోల్పడితిన్; విధి ప్రభన్.

రాజ్యపాలనకు నర్హంబైన జ్ఞానమ్ము
ఒజ్జవై ఉపదేశ మొసగినావు
గజపతి ప్రభు కన్యకను బెండ్లి యా. నాడు
సఖుడవై నలహా లొసంగినావు
ప్రథితంబులౌ సమరంబులన్ వైరుల
సహకారి వై చావ జదిపినావు
రాజకీయముల నల్లరు లేచి నవు డెల్లి
ప్రతినిధి వై మట్టువరచినావు

మంత్రిమాత్రుడవా, నీవు మాకు? జట్టి
మవు, సఖుండవు, తండ్రివి, మామవు, గురు
డవు, నగుదు; పట్టి నిన్ను, గీడ్పరచి పట్టి
కోపనుడనయి, పోకార్చుకొంటి; తండ్రి!

పాటన దక్కి నిన్న పుడు పల్వురు సభ్యుల ముందు, ఎన్నడున్
నోట లుఠింపనట్టి కఠినోక్తుల, మానసమర్మ ముచ్చిపో
నాటగ నాడి; తెంతగ మనస్సున గుంది కృశించి పోతివో
వాటము మాలి; నీయెడల బాపుడ నైతి; అమాత్య శేఖరా!

నీకును, నీ కులంబునకు, ఎన్నటికిన్ మర పొందరాని ఘో
రాకృతి ద్రోహకృత్య మొనరం జరియించితి; ఈ ప్రమాద, మా
ర్యా! కను నంతకున్ విడువ రానిద; రే పాకవేళ, నిన్ను స్వ
ర్లోకములో క్షమింపవ గురూ! అనినన్, క్షమియింప; కీతనిన్.

ఇంతకు, నెన్ని చెప్పిన గణింపకపోతి, భవ న్మన స్సర
స్వాంతుడ నయ్యు నా; డిపుడు సారెకు సారెకు, దావకీన మ
స్మంత మెదన్ దలంచుచు గుమారిలుచుంటిని; సూర్యచంద్రులు
న్నంతకు, ఈ కళంక మనఘా! ఎడ బాయదు న; న్నొకింతయున్.

ఇంతలు అంతలుం బెనిచి, రీ మన ఇద్దరి మధ్య వైర సం
క్రాంతి ఘటింప ద్రోహు; లది కానకపోతి, మృతాత్మ జాత దు
ర్దాంత విచార రజ్జువుల రాపడి యుండుట జేసి నాడు; జ
న్మాంతర మందు నేమొ. అనఘా! ఇక, గన్పడ; వీ భవంబునన్.

అదియటు లుండగా, నవల సంతట గ్రమ్మిన ఆంధ్ర రాడ్గ్రహ
వ్యథలకు, అంతు లేని ప్రమదాంబుధి మున్కలు పెట్టి పెట్టి: నా
కి దె సమయమ్మ్న, తెన్గుధర ణీశ్వరు బోరున నుజ్జగించి సం
పద మెయి రాయచూ ర్మగిడి పట్టి అఖండముగా వెలుంగగన్.

అని మానసించి ఏడిలు
జనపతి, రాచూరికోట సైన్యయుతుండై
కనుకని ముట్టడి వేయగ;
దెనుగుంబతి కదియు నిట్టు తెలియగ వచ్చెన్.

ఎదు రయి వచ్చి ఆంధ్ర పృథివీశ్వరు డీతడు, నిన్న దాకగా
ఎదిరి రణం బొనర్చుట కొకింతయు దాలిమి లేక, ఆజిలో
బెదరి సమస్తమున్ విడిచి వీగిన, నీ ఆలనాటి దుర్దశన్
మది బరికింపవో; తిరిగి, మార్కొన వీగెదు; నిల్వ గల్గెదో.

ఆహవ పాండితీ గరిమ కంతకు, అగ్రణి తిమ్మరాజు నే
డాహవ భూమి లేమి, నను ఆజి నెదుర్కొన వచ్చు నంచు ఉ
త్సాహము చేసి వచ్చితె? విశాంపతి! మంచిది; నిల్వు మట్లు, నే
డే హవణించెదన్ గదన; మింక, ఎదిర్చెదో; నొచ్చి చచ్చెదో.

పేరునకున్ బ్రధాని ధర వీడిచి పోయిన, బోవు గాక; దు
ర్వారతదీయ సంగర కళామహిమంబది ఇందెయున్న; దాం
ధ్రీరమణాత్మలోన, గురుతించెదు రే పిక, యుద్ధభూమి మున్
బారిన రీతి ఓడి వెనుబాటున బారెదునాడు; సర్వమున్.

ఇతర మహీ తల ప్రభువు లెవ్వరి కేని, గ్రహింపరాని సం
స్కృత రణ శక్తిచే మిగులు ఇర్వది లక్షల సేనతో, విరా
జితు డీత డాంధ్రనేత; ఒక చిన్న మహీంద్రుడ వీవు; పోర, నే
గతి జయ మందెదో; తెలియగా వలదా? బల తారతమ్యముల్.

వెనుక, రాచూరి పోరు నందున దొలంగి
వీగు నప్పుడ, నిన్ను ఉద్వృత్తు కొనక
పోవుటె దొసంగు; కాదేని, పొంగలింప
గలవె నేడిట్లు? క్రమ్మర; క్ష్మాతలేంద్ర!

అని, కో పార్భటి నాళ నాళముల జ్వాలై వెల్లువై పారు వె
చ్చని రక్తంబున, దొప్పదోగి సము రోత్సాహమ్ము ప్రేరేచగా
జనపాలుం డ, దె అశ్వమాత్రు డయి ప్రస్థానించె రాచూరి పై
పున; కెవ్వారికి జెప్ప కుండగనె, నిప్పాల్ గ్రక్కు కన్దోయితో.

అది స మీక్షించి సైని కాధ్యక్షు లెల్ల,
అట్టి తెంపున కెదల నత్యంత మలరి
వెంటనే సైన్యముల గూర్చి పృధ్వీపాలు
వెంబడించిరి; బహు విధ వేగ గతుల.

మొదట, ఏమో యనుకొని ఆ భూపు డటకు
వచ్చెనే కాని; కృష్ణభూపాలు రాక
క, దరి వె న్నిచ్చి పారె; దా నంతముందు
అతని భుజసార మొకసారి అరసె గనుక.

ఇట్టి భయస్థు డిట్లు; సమ గేచ్ఛ దయారయి వచ్చు టేల? సా
మాత్రిట్టును, నిల్వరించు టది మాటలతో నగు కృత్యమట్లు క
న్పట్టినో; ఎమ్మొయిన్, నదకి పట్టుడు బీజపురంబు దాక; ఇ
ప్పట్టున, వీడరాదు రిపుపార్థివు; నం చనె రేదు, పిమ్మటన్.

కాలము కాని కాల మిది, కయ్యము సేతకు; బ్రిస్తుతమ్ము మీ
రాలము మాను టే కుశల; మంచు, జమూపతు లెల్ల వేడ; భూ
పాలుడు, క్రమ్మరెన్ నిజ నివాస పురంబున; కట్లు కానిచో
వీలగు నంత దాక, రిపు వీరుని జిందర సేసి యే; చనున్.

క్రమ్మరి వచ్చి బీజపుర రాజును ఎమ్మొయి నైన బట్టి యు
ద్ధమ్మున ఇంకముం దెపుడు తాదృశ సర్వ జన ప్రశాంతి భం
గమ్ము జనింప కుండ, దగు జై దొనరింపగ నిర్ధరించి స
ర్వమ్మును గూర్పు చుండె; నరపాలుడు, కాగల ఉద్భ టాజికిన్.

అంతలోనే, ఒకా నొక వ్యాధి, విధి వ
శంబునన్ వచ్చి విహరించె, సార్వభౌము
దైహి కోద్యాన సీమ స్వాతంత్ర్య వృత్తి;
పరిభువు మంచమ్ము బట్టె ఆవల; గృశించి.

కాలము కూడి రానవు డఖండ ప్రయత్నము లేనియున్ ఫల
శ్రీలకు దూరముల్ గద; ప్రసిద్ధ నృపుం డత, డంత కంతకున్
వాలక ముజ్జగిల్ల దనుబాసె; దిగంత పరీత మేదినీ

పిమ్మట, గృష్ణరాయ పృథివీపతి చంద్రుని అంత్యాశాస్త్రి ప
త్రమ్మున, దత్సహోదరు డుధారుడు అచ్యుతరాయ, లాంధ్రరా
జ్యమ్మున కెల్ల రా జయి ప్రజా పరి పాలన సేయ బూనె సా
ఖ్యమ్మగ; శ్యాలకుండు, సచి వాగ్రణి పీఠ మలంకరింపగన్.

ఈతడు గూడ, శాత్రవ మహీశుల నెల్లర నోంచి బాసకుం
గైతకు బోషకుం డయి అఖండముగా వెలిగన్, దెలుంగు భూ
మీతల రాజ్య మేలి; అటుమీద, గుమారుడు వేంకటాద్రి త
న్మాతుల రక్షకత్వమున, క్ష్మాతల భారము పూనె; దొదలన్.

విప్లవశ్రీ

సలక వంశ్యుడు, తిమ్మ రాజ పరిధాని
సలుపు దారుణ కృత్యముల్ సైప జాల;
మైన, మా మాట కేమి; ఆంధ్రాభ్యుదయము,
మడియు కాలమ్ము వచ్చె; రామ క్షితీంద్ర!

విందు నెపమ్మునన్ పిలిచి విప్లవ మందున జేర లేదటం
చెందరినో వజీరులను, ఏచి కనుల్ పెరికించె రాజ్యగ
ర్వాంధత; చెప్ప నేల? ఇపు డాతని దుర్నయ వృత్తి, కేవల
గ్రంధిత వాక్కులన్; బలు తెరంగుల, దుష్టు డతండు; భూపతీ!

చంపించెనా, లేద? సార్వభౌముడు, వేంక
టాద్రి భూపతిని; సాహసము బూని
పొలివుచ్చెనా, లేద? భూపాలు పినతండ్రి,
రంగ క్షితీంద్రుని; నిరంకుశముగ
కీడ్పరచెన, లేద? కేవల సోదరి,
వరదాంబికను; ప్రేమపాశ మొదలి
ఆక్రమించెన, లేద? అన్యాయముగ, అఖం
డాంధ్ర సామ్రాజ్యంపు హక్కు; లదరి

అంత లంతలు సేసిన, అతని; కింక,
మాదృశు లనంగ ఎంత? సామ్రాజ్య మెల్ల
నామ మాత్రమ్ము గాగల; దో మహీంద్ర!
నీవు జృంభించి వాని దండించ వేని.

సామాన్యుండవె నీవు? సర్వ జగతీ సామ్రాజ్య ధౌరేయ సం
జ్ఞా మహోల్లసితుండ; నీ వసలు, ప్రస్థానించినన్ శత్రు భూ
స్వాముల్ లొంగక పోరు; నీ కపుడు, నీ సామర్థ్యమున్ మెచ్చియే
భూమీంద్రుండల కృష్ణరాయలిడె, దత్పుత్రికన్; మహీశాగ్రణీ!

అనుచు సామ్రాజ్య సామంత మనుజ నాథు
లంత నొకటయి పలికిన, ఆలకించి:
ఎంతలో, ఎంత మార్పు వహించె ఆంధ్ర
రాజ్య, మని బాధ పడె నాడు; రామ నృపతి

పలకముమంత్రి, ఆఖరకు జల్పెడి దిట్టిద యంచు, నాడె ఆ
కలితము చేసి కొంటి; అది కన్నులగట్టిన యట్లు సర్వముం
బొలిచిన దిప్పు; డా చెనటి బూర్తిగ నాశనముం బొనర్చి పెం
పలరగ జేయవచ్చు నిపుడైనను; ఆంధ్ర మహీ ప్రభుత్వముల్

మరచితి, మాటల ధోరణి;
ధరణిపు బినతండ్రి సుతు, సదాశివు, ధాత్రీ
శ్వరు నొనరింపగ వలె; ఆ
చిరుతకు సేమంబ కద? వచింపుడు; ధీరుల్

క్రూరుడు వాడు, సుంతయును కొంకక యే తుళువా న్యాయంబనా
ధార మొనర్చుచున్న తరి, దైవ వశంబున జిక్కకుండ, ఆ
ధీరుడు, ప్రోలు వీడి పర తెంచి నటుల్ వినియుంటి; ధాత్రికిన్

అని రామ క్షితి నాథుడు
కనుకని పృచ్ఛింప పొంగి తన్మనతో తెల్లగ
"జనపతీ! అతని వాసము
కనవలె; నేమంబ అతడు గావలె;" ననినగ

అతని వాసమ్ము మున్ముందు అరయు వలయు
అని తదన్వేష ణామునకు బనిచె నగిన
తెరువరుల రాజు; పదప, ఆ దిట్టతేగి
సర్వ మారసి వచ్చి విజ్ఞప్తి సేయ

రామ రాయలు, తక్కిటి రాజు లపుడు
వెంట రా, సదా శివు డున్న పృథ్వి కరిగి
అతడు దోతెంచ, కుశలమ్ము లడిగి అడిగి
తుదకు ఇట్లనె; ప్రేమ యొంతో దలిర్ప

వందల యేండ్ల నుండి అతి వైభవ మేది అఖండ కీర్తి స్ఫూ
ర్త్యం దయివార, ఇం దనుక పెంపు వహించిన దీ తెలుంగు రా
జ్యేందిర; అట్టి, ది ష్ట్రాక నికృష్టుని మూలమునన్ దిరోహితం
బందగ నున్న, దీవు తగు నట్లు చరింపవ యేని; అర్భకా!

ఈ సమయంబునన్, ధరణి యెల్ల శిరంబున దాల్చి; విస్తవ
త్రాణకు దైన్యసల్కము ప్రధానిని బూర్తిగ బొల్చుచూ; ర్ప్రమా
మా నకటైక బాధలను, మాన్పవ? యుంచిపు దర్థి గోర వి
[illegible] ఈ మహతి నేమను తెలు; సదాశివ ప్రభూ!

ఆతడు సమ్మతిన్ దెలిపె, అందుల; కంతట, ఆ క్షణంబ వారాతని కాంధ్రరాజ్య మది యంతయు బట్టము గట్టి, రంచిత శ్రీ తనరార దైవ గృహసీమ; అనంతర, మామహాంధ్ర పృథ్వీతల చక్రవర్తికి నతి ప్రణుతుల్ పొనరించి; రందరున్.

అప్పుడు, సదాశివప్రభువు సల్లన దోడ్కొని గుత్తిదుర్గ మందపరిమితంబుగా బలము లాతని రక్షణ నిల్పి యుంచి శత్ర్వపనయ భావికాల సమరంబునకుం దగు యత్న మెల్ల, నిశ్చపలత బూర్తి చేసికొని సంగరముం బ్రకటించె; పర్వడిన్.

ఆంధ్రవీర! కదనభేరి,
ఎగసి మ్రోగ జేయ వోయి!

దిక్కు లెల్ల ఒక్క పెట్ట
జలదరింప జేయ వోయి!

రిపుల ఉడుకు నెత్తుట, బడి
తొప్పదోగి ఈద వోయి!

విప్లవకరు, రూపు మాపి
తెలుగు శోభ, నిలుప వోయి!

సమర భూమి, నృత్య మాడి
అమల యశము, దోసకు మోయి!

పద పద ఇక, తెనుగు తనయ!

అనుచు, ఉడుకు నెత్తు రాత్మీయం బంతట
జల జల మని పొంగి జాలువార,
సమరగీతి పాడి సర్వారా ట్సేనతో
కదలి వెడలె అనికి; క్ష్మావిభుండు.

బహమనీ రాజు లేవురు వచ్చి సాయ
మీయ, సల్కొము మంత్రి వారించె, రాజ్య
ఖాని కీవలి భూముల, దండు; నంత,
బెరిగె; ఇరువాగు నందున బెద్ద పోరు.

బవరం బా విధి, రెండు పక్షముల దీవ్రవ్యాప్తమై సాగు చుం
డ, వదాన్యుం డగు రామరాయుని ప్రచండ స్ఫీత దో శ్శక్తి, వి
ప్లవకారుం డరిగెన్ దివంబునకు; ఆపై, భామినీ రాజు లా
అవనిన్ వీడ్కొని పారజొచ్చిరి; భయ వ్యాలోల చిత్తమ్ములన్.

అది కని, కొంత సైన్యము రయంబున వారల నిల్వరింపగా
మొదలుగ బంపి; పిమ్మట, అమోఘముగా బుర వాసు లందరున్
ఎదురుకొనంగ, గేంద్ర నగరీంద్రము జొచ్చియు, అత్త లాదిగా
బొదలు ని జాప్త వర్గమును, బూన్చె నతం; డధిక ప్రహర్షతన్.

తడయక, వెంటనే తెలుగు ధాత్రిపునిన్ గొనివచ్చి బాంధవుల్
పుడమి పతుల్, సు హృజ్జనులు, ముఖ్యులు, లోనగు వారలెల్ల దం
డడి సభ నిండియుండ, వసుధాపతి జేసె నతండు వెండియున్;
గడలె సమస్త రాజ్యము అఖండముగా అపు; డాత్మ రోచులన్.

పదపడి, శాత్రివ శేషము
దుద ముట్టగ జేయవలయు దోన యు టంచున్
మది బరికించి యొనర్చెను
కదనపు టేర్పాటు లెల్ల, క్ష్మావిభు; డంతన్.

బీదరు బీజపూర్వతుల పీచమడంచగ, గొంత సేనతో
సోదరు వేంకటాద్రిని, బ్రచోదితునిన్ బొనరించి; అహ్మదా
బాదు నృపాలు నొంచి ఎడపన్, బెద తమ్ముని దిర్మలప్రభున్
జోదు, నొకింత సైన్య మిడి జోకదలిర్పగ బుచ్చి; పిమ్మటన్,
తక్కుంగల సేనల, దా
నొక్కడు, గోల్కొండ నృపతి నొంచి మహాజన్
జిక్కగ జేయన్, దిక్కులు
దిక్కరి కంపింప, రామధీరుం డేగన్.

ముగ్గురు యోధు, లట్లుగని పోయిరిపు ప్రభు ధైర్య సంపదల్
నుగ్గయి క్రుంగు దాక, కద నోర్వర వీరవిహార మేలి వే
ర గ్గల మై రుచింప, విజయమ్ము గ్రహించి స్వ రాజ ధానికిన్
దిగ్గన గ్రమ్మరిల్లిరి; అదే పనిగా, రిపు లోడి మ్రొక్కగన్.

అసదృశమైన దిగ్విజయ మంది, మహోదయ మెల్ల, ఒక్కటై
ఎసగి ముఖమ్ములన్ బొటకరింపగ, ఆంధ్ర పురీమ తల్లి సం
తసమున మున్గి తేలుచు కృతజ్ఞత దెల్పెను, స్వాగ తోత్సవ
ప్రసవ సముచ్చయమ్ముల; అపార బలాఢ్యులు వారి[illegible]

సమరశ్రీ

సర్వ తంత్ర స్వతంత్రత, సార్వభౌము
ప్రతినిధిగ నుండి సకల సామ్రాజ్య కార్య
ములను, నెరపుచు ప్రఖ్యాతి కలిగి యుండె
రామప్రతినిధి, అక్కోటి సోము: డప్పుడు.

బహామిని రాజు లెల్ల, దన పల్కిన పల్కుల బాటలన్ భయా
వహత జరింపు చుండ; అని వార్య భుజోద్ధతి, సింహ క్రాంత మా
మహి సకలమ్ము నాదినృపమాళికి గూర్చుచు, రామరాట్ప్రభుం
డిహ పర కీర్తి దీప్తి సాధించెను నా; డె నలేని కైవడిన్.

ఆ గతి రాజ్య పాలనము హాయిగ సాగుచు నుండగా, అసూ
యాగతులై తురుష్క నృపులైదుగు: “రాంధ్ర ప్రభుత్వ వైభవం
బీగతి జూచి విందు మానందించెడి ఆ శుభ వాసర ప్రభా
భ్యాగతి ఎన్నడో” గద, అటంచు తలంచెడి వార; లాత్మలన్.

ఉరక కన్నెర్రయే కాని, ఒంటి నృపతి
ఎంత బలవంతుడైన, దిగంత దీప్తి
మల్లడించెడు ఆంధ్రసామ్రాజ్యము నెదిరి
పోలయు లేడని, ఎరుగక పోరు; వారు.

ఏవురు ఏకమైనను, జయింపగ రానిది సర్వ సంపదా
భావృత మాంధ్ర రాష్ట్ర పరిపక్వ మహోదయ మంచు గూడ, సం
భావన చేసియే అనికి బన్నిరి వా: రొకవేళ, మాకు ఆ
దైవమె తోడు వచ్చు నెడ, తప్పదు గెల్పను నిశ్చయంబునన్.

కాని, మాలోన మాకు ఏ కరణి నైన,
ఆత్మ కలహమ్ము లుడిగి స ర్వైక మత్య
మొలయ వలె ముందు; దానికి, వలయు సకల
యత్న సిద్ధిని సాధించు; టవసరమ్ము.

అని, విచారించి తొంటి పోట్లాట లుడిగి
ఏక మైనారు తురక ధా త్రీంద్రు లపుడు;
అంత, వినిపించె ఆంధ్ర రా ట్స్వాంత మునకు
ఆ యుదంతము; చార ద్రు గ్వ్యాప్తి నొలసి.

తెలిసిన వెంటనే వసుమ తీశ్వరు, డోలగమున్ రచించి శ
త్రుల దెగటార్చు మంత్రదృఢధోరణినుండగ: ధాత్రియంతయున్
దలపడ వచ్చినన్, దెనుగు ధాత్రికి ఓటమి యన్న మాట, ద
వ్వ్యాలనె రహించు నెప్పుడు; ప్రభూ! రిపుదుర్జయు;లాంధ్రధీవరుల్.

అని, గంభీరత రామరాయ లనగా, జౌనౌ నటంచా సభా
ఘను లెల్లన్ దలలూపి; రాత్మ మురిసెన్ క్ష్మాభర్త; ఆపైన, దో
డనె రాజాజ్ఞలు కండ్ల నద్దుకొని తోడై వచ్చి, రా సింహ ఘో
ష్ణన వింధ్యాద్రి పరీత భూపతు; లసంఖ్యానీకినీ పంక్తులన్.

అపుడు, రారాజు ప్రతినిధి యైన రామ
రాయల కొసంగె, అల సంపరాయ కార్య
నిర్వహణ బాధ్యతను నెల్ల నెట్టనముగ;

గడచెను కొంత కాల మటు; కన్పడె బిమ్మట, కృష్ణ కావల౯
నెడ నెడ శత్రు సైనిక నివేశన భూములు; తెల్గుజోదు ల
క్కడి విషయంబులన్నియును, కన్నవి కన్నయటుల్, స్వయమ్ముగా
ఒడయని కేర్పడ౯ దెలిపి; రుజ్జ్వల వాగ్రచనా చమత్కృతి౯.

ఏపు కొలంది, తమ్ములకు ఇరువుర, కాంధ్ర చమూ పతిత్వముల్
జేపడ జేసి: ఏగు, డని చేయుడు, సాహస ముప్పతిల్ల; ఈ
లోపల, నేను గూడ త్వరలో బలముల్ సమకూర్చి మీకు దో
డై పయనించెద౯; రిపు భయంకరు లార! జయమ్ము గావుత౯.

అని రామరాయ లనగా;
అనుజుడు, కే లోడ్చి తిరుమ లాఖ్యుడు, వినయం
బెనయగ: వృద్ధులు మీరలు;
అని జేరగ వలవ; దన్న! అని ప్రార్థించెన్.

ఇది యొక యుద్ధమా? అన; లక్షీన బలాఢ్యుడు రామరాజటం
చిదివర కైన పోరుల గ్రహించియు; నేడిటు, మీర లాత్మలం
దుదిలకొనన్ సమంజసమొ? ఊరక; వృద్ధుడ నైననాడు, నా
ఎదుట నెదిర్చి ఎవ్వడు రహించునొ; తెల్పగదోయి, తమ్ముడా!

తమ్ముడ వాట సాజమె, ఎద౯ భయమొందుట; కాని, సర్వలో
కమ్ముల పేరు గాంచిన అఖండ బలాఢ్యుడు, రామరాయతే
జమ్మిటు పోరితంబున జరింపక యుండిన; ఆంధ్ర కీర్తి భా
సమ్ము దిగంత నృపాలురకు సాంతము లోకువ కాదె? తమ్ముడా

అదియును, నిన్న మొన్న వర కాత్మ పదస్థలి, వంగి వంగి నె
న్నదురున జేయి సోకగ, అనూన విధేయత సంచరించు; ఈ
అధిపతులా? మహాంధ్ర వసుధా భరణుం డని పేరు గొన్న న
న్కడ్డనములో ఎదుర్కొని ముఖా ముఖి నిల్చెడి బంట్లు;సోదరా!

ఇపుడు వృద్ధుడ నని బెగ్గడిల్లు నీవ;
కోడమ సింగమ్ము చాడ్పున, కదనరంగ
మందు గుప్పించి యెగసి పరాళి లేపు
ఇతడె చక్కాడు చుండ; హర్షింపగలవు.

అగ్రజు డిట్లు పేర్చి బదు లాడిన వెంటనె, సంపరాయ సా
మగ్రిని వెంట నుంచుకొని: మంచిది, మే మిక పోయి వత్తు; మం
చుగ్ర తళ త్తళల్ నొసల నుయ్యాల లూగుచు నందగింప, యో
ధాగ్రిము లైన, వారు సమ రావనికిన్ జని రప్పు; డిర్వురున్.

అరులు, తెగపడి ఉత్తర మందు విడియ;
విడిసి రాంధ్రులు, దక్షిణ పృథ్వియందు;
ఉభయ సేనల మధ్య, దృక్సుభగగతుల
పారు చుండెను, కృష్ణా స్రవంతి; నాడు.

పలు మొసకంబు లేచి పెరవా రటు ఆవలి యొడ్డు దాటి ఈ
వలి కరుదెంచ కుండ, అతిభద్రతమై బచరించినార లాం
ధ్రు; లి కపు, డే యుపాయమును దోచమి అస్లైవసించియుండి,రు

షుదకు, మా రౌాపవహ్ని ప్రాదుర్భవించె
యవన జీమూత యత్న ప్రయోగామునకు
ఆంధ్ర సేనాన్యు, లదియును ఆకళించి
గట్టు కావలి రెట్టించి కాచి; రఘుడు.

నడువర, వీరా!
జయ జయ నాదా
ర్భటు లెనయంగా;
రణ చర భేరీ
అదిలిచి కొట్టీ,
పదర; తెలంగా
ణపు రణ వీరా!

సమయ మిదే—రా,
సమర విజేతా!
పలుకర, జాతీ
యపు రణ గీతుల్
అరుల మనస్సుల్
భయపడులాగూ;

"నలువర, రారా!
కదన విహారం

రణభువి నంతా,
అలుఁకర; ఆంధ్రా!
రిపు నవ రక్తాం
బువులను; తేరా

రిపు కుల కంకా
ళములను ప్రుఁగ్గుల్,
సలుపర; రారా—
కదన విహారీ!

కడగర, ఖడ్గం
బుల నల కృష్ణా
నది; జయ మందీ

వెనుకటి దేశా
భ్యుదయ యశస్సుల్,
నిలుపర; తేరా,
భరత కుమారా!

అనెడి ర ణావనీ తల ప్రయాణ నిరూపక వీర గీతికా
ధ్వనులు, దిగంత రాళముల ప్రచ్చి ప్రతిధ్వని సందడించె; ఆ
నినదములోన, అప్పుడ జనించెనో అన్నట్లు, లాజి భూతలం

అప్పటికె, శత్రుం లీనలి కనుగుదెంచి,
రతుల నూ రోప మార్గ సంగతుల జెలిగి;
అది సమీక్షించి రాను రా, జైన నేమి
చేయ గల? రని పొంపిరివోయె; నచట.

ఫలిక రాక కన్ను, నుబు కత్తు కదుప్ప తను ప్రకీర్ణ ప్రో
స్ఖలిత రక్త నిర్గతి అమేయరవార్భటిబొగ్గి పారె; దా
జాలయి, పాయలై, అలల సంకులతన్ బెన పెద్ద వాహినీ
జాలము లై, త్రిలింగ కుల సైనిక నాళ సమస్త గహ్వరిన్.

అదె, సమరోదయమ్ము మొదలయ్యె చమూయుగవీధి; శ్రోత్ర హృ
ద్భిదధిక దుంధుభీ రవళి దిక్తటముల్ పెకలించె, తన్నదీ
సదమల వాస్తరంగమల సందడిలో ప్రవిలీనమై; సమి
ద్బుధుల శ్రవః పథమ్ముల కపూర్వ మనోజ్ఞత పోషణించుచున్.

కాలము కడచిన కొలదిని,
ఆలము నల్గడల బెద్ద దయి జృంభించెన్;
వీళులుచు, వ్రచ్చుచు, సేనా
జాలము హావణించె నాడు; సమర శ్రీలన్.

పర బల వీధి సేచి చొర బారుచు, నాడు తెలుంగు సేన ని
ర్వైరగున జూపరం దిగిచి వీర విహారము చేయు చుండగా;
పరచిరి, తాళ్మి గోల్పడిరి, పల్మరు గెల్వక సున్న యంచు, బి
ట్టరచి, విదాళ పొందిరి; అయోమయము తెరి, దురాన; శాత్రవుల్.

పది పదునేను లక్షల అపార బలంబున, యుద్ధ భూమిలో
పొదలు మహాంధ్ర సైన్యపుల ముందర; నిల్వ గలట్టి జోదులా?
మది బరికింప ఈ నృపతి మాత్రులు; సుంతయు దూరదృష్టి లే
క, దిగుదురా? వివేకమును గల్గిన వా; రిటువంటి పోరులన్.

అనుచు, అవలోకి జనులు తీ దాహవమున
నాటి శాత్రవ వీరుల పాటు గాంచి
హృదయ సౌ ధాంత ముల విహరింప సాగి
నారు పలుమార్లు; తమలోన దాము నాడు.

తెనుగు పటాలముల్, తనివి తీరని శూరత నట్టు లాజిలో
బెనగి బెనంగి శాత్రవుల భీతికి దావల మాట; రామ రా
యనిహృదయప్రపూర్ణసభయందు, ప్రమోదపుదావులన్నియున్
దనిసి ఉపన్యసించిన విశాలకు, హద్దులె లే; వ వెట్టివో!

ముమ్మరమై, స్వకీయ తనుభూ ప్రదరంబున నున్న నాళ నా
ళమ్ముల జాలువారు, బహుళ ప్రమదంబుల; జొక్కి ఆజి మ
ధ్యమ్మున గొల్వు దీర్చి గెలుపందిన బంటుల జేరి ద్రవ్య దా
నమ్ముల, రామరాయ లలనా డోనరింపగ సాగె; హృష్టులన్

ఆ తరుణమ్మునందు, అత డాదట ఎవ్వరి నమ్మి అంగ ర
క్షాతల మందు నిల్పుకొన గల్గెనొ; ఆ యవనీయ జాతి సం
జాత చమూపతుల్, వృజిన సాధ్వస మింతయు లేక, వంచనా

కంచెదో పైన గజలించు కడక నున్న,
గావ శక్యంబె? ఏలాటి కాపు కైన;
లేని పోనిది కలహమ్ము బూని, వారు
తిరుగబడి, రిర్వురును; దను దేవు నదిరి

ఎంత బలాఢ్యు డైన, మరి ఎంతటి సాహసి యైన, ఒక్క, డే
కాంతము నందు నాంతముగ అందరు ఒక్కటియై పయిన్ బడన్
స్వాంతము చిక్కబట్టి అని జల్పిన జల్పగవచ్చు; గాని, యు
ద్ధాంతమునన్ బరాజయము దక్కిన దప్పనియే; ఫలంబగున్.

అప్పటికి గూడ, రామరాయ ప్రధాని
జాగ రూకత బచరింప సాగె; గాని,
ఆంధ్ర శిరముల, దాస్య పురంధ్రి జాడ
ల గపడిన వప్పటికి; స్వాత్మ, నతని కపుడు.

అంత ర్విప్లవ, మే వ
శాంతమునం దుదయమందు; అన్యో డమే లా
వంతయు బలయదు, సమ రా
భ్యంతరమున; బలయు నేని, అది దైవికమే.

చివరకు, సైన్యపాలకులు చేసిన సేతల మోసపోయి; మం
ది వలను గల్గు త్రాచు పలుచీమల దాడి మలంగి వత్తులై
చివికి లభించు కైపున, మహీకృత సర్వ ప్రతీప ధైర్యవై

ఒకమారు తమ కల హార్ద్యోగముల నిల్చి
పేచీలు తీర్చిన పెద్ద మనిషి
ఒకపరి సంగ్రామ నికటమ్ములఁ దమ్ము
తరిమి చదిపిన యోధ స్వారోచి
ఒకనాడు తాము పే రోలగమ్మున నలా
మన శివి దల యూపి నట్టి ప్రభువు
ఒకవేళ జెడి "కావు మో తండ్రి" యనన దను
కిల గూర్చి నట్టి మహీశ్వరుండు

వధ్యు డైనాడు నే డంతివాడు; రిపుల
క క్కటా! కాల పరిణామ మందు, నెవ్వ
రెవ్వ రగుదురో; విధి సేత లెరుగ నగునె?
ప్రాయికమ్ముగ, ఎంత వలంతి కైన.

అప్పటి కైన, ఆంధ్రుల బలాధికతల్ తరు గొంత లేదు; తెం
డెప్పలుగా రణేచ్ఛయు, బ్రతీక్ష నెలర్చె; జయాంబు టాశ యో
చొప్పడ దామె, ఆ తురక జోదులకున్; దెలుగుం బతాక గో
ట ప్పటి యట్ల శౌర్యకళ లింపెసలారగ, గ్రుమ్మరించుటన్.
కాని, బహు కాలమున నుండి కసటు లేని
స్వైరమున గల రుచి, వెక్కసమ్ము కాగ
జూచి; యిక, బాలి శతలోని వాచవియును

తిరుమల దేవరాయలు ప్రతీప భయంకరు, డగ్రజుం డటుల్
మురియుట జేసి, ముందటి ప్రవృద్ధ రణేచ్ఛ నిరాశ గొల్ప సం
గరముద్యజించె; దాలిమి పోకాలె; మనస్సు చలించె; అంత, అం
కురితము లయ్యె వానికి బ్రకోప ప్రపంచ విరక్తి భావముల్.

ఎట్టి సమర్థుడైన, దన వలిక నిల్పిన గాక, ముందుగా
గట్టిన, జోక యంతయును గీడ్పడ జెంగు, బయిన్ విరక్తుడై
ఇట్టి త్యజించు సర్వ; మిదియే కద, సోదన భంగి; కాని చో
పట్టునె? దాస్యపుంగతి, ప్రపంచ ప్రభుత్వ సమాత్త భూమికిన్.

తిరుమలరాయలే అటు లదే పనిగా జన కున్న, ఆంధ్రి పుం
గరకరి ఎంతమట్టుకు జగాన రహించునొ జోక లేనిదై
ఎరుగ దరంబె? ఎంతటి అధీన వివేకికైనను; కాని, ఆ
ఖరయిన దేవము, నాటి కధికార మహోదశ; తెన్ను గడ్డకున్.

అటు లవలీలగా, దమ యు పాంతములం దోర వేదు వైఖరిన్
బొట బొట కంటినీటి చిరుబొట్లు చనుంగవ జిందువందగా
అటమట బొల్చెనో క్షణమొయి. ఆంధ్రమహోత్కట రాజ్యలక్ష్మి; నె
త్తుటి మయమైన, ఆ హృదయ తోయజ భీకర సంగ రావనిన్.

సలసల క్రాగుచున్న పెలుచన్ "సమయం బిదె" యంచు, బెక్కు బొ
సల గసి తీరగా గసిమసంగిరి: పిల్లలు, వృద్ధు, లేమియున్
దెలియని పాప, లంగనలు, దిక్కరు, లం చనుకంప లేక, ఆం

హతమున గల్గు పట్టుదల మాని, అటుల్ గయికొన్న ఆంధ్రభా
రత ధరణీ ప్రభుత్వము, శిరంబుల దా మపు దేవురున్ వహిం
చి తనరినన్, బ్రపంచ ప్రథ నొంది వెలింగిన నాటి తెన్గు సం
స్కృతి, కలకాలముగా పృథివి నేలుకొనున్ గదా; దీటులేని రీతిన్.

నిజమునకు అట్టిదే; కాని, నెమకి నెమకి
కాల్చి వైచెను, వారి మూర్ఖంపు కోప
శిఖి శిఖా జ్వాల; దాని నసీబు, నాటి
కంత మైనది; ఎవరి నేమనగ వలయు?

వారిలో వారి కీకళాపమ్ము లేమి
వదలి పోయిరి, తమకు జీవలతి యైన
ఆంధ్ర సామ్రాజ్య ప్రాజ్య సింహాసనమ్ము
కెదకు శాత్రవు లేప్పురు; నెడల బోగెలి.

శ్రీ రస్తు శ్రీ

నిన్న మొన్న వరకు, ఎన్న లేని సిరి సంప
దలను ముద్దు లొలుకు నిలయ; మిప్పుడు
తెమలి మట్టి మయ్యె, దిక్కు దివాణమ్ము
లేక; ఇదియ! బ్రహ్మ లేఖ నమ్మ.

సురపురి జేర బోయి; తదిచూచి భవత్సహ జన్మమైన ఆ
తిరుమలు దేగ ఎచ్చటికో; దిక్కుల నెల్ల నిరంతరమ్ముగా
వరలిన తేజ్ఞకీర్తి, ఇక ప్రాభవముల్ కాలిపెట్టి పొంత కా
పురమును జంత పెట్టుకొని పోవలయుల్ గద ఏడకో; ప్రభూ!

అంచిత ప్రేమమ్ము, అధికు లందరి ముంగట, నన్ను గొప్పగా
గాంచితి వంత్యవేళ దనుకన్; స్థిర సామజ ఘోటకమ్ము లి
ప్పించి ప్రభుల్ బొనర్చితివి; ఇంతకు, నీ కొరక గ్రంథమేని అ
ర్పించుకో లేక పోయితి; మహీపతి! నీ తను వున్న రోజులన్.

తగ్గనే లేదింత దనుక ఈ మెడ నీవు వైచిన సుమమాల పరిమళమ్ము
మరువనే లేదింత మట్టు కెవ్వరు నాడు చెలగిన కనకాభిషేక గాథ
పట్టనే లేదింత వరకును సుఖనిద్ర పరిపంథులైన భూపతుల కెల్ల
బాటనే లేదింత దాక ఈ తోంటికర్ణముల నీ నాటి కంఠారవమ్ము

పాయనే లేదు నిక్క మిప్పటికి గూడ
కంటి కెలకుల భవదమోఘ ప్రపంచ
గేయ గంభీర సుందరాకృతి; అదేమొ
ఎందు జూచిన నీవ కన్పింప; వధిప!

ఎవరికి ఏది శాశ్వతి? మనేకులు పాలన చేసినార టీ
భువనతలమ్ము; అం, దొక స్వప్నమును లేడివు; డట్లె నీవునుం
దివము నలంకరించితి; వధీశ్వర! ప్రాణము లుండు దాక, శా
త్రవ కుల భీకరత్వమున రాజ్యము చేసి; సుజన్మ నీదె పో!

అని పలు కైపులన్ మది, మహాకవియౌ అల రామరాజ భూ
షణు, డపు డా మహా నగర సౌష్ఠవ దుర్గతి గన్నులార గ
న్గొని యొకమొందునన్ బొగిలె, గుండెగుభేల్మన; గుండెవెండియున్
గనుగవ గోష్ణ బాష్పములు కాల్వలుగట్టి స్రవింప; న త్తరిన్.

అకటా! దక్షిణ ప్రాక్ప్రతీచి త్రిదిశా వ్యాప్తాంబురాశ్యాధిప
త్య కిరీటమ్ము వహించి క్రేణివడి త ద్దివ్యైశ్వర్య సంభూతి, నీ
సక లాశా పరివీత భూవలయ సంస్థానమ్ము నం; దట్టి నీ
కి, క ఆ జీవిక తెల్లవారె గద; తల్లీ! ఆంధ్ర విద్యాపురీ!

అనుపమ ద్రవ్య రాశుల నహర్నిశలుం దళు కొత్తు రేవు ప
త్తనములవర్తకమ్ము, బహుధా చెనకింప; "ప్రపంచమందు నా
కెన యగు పట్టణమ్ము మరి యొందును లే" దని చాటివిర్ర వీ
గిన, అల నాటి నీ హొయలు కీడ్పడి పోయె గదమ్మ! నేడిటుల్.

అతులి త్వైశ్వర్య శోభల నవఘళించు
నిన్ను, ఆనాటి పండు వెన్నెల దినాల
గనిన ఈ కన్నులే; నేడు కాంచ వలసి
వచ్చె, నీ పాడు దశయు; నా పాప మేమొ!

శ్రీనాథ కవిమూర్తి దేని పూజల మున్గి
తేలిన ముత్యాల జాల యేది?
పిన వీరభద్రుఁడు పృథ్వీశు సన్మాన
సంపద గొన్న [illegible] మేది?
జంట కవీశ్వరుల్ సార్వభౌముని యుపా
యనము లందిన సభాయతన మేది?
పెద్దనామాత్యుండు పృథ్వీశమూర్తి స
న్మానమ్ము లూనిన స్థాన మేది?

సార్వభౌముడు [illegible] సన్న
[illegible] చమకంపు టుర్వి యేది?
కటకటా! తుద కెంతటి కష్టకాల
మావరించిన; దాంధ్ర విద్యా పురంబ!

చిన్నెలు వన్నెలుఁ దొలకజేయుచు నుపచరించు వేళ, నిన్
గన్నులు హాస్యకాంతి దనుకఁ గని పోయిన పెద్దనాది వి
ద్వన్నుత సత్కవీశ్వరులె ధన్యులు మెట్టుకు; నాకు బట్టె, నే
డన్నిట హీనవళిం బడిన ఆత్మ పరీక్షణ; మెంత పాపినో!

అటు బీహారిటు సింహళమ్ము వరకుఁ వ్యాపించి పైకొన్న ప్రా
కట శౌర్యాంధ్ర మహీ ప్రభుత్వము ననంఖ్యాంబైనసంపత్తుతో
బటు దోశ్శక్తి ప్రపంచ మెల్ల బొగడన్ పాలించి పేర్వడ్డ నీ

నియ దుద్యాన వన పరిఖాణములలోఁ, విశ్వైకరక్ష ప్రాప్తి ప్రీ
త్యయ సంప్రీతుల గ్రేళ్లు దాటెడు లస త్సౌధాగ్ర కోటీర సం
చయముల్, బారులుతీర్చి చూడ్కులకు పాల్గాంశ్చర్యముల్ గొల్పు, ఆ
జయ సంధాయి దినాలకున్; ఋణము నిర్యాతమ్ము గావచ్చునో!

దేవా! తిర్మలరాయ! అగ్రజుడు బొందెన్ బాసినన్, బాసె బో
సి వే మైత్రి, వధేద్య శూరుడవు? పోనీ, సైన్య మే మయ్యె? తే
వా, వైరి ప్రకరమ్ము ద్రెంచ గల శ స్త్రాస్త్రమ్ము? ల ట్లాహవ
శ్రీ విడన్ జనునా? స్వదేశము నశించెన్ గాదె; నీ పోకడన్.

జరయు దేరినట్టి సుతు డాహవ మధ్య పోకాలు వేళ; వా
హారియు, ద్రోల్చి, ఫల్గుణుడు సైచి రణం బొనరింపడే? జయ
శ్రీ రమణీ మణీ హృదయ సీమ గనుంగొను దాక; అంతకున్
విహారిన దుఃఖమూ, ఇది? గమించిన వేమొ; తెలుంగుపుణ్యముల్.

సురచితి, నిన్ననం జనడు; మా లిఖితమ్ములె తీర్చి యున్న, సో
దర మృతి దుఃఖ నిస్పృహా కతమ్మున ఆజి దొలంగు నప్డు, ని
న్నరలిచి కర్మయోగపు క్రమం బుపదేశ మొసంగు నట్టి శ్రీ
హరి నను దెవ్వడైన ఒక్క డయ్యెడ బొల్చిన యుండు; భూపతీ!

హరిహర రాయ లాదిగ, బరాంతక దక్షుడు రామరాయ భూ
వరమణి దాక ఉగ్ర బలవ జ్జన పాలుర తోడు నీడలన్
విరివిగ జావ్వరించి పలు పేటుల కివి వెలార్చు తట్టి నీ
మురిపెపు గాల, మింక కనబోను గదా; నగ రావతంసమా!

కదలిన యట్టి ఆంధ్ర వసుధా పతు, లెంత యనంత శ్రద్ధ నీ
కొరకయి ఖర్చు పెట్టిరో, మహోన్నత ధనాశలు బట్టుంచి, ఆ యలం
కరణము తెంచి పుచ్చుటకు కాల క్రమంబున; అట్టి నీ పసల్
కరిగి అదే విధాన నెమల తెంచుట; కెన్ని యత్నాలు పట్టునో!

ఉరలేదు దుఃఖపుం జరగ లో త్రిడి నేయుట చేసి, యిట్లు ని
న్నరక పతింబడిం దలచు చుంటి; ఇదే ఒక వేళ, కష్టపుం
జరగు ఎరుంగ నట్టి జనదృష్టికి పిచ్చిగ నుండునేమొ; లా
వరిగిన, నీపసందు కనుపేదురు గొల్పదె! ఎంత హారికిన్.

పోర్చుగీసు సైన్యసు మున్నను ఖండాంత
రీయ దృక్కులా చీకిలించు నాడె
ఆంధ్రుల వాణిజ్య మన్య ఖండాలతో
బలసి మెల్లలెత్త జీరువారు నాడె
దేశ భాషా హాసా లాశలు మూర్త్యగ
గీతగానమ్ము గావించు నాడె
బురుజు బురుజున బ్రభువులు మన్నన లీన
వెన్నుగు టెక్కెముల్ కై పెనయు నాడె

వరుస సుంకాలు త్రెళ్ళని పణాకు నాడె
మాచిపం జూడవలయు నీ చోద్య; మకట!
నేడు కనబడ, దింతలో నెచటి కేగ

ముందును వెన్క నందనపు భూముల పైరు, పసందు గొల్పుచుం
డం దళుకొత్తు మేడల విటంకములం; దొకయింత తాకినం
గందెడు నేమొ దేహపు వికాస మనం దగు రోవెలందుకల్
కందుక క్రీడ లాడ, గన గల్గిన ఆ సమయాలు; రా వికన్.

చూచుకొలంది, చూపులకు జుట్టరికం బెనయించు మాధురీ
రోచుల వెల్లిగొల్పెడి చెలుల్; వెనుకో, న్దొరసాన్లతో దొరల్
పూచిన పూల దోటలకు బోయి తమిన్ బ్రమదైక దృష్టి దో
బూచుల నాడె,డా హరువు ప్రొద్దుల బో! భవదీయ యోగముల్

బాటల మధ్యమధ్య, బరిపాటిగ పర్చడి యున్న యట్టి శృం
గాటక మూలలందలి, దృగద్భుత నందన భూములందు; స
య్యాటల నా డె, డా మురిపె మైనను, పోపడ జేయలేద! క్రూ
రాటన దీక్షు, నిన్ను బయిరాగిని జల్పెడు నాడు; శత్రులన్.

ఈశులు, రాజకీయ పదవీశులు, సత్కవితా ప్రపంచ రా
జ్యేశులు, కవితోడ విహరించిన ఆ సొగసైన వీధు; ల
బ్బా! శవ భూత జంబుక నివాసము లైనవి నేటి కిట్లు; హా
త్తోక్కశపు గ్రంధు; తేపుచెడి క్రుంగెడు; అయ్యవిచూచునంతకున్

అలనాడు సార్వభౌములు నడాడిన చోటు
లీ నాడు దెయ్యాల కిరవులయ్యె
అపుడు వారాంగన లాడి పాడిన చోట్ల
ఇపుడు ఘేరవగాన మెగయు చుండె

మునుపు కేరాణి వాసనల దోఁగిన మేడ
లీనాడు శవగంధ మీను చుండె
వెనుక రాచకుమారు లెనసి ఆడిన దొడ్లు
ఇపుడు రాబందులు ఎగురు చుండె.

మునుపు రాజాధిరాజులు పొంగలించి
సభలు దీర్చిన ముత్యాలశాల, ఇపుడు
ప్రేతనాథుని దర్బారు వీధి యయ్యె;
అబ్బ! గుండె పగులదె? ఏ ప్రాణి కైన.

ఇదియె కాబోలు, మంత్రీంద్రులు హావణించి
సిరు లొల్కఁ జేయు కచేరిసాల
అదియె కాబోలు, దండాధికారి నృపాలు
గదిసి పను ల్దెల్పు గర్భ గృహము
ఇదియె కాబోలు, శ్రీకృష్ణరాడ్విభు డోఁఘ్రి
మాపి కట్టిన జయ మందిరమ్ము
అదియె కాబోలు, రా జాంతఃపురపు గన్య
లలసి నేర్చెడి మహా లాస్య శాల

కూలి కూలక యుండుట, గురుతు పట్ట
నంతగా వీలు కాకున్న, దాత్త పూర్వ
పరిచయస్థుడ నైనను; వాసి గన్న

ముప్పది నాల్గు వీధికలమొత్తమునన్, వెలలేని శోభతో
చిప్పిన, నాటి నీ బ్రతికియున్న దినంబుల; జీరువారి కన్
రెప్పల గ్రేళ్లు దాటి విహరించెదు, అప్పటి రాణి వాసపుం
గప్పుల గుంపులా, ఇవి? హా కాలినవే! ఇవియుం; బురీంద్రమా!

జిలుగు మక్కా తెల్ల చీరలు హొంగైన
నైతీవ లందు గమ్మగ జలింప
మల్లిమొగ్గల పరిమళము జిమ్మించు వా
ల్జడలు పిరుదులపై లాస్యమాడ
బాడీలు జాకట్లు పైటలు దాటి చ
న్గట్లు చాదీలపై గదను ద్రొక్క
కనుకలి మిరుమిట్లు దొనకించు తొడవుల
జిలిబిలి ధ్వనులు పాటల మలంగ

రో వెలందుకలు దసరా రోజు లందు,
రక రకంబులు మానైన లాస్య గేయ
ములను బచరించు, ఆ రమ్యతలమెటు! ఇది;
కటకటా! ఇప్పు డెమ్ముల కళ్ళ మాయె.

దసరా ప్రొద్దుల, రేడు లోక జన నీ ధామంబునన్ జేరి రా
జస మీగన్ నతు లిచ్చి వచ్చుతరులన్, స్వాముల్ పయింజల్లుపూ
త, సగన్ రేగు సువాసనల్ నెరపు ఆ యిక్కల్ గదా ఇవ్వి? నే
డీ సి! దుర్వాసనలిచ్చుచున్న వి; చెలాయించెన్; విధిధ్వాంతముల్

వి ద్యారణ్య మహర్షి వ్రాసిన, త్వ దావిర్భావపుం గుండలీ
గ ర్వోజ్జ్వలిక హద్దు లింత వర కే కాబోలు; ఏ మైన, ని
ర్వాద్యం బైన వెలుంగు వెల్గితివి జీవం బుండు నం దాక; ఓ
వి ద్యారణ్య పురీ! పురీంద్ర మన, నీవే సుమ్ము; విశ్వంభరన్.

పరిమితి లేని వర్తకపు భాగ్యమునన్, హరు వైన శోభతో
మురిసి జగాన గొప్ప దని పొల్చిన ఆంధ్రుల రాజధాని; లో
వరి యమదూత లెల్ల అసివారుగ ఏగెడు సీమ యయ్యె నే;
డె రుగగ రాదు కాదె! యెపుడేగతి పట్టునో; ఇంచు కేనియున్

ప్రాభవంబున దేశభాషల మాగాణి
ప్రౌఢరాయలు దున్న బంచు నాడు
ఉదయాద్రి లోనుగా నున్న దుర్గము లెల్ల
గుండరాయలు గెల్చుకొన్న నాడు
కోత కందిన తెనుంగుం జేల సస్యమ్ము
కృష్ణరాడ్విభుడు కోయించు నాడు
రాజ్య విప్లవము మూలంట మాయించి 'రా
మక్షితీంద్రుడు పరుల్ మలచు నాడు

శాత్రవాసృక్ నదీ నద జలము కతన
తెనుగు పరపతి మాగాణి గొనబు మడుల
మంచి తీరైన పంట పండించి నావు
ఆత్మ జాతక యోగ ద శాత్మకమ్ము.

తురకల నేలలో విజయ దుందుభి గొట్టుచు రామరా, జవా
కరు లొనరించు ఆ సుఫల కాలము లం, డెటువంటి కీర్తితో
తిరిగితివో కదా తనివి తీరగ; నే డటువంటి నీవు, ది
క్కరి ఇటు లైతి తుట్టతుద; కక్కట! ఆంధ్ర పురావ తంసమా!

కరు వయ్యెనె సైన్యంబులు?
ఇరువది లక్షలకు దగ రహించెడి, వింకె
వ్వారి కంతటి బల మున్నది?
అరరే! దైవిక బలంబె; అరుదై పోయెన్.

ఇదియె కాబోలు, ఆంధ్ర మహీంద్ర మౌళి
ఉండు దేవిడి చేరువ నున్న నాటి
కోట లోపలి చివరి కవాట సీమ;
నవ వితంతువు లాగు, గన్పట్టు; ఇపుడు.

నిండు జవ్వనపుఁ నిగ నిగల లోన
ముద్దు లొలికించు, చా నాడు మురియు నట్టి
దండ నాథు హావేలి కాదా, ఇది? కట
తరుగు కొని పోవు, చూచు నంతకును; కడుపు.

అవు నటే! ఇది రాజ్యమందు నంతట జెలా
మణి యైన టంకాల మందిరమ్మొ
కా దటే! ఇది ఖండ ఖండాంతరాలకు
సరకుల నంపు బజారు సీమ

ఇదియా! మనోవీథి నెగిరి గంతులు వేయు
దబ్బబ్బు లాడు శాద్వల ధరిత్రి
ఇదియే కదా! బహు విధముల దృగ్జ్యోత్స్న
నాట లాడెడు ప్రజోద్యాన భూమి

నాటి ఆ శుక్లపక్ష దినాల, జెలగి
ముంచి వెన్నెల బుడమి కాపించు నీవ;
కడకు ఇప్పటి; బ్రహ్మ లేఖకుల, కవ్వ
డిచ్చితో, లేదో, లంచాలు; పిచ్చితల్లి!

మడుల జలమ్ము స్వచ్ఛతరమై పొడగట్టు హయామునందు, పై
పొడవున వెన్ను లీను వరి భూముల లేత పసిండి మందువా
విడుదలలో; ధమాషగ నవీన పదంబుల, బంటలక్ష్మి ఆ
డెడు, అల రత్న గర్భము లటే! ఇవి; అక్కటా! చూడ లేనికన్.

తళ తళ మంచు దోరణ పద స్థితముల్ మణి రోచు, లేచి క్రో
శుల కొలదిం గ్రమించు అల శోభన వేళల, ఇంద్ర కేంద్ర ని
స్తుల పుర బాహ్య తోరణముతో జమువచ్చిన నీక? ఈ మహా
ప్రళయ వికార రూపము! పుర ప్రథమైక కవాట దేహళీ!

సంగమాన్వయ రాజ చంద్రుల అరచేతు
లందు శైశవ క్రీడ లలరు నాడు
సాళువ వంశీయ సార్వభౌముని అంక

తుళువీయ చక్రవర్తుల బిగి కౌగిళ్ళ
నిండు జవ్వనము రాణించు నాడు
ఆర్వీటి వం శోజ్జ్వ లావ నీంద్రుని అంతి
పురమున గౌమార మరుగు నాడు

స్వర్గ సామ్రాజ్య పాలక పట్టణంపు
వైభవ శ్రీకి మారటవై తురంగ
లించి మించితి; వట్టి ని న్ని ప్పు, డకట!
అరయు కొలదిని, కటకట లాడు మనసు.

ఆంధ్రభాష సమస్త మైన సామ్రాజ్యంపు
వ్యవహార భాషగా బరగు నాడు
ఆంధ్ర రాట్ప్రతినిధు లై అన్య దేశాల
తెనుగు వారు యశమ్ము దొనకు నాడు
రాయ చూ రాది దుర్గము లెల్ల జెలరేగి
ఆంధ్ర గజములు గో రాడు నాడు
బహమనీ రా జాది బల వద్రిపులు తెన్గు
కత్తికి హారతు లెత్తు నాడు

ఆంధ్ర పుత్రుల మైన మా ఆత్మ లెంత
మురిసి పోయెనో, ఇపు డంత పొగల వలసి
వచ్చె ఈ నాటి నీ దు రవస్థ గాంచి

తెలుగు ప్రమేయమే నెగయు దెంచని కన్నడ ద్రావిడాది భూ
ములకు, దెలుంగుబాస అతి ముఖ్య సమాదర పాత్ర భాషయై
వెలుగు దినాల, స్వైరపదవిం దులకించిన ఆంధ్రజాతి; అ
న్యుల, కిక దాసతన్ మెలగు చుండవలెం గద! ఎల్లకాలమున్.

అంతము లేని స్వేచ్ఛమెయి, ఆంధ్ర మహీపతి హస్త పల్లవా
భ్యంతర సీమలందు; అటుపై, ద దమాత్య గృహాల; అంత, సా
మంత నృపాల సౌధముల; మంచిగ రోజులు బుచ్చితింత ప
ర్యంతము: ఇంక, ముం దెటు న డాడెదవో; కవితాతలోదరీ!

మానవ జీవ నౌక కసమానపు బాటలు జూపి మంచి పే
రూనిన వేద భాష్యమున కుద్భవ భూమి; కడింది తీయపుం
జాను తెనుంగు పల్కుల మజా అసివారిన నేల; నేడు, క
ర్మాను భవాన కీ విధి గులా మయి పోయిన; దేమి చెప్పుదున్.

నవ ఖండంబుల రాజధానులు వదాన్యంబైన హోదా గడిం
చి విశేషంబుగ రాజ కార్యములలో జేయూతగా నిల్వ ఈ
అవనీ చక్రము గేలి వ్రేలున సునాయాసమ్ముగా గిల్చి స్వై
ర విహారంబుల గెళ్ళు దాటియు, దివాలా తీసె నే; డక్కటా!

చరమశ్రీ

ఉద్దిలగొని కలంచు ఉల్లము సవరించి
విజయ నగరి కలిమి విలయ మగుట
విభుని సోదరుండు పెనుగొండ బొనరించె
ఆంధ్ర కేంద్ర శాస నాల యమ్ము.

తిరుమలదేవరాయ జగతీశ్వరు డీతడు, గొప్ప సాహితీ
వరుడు; కవీంద్ర కోవిద సభా పరివేష్టితు డై అజస్రమున్
హారువుగ రోజులం గడపు చాంధ్ర మహీధరణీ ప్రభుత్వముల్
తిరిగి స్థిరం బొనర్చి జగతీతల మేలె; బ్రజానుకూలుడై.

గీతగోవిందమునకు వ్యాఖ్యాత, భట్టు
మూర్తి కవిరాజ మౌళికి పోషకుండు
వసుచరిత్రాఖ్య కావ్య సంపదకు భర్త
ఇతడు, తిరుమలదేవ పృథ్వీశ మౌళి.

పిదప, శ్రీరంగరాయలు విభుని సుతుడు
సకల సామ్రాజ్య భారమ్ము సవదరించి
పాలనము చేసె, కొన్ని సంవత్సరములు
వాఙ్మయం బన్ని ప్రాంతాల పైకొనంగ.

రాయసము వేంకటపతి, రాయన అహోబలుడు, భట్టు
కాలంకుడు — వీరు, శ్రీరంగదేవరాయని ఆస్థాన
కవులు. ఇందు, పైవా రిరువురు రాజకీ యోన్నత పద

అటువయి, అర్వదేశమును అన్నకు మారుగ నేలుచున్న వేం
కటపతి దేవరాయలకు, గద్దె నొసంగిరి ఊరి పెద్దః ల
న్నిట సకలాంధ్ర రాజ్యరమ నేలుటకుం దగువాడ వీవ, దోః
పటుతర శక్తి నేల మిక; పార్థివశేఖర! యంచు బల్కుచున్.

ఎన్నియొ విప్లవాలు తల యెత్తె నిటందు తెలుంగు గద్దె జే
కొన్న యనంతరమ్ము; తనకుం గల ఆప్త జనంబుః లీ ధరా
భ్యున్నతి కింక, అంత్యదివ సోదయముల్ చనుదెంచె నేమొ; లే
కున్న, ఇదేమి యంచు, భయ గుంభిత మానసులై చలింపగా

నంద్యాల పురి నేలు నట్టి కృష్ణమరాజు
విభుడైన వెలిగొండ వేంకటాద్రి
దక్షిణార్కాటులో దనరు పాలెము కోట
కధిపతి యాతిరా జతని ప్రజలు

ఉత్తరార్కాటునం దొప్పు మురాసులు
మన్నెము ల్గాచెడి మనుజ పతులు
చెన్నూరు పురికి వజీరు వేంకటరాజు
లింగమ్మ వెల్లూరి రేడు ఘనుడు

మధుర తంజావురీ జింజి మనుజ పతులు
మున్నుగా గల సామంత భూపులెల్ల
తిరుగ బడినారు తమ ధరిత్రీశు వాక్కు
తుడిచి పెట్టంగ పెద్ద సందడుల నాడు.

ఇట్టి పరిస్థితుల్ పొటమరించిన గూడ చలింప కుండ, చీ
కొట్టి అడంచివైచె దనకుం గల శాత్రవకోటి నాంధ్ర సా
మ్రాట్టుల కృష్ణరాయులకు రామ మహీపతికిన్ సమాను డీ
దిట్ట యటంచు నద్దెస లదే పనిగా దను బ్రస్తుతింపగన్.

ఏమ్మట, గోలకొండ పృథివీపతి మాళియు గూడ ఆంధ్రరా
జ్యమ్మున కెత్తివచ్చె; అది ఆరసి ఆంధ్ర మహీంద్ర మాళి శీ
ఘ్రమ్ముగ శత్రు దాకి సమరాన బరాజితు జేసె; స్వీయ స
ర్వమ్మును ఆజిలో విడిచి వైరి, హుటాహుటి పారి పోవగన్

ఆవిధి,గోలకొండ వసుధాధిపు నొంచియు దాళికోట యు
ద్ధావసరంబునన్ రిపుని హస్తగతంబుయి చీలియున్న ఆం
ధ్రావని భాగముల్ తిరిగి ఆంధ్ర ధరిత్రికి జేర్చె; తొంటి సు
శ్రీ విభవాలు వెండియును జేబుకొనంగ తెలుంగు భూములన్.

ఏమాత్రింబొకొరంతగా, సకల వ్యాప్త త్తాంధ్రసామ్రాజ్యపున్.
భూముల్ వెండియు గెల్చి ఏలిన మహా భూపాలు డీ రాయ; తె
న్నో మై ల్లావల నున్న యూరపు ధ రానూన ప్రజా హృద్గృహా
రామ శ్రీలకు గూడ బ్రాకినవి; ఈ రాజేంద్రు కీర్తి ప్రభల్.

అంతము లేని కీర్తి గలట్టి మహీపతి రాజకీయ భా
స్వంతుల లోన అక్బ; రటువంటి మహామహుడే; తెలుంగుభూ
కాంతుని వీని ఊహాల వికాసము లోపల దెల్ల బోయి భా

అంతటి తెల్వి తేటలు గల్గి మహీపతిమౌళి ఈతఁడ
క్రాంతభుజా బలంబు నాయి చంద్రగిరిన్ బెనుగొండ వెల్గుకిన్
స్వాంత ప్రభుత్వ కేంద్ర నగ రాభరణంబులుగా బొనర్చి ఆ
శాంత మహాంధ్ర రాజ్యరమ నంతయు నేలె; లన ద్యశస్వియై.

చక్రవర్తికి గురుస్వామి తాతాచారి
గ్రధనమ్ము లొకవంక కసిమసంగ
అతి నిరంకుశుడైన చతురుడు రామలిం
గని ఘంట మొకట గర్జనలు సలుప
మంత్రాంగ విదుడైన మట్ల అనంతుని
లేఖిని ఒకవంక శాఖ లీన
అతుల పాండిత్య సంగతుడు అప్పయదీక్షి
తుని వ్రాత లొకట చిందులను ద్రొక్క—

ఎంద రెందరో ఇంకను ఇతర బుధులు
కవులు స్వేచ్ఛా విహార శంఖంబు లూద
తెనుగు దర్బారు నవ నవ్య దీప్తి దొనకె
వీని స్వామిక తపనీయ వేళ లందు.

పదపడి, గండికోట నరపాలుడు కృష్ణమరాజు కొల్వు నా
స్పదముగ జేసి ఆత్మ నవభావ తరంగిత భారతీ లస
[illegible] బచ్చారు లొనర్చి అనంత కీర్తి సం

అంతియే కాదు, నాటి భాగ్యంబ దేమొ
వేద వేదాంగ బహు వాగ్వివాద సభల
బాలు గొనుచుండె అనిమిష భాష లోన
ఎంత పండితుడో! మహీ కాంతు డితడు.

వేంకటాంబ, రాఘవాంబ, పెద ఓబాంబ, పిన ఓబాంబ, కృష్ణాంబ, కొండాంబిక: ఈ ఆరుగురు శ్రీ మ దాంధ్ర జాధి రాజ, రాజపర మేశ్వర, శ్రీ వీరప్రతాప, వీర వేంక టపతి దేవరాయులకు ధర్మపత్నులు.

అయినను, రాజరాజునకు ఆంధ్రుల దుర్దశ జేసి సంతు సుం
తయు నుదయింప దాయె, వసుధా పరిపాలన భార మూపయిం
బయికొని నిర్వహించుటకు; పాండ్య తిర్లింగ ప్రభుత్వలక్ష్మి ప్ర
శస్త్రియమును సన్నగిల్లె నన జాలును బో; ఇక, తెన్గు గడ్డపై.

అది యొక గొప్ప లోటుగ, ధరాధిప చంద్రుని పెద్ద భార్య నె
మ్మది కగుపించె; ఆ సమయమంద ఒకా నొక విప్రకాంత నె
మ్మదిగ త దాప్తురాలు గల మందిర భూమికి వచ్చి: నెచ్చెలీ!
హృదయపు బెంగ నింక త్యజియింపుము; నీకొక మాట, జెప్పెదన్.

సంతు కోసమ్ము బెంగ లేశమ్ము గూడ
వలదు; నెల తప్పినది నాకు ప్రస్తుతమ్ము
శిశువు జన్మింపగనె నీదు చేతి కిత్తు
కనుక, నటియింపుమీ విక గర్భవతిగ.

అనిన విని, వెంకటాంబిక అంతు లేని
హర్ష నక్షత్ర శిక్షి విహార మొలసి
నెచ్చెలిం జూచి: ఇది నేను నీవు దక్క
ఇతరు లెరుగని రీతి జరింపు; మమ్మ!

అని, తన బ్రాహ్మణీ సఖిని అల్లన బైటకు సాగ నంపి గ
ర్భిణిగ దదాది దాను పచరింపగ దక్కెను; అంత, భూసు రాం
గనయును మాసపూర్తి అవగానె సుతుం గని రాణి కంద జే
సె నతి రహస్య భంగి; హరుసించి కురంగటి భామ, లా పయిన్.

మా దొరసాని చక్కని కుమారుని గన్నది, యౌవరాజ్య సం
పాదక భాగధేయములు పట్టిన వానిని నేటి ప్రొద్దు; ధా
త్రీధర మౌళి కీ శుభ పరీమళ వార్తనెరుంగ జెప్పి ఆ
మోదము సేయరే? యనుచుపుచ్చిరినౌకరులన్;ద్వారాత్మనై

యౌవన మేగ, పశ్చిమ వయస్సున నున్న పడంతి, సంతతి
శ్రీ విభవమ్ము గాంచె నని చెప్పిన నమ్మగ రాదు; నమ్మకం
బోవగ రాదు దైవిక విభుత్వము నెంచిన; యంచు నెన్నియో
భావము లుద్గమించినవి పట్టణ వాసుల; కంత టంతటన్.

ఇంతయు, నాత్మలో నెరిగియే; జనపాలుడు, భార్యమీది కొం
డంతటి ప్రేమ నేమనక ఆత్మజు జన్మ దినోత్స వమ్ము ల
ల్లంతన, రాజ్య మంతట నెలర్పగ గట్టడులం బొనర్చె దు

అంత, వానిని జిక్కరాయలుగ జేసి
ఈడు దొరబడగానె, రచించె వడుగు
పెండ్లి మున్నగు వేదోక్త విధుల నతని;
కాత్మ వల్లభ నలరించు కడక; నతడు

ఇంత రచించియున్, వసుమతీశ్వరు, డా యువరాజు నొక్క దు
ర్గాంతర సీమకుం బనిచి గౌరవ బంధితు జేసె; వాని వి
క్రాంతి స్వకీయ విక్రమ సురక్షిత భూ విభవాల, కెట్టి ని
ష్క్రాంతియు సంభవింపని నికామ వరిష్ఠ పథ ప్రరోచులన్.

కాలము కొంతమట్టుకు బోకాలిన ద; ట్లటుపైన, మేదినీ
పాలక మౌళి మంచమునుబట్టె రుజా గతుడై; తెలుంగు వి
ద్యాలతకుం, దెలుంగు కవి తారమకుం, దెలుగుం బ్రభుత్వపు
శ్రీలకు, ఇంక, "ఏ యెడరు చేపడునో" యని పృథ్వి జంకగన్.

ఇక, జీవించుట తోచ దీ రుజ సమీక్షింపన్;మహీ పాలనా
త్మక భారం, బిపుడే మ రొక్కని భుజా దండంబునన్ బెట్టినన్
సుక; మంచుం దన సోదరీ సుతుని, దక్షుం, జిక్కరాయప్రభున్
వికస న్నమ్ర ప్రవర్తనుం, బిలువనంపెన్ దత్ క్షణం; బొక్కనిన్.

మామ కృపామయుం బగు నిమంత్రణమున్ శిరసావహించి త
ద్ధామము జేర రా, నతడు, దక్షిణ హస్తము నెత్తి: రాజ ము
ద్రా మహితంపు టుంగరము, దారక! ఇయ్యది; దీని దాల్చి ఈ

పలికెనో లేదో రాజటు, గుభాలున, వాని మనస్సు నిల్వ్వనేర
గలగె; శరీరము తాటను కంపము పైకొనగా దొడంగె; మా
టల దడ బాటు పుట్టె; కెరటాలుగ నశ్రుల వెల్లి పొంగుచుం
జల జల బారె, కంటి తెరచాటున; దోచెను, స్వేదబిందువుల్.

దానికె, నెమ్మనంబుల నితాంత పుటచ్చెరు వొందు చున్న సే
నానులు మంత్రు లాది గల నాయకు లెల్ల మరింతగా వితా
కూనగ; ఒక్క పెట్టున, బ్రభూత్తము పాదము లాని వా, డదే
ధ్యానముగా, ధరిత్రి వల దంచును వచ్చె; ముఖమ్ము జూచుచున్.

అటు, తన కాళ్లపై బడి నిరంతర దుఃఖపు టశ్రు బిందువుల్
బొట బొట కార నేడ్చు ప్రభున్ బయికెత్తి గొని లేవదీయు, జెం
గటి దొరలన్ బురిం గొలిపి; క్రమ్మర, ఆంధ్ర మహీంద్ర మాళిదృ
క్తటముల దృక్కులం జొనిపి దక్షిణ హస్తము నెత్తె; మెల్లగన్.

రాచరికమ్ము గొన్న, దన లావును ఎట్టి విపచ్చ లాటువుల్
కాచితలిర్చి వచ్చి అరికట్టునొ యున్న భయమ్ము చేత సం
కోచము జెందు చుండ, గయి కొమ్మని దగ్గరి వారలెల్ల బ్రే
రేచిరి: దాన, ముద్రిక ధరించెను రాట్సుతుడు; ఎట్టకేలకున్

నా తరువాత, ఈ పరగణాలకు వీరిని మీర లందున్ ద
నేలగ భక్తులై పరిగణింపుచు బట్టము గట్టు; డంచు, ఆ
ఖ్యాతము సేసి తెన్గుపడికారపు పంటయు, తెన్గు స్వేచ్ఛయున్

అంత, శ్రీ రంగరాయ నా మాంతరమున
బరగు చిక్కరాయలను సంప న్మహాంధ్ర
సర్వ సామ్రా జ్య భూమికి సార్వభౌము
జేసి; రచ్చటి పెద్ద వజీర్లు కలసి.

దానికి, కొంత మంది బహుధా హర్షించిరి; కొంద, రీర్ష్యలం
బూనిరి; ఇంక, కాల మెటు పోయి ఎటుల్ చనుదెంచునో అటం
చా నవ చక్రవర్తి తన యాప్తుల జేరువ నుంచి, దుర్గసీ
మానము చాట గొట్టె అనుమానము కల్గిన వారి, నందరిన్.

అగ్ని కాద్యము తోడగు నట్లు, లపుడు
మనుమనికి భూమి రావలె ననుచు బెనగు
జగ్గరాయుని కుటిలపు జతన ములకు
బలము చూపించె; ఆ వైర భావ చేష్ట.

కోట వెలువడి నట్టి ఆ కుటిల దండ
నాయకుల గుంపు సర్వము, నాటి నుండి
జగ్గరాయుని తరుపున సార్వభౌము
కూల ద్రోయం బ్రతిజ్ఞ గైకొనిరి; బలసి.

వాలు మగంటిమిం గలుగు పార్థివ చంద్రుడు మేనమామ, ఈ
పాలన భార మంతయును, వద్దను చున్నను పట్టు పట్టి తా
నేలొకొ నాశిరమ్ము పయి నెట్టుట? అ ట్లొనరింప కున్న, కాం
తాళ మొసంగ కుండును గదా ఇపు; డీ పలుగాకి మూకన్.

అని, ధరణీశ్వరుండు హృదయాకలనమ్మున బ్రొద్దు మాపులుం
దొణికిసలాడుచుండ; అట, దుర్నయులాతని ఆధిపత్యముల్
జెనకి తలంగ జేయుకను జీకటిలో నెమరీదుచుండి ర
ల్లన; గుటిలంపు టూహాల వలంతి స్రవంతి బెనంగులాడుచున్.

అంతకు మున్ను కప్పముల నన్నిటి మానిన వార లెల్ల; అ
ర్పింతుము, మీకు రా దగిన విప్పుడ పూర్తిగ; ఆజ్ఞయైన, ద
ర్శింతుము; పూర్వ వైరముల నేమరి మమ్ము ననుగ్రహింప, నా
శింతుము; విన్నవింతుము విశేషములం; దమకొల్వుముంగటన్

అని; ఒక అర్జీ పత్రము
అనిపిరి రారాజు కడకు; అది, కని రేమున్
మనమున నిజమని నమ్ముచు
అనుమతి బంపించె; గోట కరుదెంచంగన్.

అదె నృపు బట్టుగా సమయమంచు జొరం బడినారు లోన, నె
మ్మదిగ ససైన్యులై పొలికి మార్పుచు గావలివాండ్రవారు; అ
య్యది గమనించి ద్వారముల నన్నిటి వెంటనె మూయు, ఆజ్ఞలం
పె ధవుడు; కాని, లాభమగుపించదు; కాలము మించిపోవుటన్.

కొంత కొరంతగా, తమకు కోట సమస్తము చిక్కె; అంత నీ
వింతట: దుర్గమున్ విడిచి యేగుము బైటకు; ఏగుదేని, ప్రా
ణాంతకమైన ఆపదకు అగ్గము కాకయె ఉండవచ్చు జీ
[illegible]

అని, అల ముండగీంద్రు కబురంపిరి; అయ్యాది చూచి రేడు, చే
యున వేదియుం గనంబడమి, ఉత్తలపాటున గోట వీడి పో
యెను స సతీసుతంబుగ; అదేమొ! ఒకండును గూడ, రేనికిన్
వెనుకటి మాదిరిన్ వినతి పెట్టడు నా; డటు పోవు చుండగన్.

ఆ గతి సర్వమున్ విడిచి ఆవలకుం జనుచుండ, చుట్టునున్
మూగి అరెస్టు చేసి కొని పోయిరి వానిని, వారు బంది ఖా
నా గదికిన్ సతీసుత జనంబుగ; బట్టను గట్టి రా పయిన్
మ్రోగిన వేడ్క తొంటి యువరాజున; కెంతటి ఘోరకృత్యమో!

అందరు కూడి ఏకమయి ఆవిధి నాతని క్రింద మీదు సే
యుం; దుద కొక్క సైనిక దళాగ్రణి మాత్రము విప్లవాన పా
లందక; రాజభక్తుడయి అప్పటి ఆ దురవస్థ నుండి రా
జ్యేందిర గ్రమ్మరించి ఎసగింప, బ్రతిజ్ఞ వహించె; గట్టిగన్.

ఏచను నాయకుం డను,అహీన పరాక్రమ శాలి ఆత; డా
నీచుల నుండి తొంటి ధరణీ పతి వెల్వడ జేయుటే, ప్రధా
నోచిత కార్య మం, చరసి ఊరక ఎత్తుల పైన ఎత్తులన్
వైచుచు నుండె: కాని, నెరపన్ గను పింప దుపాయ; మెద్దియున్

ఎత్తుపై నెత్తులన్ వైచి ఇపుడు రేని
ఖైదు బాపుట కూహించు కడక కంటె
అతని పుత్రులలో నెవ్వ నైన ఒకని

అని ఆలోచన సేసి; బంధన గృహం బం దున్న, శ్రీరంగరా
యని పుట్టంబులు బాగుచేయు రజక వ్యాపారు రప్పించి: భూ
పునకీ లేఖను జూసి, తత్సుతుని తెంపుం బెంపు గావించి, తో
డ్కొనిర మ్మొక్కని; మంచికానుకలుసీకున్ముట్ట చెప్పించెదన్.

కొని వచ్చు నప్పు డవ్వరు
కను గొనని రహః ప్రతోళికల గను మని లే
ఖను ఇడి పంపిన, చిత్తం
బని వాఁడును కులుకులురల, నావల కేగెన్.

ఊరక లేదు నాడు మొద లొక్క నిమేషము కూడ వాడు, రా
ద్దారకు నప్పగించెడు ప్రధానపు బట్టల గాక; ఒక్క నా
డా రజకుండు, మంచి సమయంబును జూచి తదుత్తరమ్ము శ్రీ
వారికి చేతికిచ్చి ఫలవంత మొనర్చెను కార్య; మంతయున్.

ఆవిధి చాకలి తెచ్చిన
భూవిభు సుతునూది ప్రభువు తన పూనికకుం
జేవ ఘటిల్లె న టంచును
భావ స్వాతంత్ర్య నౌకపై విహరించెన్.

రాయనిపుత్రు డొక్కఁడు చెరంపలకించి చటుక్కునన్ బరా
రాయె; నికన్ బ్రతీపవసుధాధిపుపన్నుగడల్ ఫలించు; గ
ట్టా! యని జగ్గరా జటమటంబడి బిట్టు అలందురెన్, మనః
స్థాయిదలంగి; రాజును, బదంపడి మూర్ఛమరొక్కచోటికిన్.

మూరిచి, ముందు కంటె అతి మాత్రము జైలున గట్టుదిట్టముల్
గూరిచె ఊరబోక; అవి కూళటి వ్రేళ్ళను పెల్లగిల్లు న
ట్లారయు చుండె పచమ దళాధిపు; డేవిధి నైన, ఆంధ్ర ల
క్ష్మీ రమణీ ధ్వజమ్ము బయికెత్త దలంచిన వాడుగావునన్.

తనకు, విశ్వాస పాత్రులు తన దివాణ
పు జవానుల గొందరి బోగు చేసి
"రాజు చెర బాప వలయు నేలాగు నైన
మీర" లని, వారి నాత డేతేర బనిచె.

పనిచిన వెంటనే చనిరి వారును, ఏ యెడ రాజ రాజు జై
లున బడి యుండెనో అటకు, లోగడనే అల జాడ లన్ని యుం
గనుగొని; అంత, జైలు నధికారి గృహంబున భృత్య వర్తనన్
దినములు బుచ్చుచున్, సమయదీక్ష మెలంగుచునుండి; రందరున్.

అంత, దమ కను వగు సమ యమ్ము జూచి
బహిర్మ కేనియు తెలియనిభంగివారు
కంద కమ్మును ద్రవ్వరి ఖైదు గదికి
సూటిగా అంచనా వైచి, జుడిగి జుణిగి.

చాని వెంబడి, రేడున్న తావు జేరి
భక్తి జాగిలి మ్రొక్కి: దేవా! త్వదీయ
శ్రేయముల్ గోరు పచమ నాయకుని జ
వానులము; వచ్చితిమి దొరపనుపు జేసి.

వచ్చిన వారి నెల్ల, దెలి వాలిక కన్నుల పార జూచి; స్వే
యోచ్ఛత గోరు, ఏచమును ఉత్కట దీక్షను నచ్చి; దైవమున్
మెచ్చి; "ఉపప్లవం బిక, శమించెగదా" అని, నిమ్మళించి; పై
పెచ్చుగ పొంగి పొర్లెడు, నవీన మన స్స్మృతి దోగ రా; జటన్.

ఒక సామాన్యపు నౌకరుల్ పరుల సాయుజ్యం బొకింతేని గో
రక యే, సర్వము నిర్వహించితిరి మీరల్; ప్రౌఢ నోద్యోతిత
ప్రకటశ్రీ గల, మమ్ము బోంట్లకె దురాపంబైన కార్యమ్ము; సా
ర్థక జీవుల్ గద! మిమ్మువంటి పనివాండ్రంగొన్న భూమీశ్వరుల్

అని, హరుసంపు మాటల విహార మొలర్చెడు రంగరాయనిం
గని: యిక, దాము మా వెనుక కాల్నడ రండిది, మా ప్రభుండు పం
చిన పను; పాలసింపకుడు; శీఘ్రము రెం; డిటువైన, గాలయా
పన మయినం బ్రమాదము; నృపా! యని వారలు తొందరించినన్.

ఇప్పుడే, మిమ్ము గూడ రప్పింతు; సంత
పరకు, నిర్యోడ మెలగుడు భద్రముగ; న
టంచు, దన యాలు బిడ్డల ననునయించి
తెనుగు బిడ్డడు తెగి బయల్దేరి వెడలె.

అట్లు సురంగ మార్గ గతుడై చనుచుండ, జవాన్లు చూడ్కి వా
ల్దొట్లకు జిక్కిపోయి, వసుధాపతి, ముందటి కంటె నెన్నియో
రెట్లధికంపు బాధల గురిం బడిపోయె; అదృష్ట రేఖ చీ
కట్ల మలంగు న; ప్పైవరు గల్గిన నేమి? అగమ్య మంతయున్.

ఆ విషయమ్ము లేకలు బయ ల్పరచన్ విని: ఇంక, గించి దు
చ్చావచ సర్వ నాశనము జల్పక వీని నుపేక్ష చేసినన్
భావి నుపద్రవమ్ము ప్రభ వం బయినన్ అవ వచ్చు నత్త్ప పా
ల్యావని; కంచు, జగ్గవసు ధాధిపు డాత్మ దలంచె; ఉగ్రుడై.

తలచిన తత్క్షణంబ, నవ ధాత్రిపు భేరిట నాజ్ఞలంపె: ఉ
త్తలముగ, వాని వాని సహధర్మిణి, వాని కుమారికాకుమా
రుల, నలుసంత యైన, బయిలోడక పట్టి సమాప్తి సేయగా
వలసిన దంచు, జైలుదళ నాయికి; ఎట్టి కసాయియో కదా!

అనిపెనో లేదో అనలటు; లా క్షణమే, నరికించి నైచె జై
లున గల నాయ కాగ్రణి, అలోమని పద్చెడు చంటిపిల్ల లం
గనల యుతంబుగా వెలుగు కాంతు, నొకింతయు జాలిలేక; మో
కున బగియించి గొంగెలను గోసెడు పచ్చి కసాయి కై వడిన్.

ఇకపయి, హాయిగా మనసు డీ యధిరాజ్యము నేలవచ్చు శ
త్రుకులము మాసె గాన, అకుతోభయ మానసుడై అటన్న న
మ్మిక నతి డుండగా; బయట మేటి పుకారుజనించె: దుంపత్రెం
పక విష డింక, పచమ నృపాగ్రణి యుంచు; మరింత కుందగన్

అట్లు వదంతి పుట్టె; నిటులప్పుడ, ఆతని నుండి ఉన్న దు
న్నట్లుగ వచ్చె వార్తయు: ధరాధిపు, వానికుటుంబమున్, జెరం
జట్టి వధింప జేసితి; విసీ! ఒకయించుకయు బాపభీతి లే
కట్లు; నరుండవో, దయ పోకాలిన దైత్యుడవో, మహీశ్వరా!

చ్చి మహీశ్వరుం; డతని సంతతి చచ్చె; దతీయ పత్నియుం
చ్చెను నీకతంబున, విశాంపతీ! ఇంక, ననుం, మదీయ బా
హాచ్ఛయుద్ధైన; రేని సుతు నక్కడగింపుము; తెగ్గు రాజ్య సం
ద్భయ మెల్ల, వలుకోన వచ్చెను హాయిగ; సర్వదిక్కులన్

ల్లుడు నీకు, నాకొ హితు, డా చనిపోయిన రాజరాజు; భూ
ల్లభ! ఇందు, నీకు గల బాధ్యతయే గణుతింప గొప్ప దీ
ల్లవు కాని, ఆతని మహోన్నతి నిల్పగ; అట్టి నీవ, ఈ
ల్లరి నెల్ల నాయకుడనై నడిపించెదు; డెంద మొప్పెనో!

రితికి నన్నాళ్లు బ్రతుక వీసైన; అట్టి
తుది వయస్సు నం, దిట్టి ఆత తాయి
నుల దెగబడె; దెద నిహ పర మనీష
లదొ లేదొ ప్రభూ! నీకు; తెలియు; దకట!

టు బరికించినన్, బరిగణింపగ జాలని ద్రోహి వైరి, వేం
టపతి సార్వభౌమునకు శస్త్రస్థలికిన్; క్షమియింప జెల్ల దిం
టు నిను; వృద్ధరాజ! సరదాపడి యుద్ధమె సేసెదో; మహిం
టుకున ఒప్పగించి జనసంతతి గాచెదొ, తెల్పు; మేర్పడన్.

గడ మొనర్చి ఏచముని చంపుటయో, కికురించి స్వీయ వ
గు నొనరించుటో, ఎదియొ, సాగియె,యుండెడి దింతవట్టు గ
గ సిటువైపునిల్చి పురడించిన ఆదార లిప్పు డన్య వ

కడు విషమించె ఈ చివరి కాలము; నే నెది సేయ బోయినన్
చెడుగుల తారసిల్లెడు; నజీరుల జూచిన, వారలెల్ల ఒ
త్తిడి కలిగించి పోయిరట్టు; దేశము జూడ అరాజకంపు టా
గడములదోగె; అంతయును కష్టము; కన్నులు విప్పి చూచినన్.

త్వరపడి, కోని, వాని గృహ సర్వము, నొంచి వధింప బంచి ము
ష్కరు డనిపించు కొంటివి; అటు జిల్లక ఎప్పటి యట్లు వారలం
దరి జెరయుంచ యుంచినను ఖాత్రిపు తెల్లరు ఇందె యుండి రెగుం
డురు గద; కష్టకాలమున నోచను పో వెన; వెంత వారికిన్.

వెనుక రేగిన మయ్యె నముంతుసాను జనిన
గోయ్యె: అను సామెతకు, నేను గోడి నడితి
ఒకడ నై పోతి, లేమ సాయుజ్య; మరియు
అన్ని విధముల, బలహీన అయ్యె తునకు.

పాయని బాధ్యతన్ మోసయు వాడు, స్వయమ్ముగ తండ్రి, అప్పుడా
పోయిన నేత; ఆతనికి పుత్రునినై మొగచాటు తోచ; ఏ
దో యొకరంబంత తాతనయు యుండిన నా, కిత డన్న ఇంత ఆ
ప్యాయ కొం చేలి బిట్టిపడి, ఆరని పాపము జోక చేసితిన్.

నలుగురిలోన, క్రిందు పడినాడ నృపాలుని తత్సమస్తమున్
గలిగె చెరన్ విధించి మొసకట్టి తుదన్ వెలయించి నేను భూ
తల ముమున; ఇంక, ఈ తనువు వారిన పిమ్మట దైన మెట్టి తి
[illegible]

ఎవ్వరో యొక, రిల మొగరించి పలు
కొనిన పలుకో నీక; ఈ గొడవ లెల్ల,
పెనిచి అంతటి సార్వ భౌమునకు మామ
నయ్యు; అఖర కపకీర్తి గగ్గ నైతి.

పరి పరి విధముల వందురె,
నరపతి ఇమ్మాన్మడ్కి, వైరి నాయకు డా యు
త్తర మంప; బిదప, దా ని
బ్బరముం గొని ఇట్లు గొంత వడి యోజించెన్.

కోరినదిత్తు నన్న నెను గొమ్మని కోరిన, సమ్మతిన్ దరిం
జేరునొ; లేక, పర్యసము చేయగ రాని మ హోగ్ర మూర్తియై
ఊరక మారి పోయునొ; ఎవో, ఒక డౌ గద రెంటు; ఇంక, వ్యా
పారము చేసి ఇట్టు లొక వార్తను బంపెద; జూచె; దా పయిన్.

అని, జగ్గరాయ లేచను
జనపతికిన్ దెలిపె హృదయ సర్వస్వం; బా
యన, అది కని మది నెంతే
గినిసి ఇటుల్ జవాబొసంగె; కిమ్మనకుండన్.

లేని పోని దు రాశల నూని నీవు
గట్టి తిన్నదె కాక; సి గ్గరి ప్రయత్న
పూర్వ కంబుగ నన్నును ప్రోత్సహింతు

ఇపుడు మదీయ రక్షణ రహించెడు ఈ వసి కూనయే, మహి
విపుల త్రిలింగ రాజ్య పదవీ గ్రహణార్హుడు; వాని దక్క ఈ
విపుల మరొక్కనిన్ బడయ వీలగునా? ఎవరేమి చెప్పినన్
జెప్పుదురు గాక: వేచముడు చేకొన; డింక, మహేంద్రు డీతడే.

న్యాయము పంపు సేయదు రసంతయు, ఇట్టి కుతంత్ర బుద్ధిక
న్యాయము గాని; వృద్ధ నర నాయక! మైన, దెలుంగు విస్తర
శ్రీయిది చక్రవర్తి సుతు జేరమి; కేచము డేమి యయ్యె! లే
డా, యిల? రాజ రేడ్గృహ శిఖావన కంకణ బద్ధ హస్తుడై.

కొనల నమర్చి వేచముడు మోహారమున్ బ్రకటించు నేని, ఆ
తని నెదిరింపగా దగిన తాలిమి లేదు; పరిస్థితుల్ రణాం
బున కెర గాక పూర్వమె, ప్రభుత్వపు జోక్యము పెట్టి బుచ్చగా
మనసు తెగింప దా ముసలి మానిసి; కిం, కత డేమి చేయు బో.

పోరిత మాడకే, ఉరక భూమి గడించిరె? ఎన్న [illegible] స వృ
ద్ధ్వీరమణుల్; ప్రశాంతి పరిపీత వచస్సుల వా[illegible] కింతయున్
దారికి రాడు; యుద్ధ మిక తప్పమియే ఎద దోచు, వాని వా
గ్ధోరణి చూచినన్; ముసలి తొత్తున కింత ప్రలోభ మెందుకో!

అని రణంబున కవహితుడై సమస్త
బలములన్ గూర్చి ఒక శుభ వాసరమున
ఏగె దండెత్తి వృద్ధ రాజేంద్రు పైకి

అప్పుడు, రిపుని రాక ఆకర్ణించి ప్రతిప
డెత్తి వచ్చె యుద్ధ పృథ్విఁ గంత
రెండు మొనల మధ్య మొం డైన జగడమ్ము
రేగి కొంత వరకు సాగ నట్లు.

బవరము జరిగిన కొలఁదిని
అవితథముగ సన్నహాస్త్ర మవ సాగను శా
త్రవ జాతీయ పతాకా
వ్యవకలి తా దభ్ర బల సు హార్ద్బల జాడల్.

ఏచమ నాయకుం డది గ్రహించి మరింతగ నెంబడింప, ఆ
గచిత సత్త్వుండై తుదకరీంద్రుడు పొంచి పరారి యయ్యె కా
ర్యాచితి లెక్క సేయక; మహాంధ్ర మహీతల రాజ్యలక్ష్మి, వ్యా
కోచ విలోకన ప్రథలు గొం డొక సేవు నిగిడ్చె; రేనిపై.

ఉపనత మైన ఆత్మ విజయోత్సవమున్ బ్రకటించు మంగళా
లపక వాద్యముల్, పలు తెరంగుల మేల్కొలుపుల్ పఠింపగా
నృపతి మనస్విరా ప్రబల నిద్రను మేల్కొని, శోచి రుజ్జ్వల
స్నపిత విలోకనంబుల దిశల్ గనియెః; ముద విశ్వ ధాత్ముఁడై.

కటకట లాడిరయిన, దుద కాంధ్ర ప్రభుత్వ కిరీట లక్ష్మి దో
ర్లిటి నృపు వంగడాన బవరింపగ జాలితి; నాకవాసి వేం
కటపతి దేవరాయల కఖండ మనఃస్థిమితమ్ము గూర్చితిన్

తన తలపెట్టినట్టిది యథా విధిగా నెరవేరగా, అతం
డనుపమ హర్ష వార్నిధి దయా రయి నిల్చిన మాన సైకసౌ
కను గొని; తన్మ యోపచిత గంధ వహా క్వణ దూర్మి వీథులం
దున, విహరించె న; ట్లల ప్రదోష హిమాంశు హాస న్మరీచులన్.

అప్పు డొక మంచి రోజున, మహా మహులు దా దళవాయి, సర్వ భూ
నృపతుల ముంగటన్, దెలుగు నేలకు ఆ కడగొట్టు బిడ్డనిన్
నృపతి నొనర్చి; ఆంధ్ర మహా నీయుల, కంటియ కాదు, సత్పథ
స్నపితుల కెల్ల, పూజ్యుడయి నా;డతడేసు తనం బొనర్చెనో!

అతడు, తెలుంగు రాజ్య రమ నంతయు నేలిన రంగరాయ భూ
పతి; తన దేశమందు దమ వర్తకమున్ నడిపించు కొంట కా
నతి కయి వచ్చి వేడు కొని నట్టి బ్రిటిష్ ప్రజ, కాదరించి న
మ్మతి నిడినట్టి ప్ర ప్రథమ మానవ ముఖ్యుడు; భార తావనిన్.

★

శాంతి సమరము

ఇది శతావధానులు సత్యదుర్గేశ్వర కవులచే రచింపబడినది; రాజకీయమగు ఏకాంకిక — నాటిక. ఇట్టిది మన ఆంధ్రభాషలో లేదనియే చెప్పవచ్చును ఆంధ్రవాణి పత్రికలో ఇది ఇంతకుపూర్వమే వెలువడినదే. ఇప్పుడు పుస్తకాకృతి ప్రకటితమైనది. ఎంతసేపూ ప్రేమికాప్రేమికుల కట్టుకథలతో వినుగత్తియున్న ఆంధ్రహృదయములకు ఇది నవ్యతనూ, దేశభక్తినీ, దేశసేవనూ పురికొల్పుటకు సమర్థమైయున్నది.

భారతి-1940-నవంబరు

రత్నేశ్వర ప్రసాదనము

ఇయ్యది శ్రీగురురామకవి సంస్కృతమున రచించిన నాటకమునకు శ్రీసత్యదుర్గేశ్వర కవుల ఆంధ్రీకరణము. శ్రీసత్యదుర్గేశ్వర కవుల తర్జుమాయు మాతృకాపాంకము చెదరకుండ గావింపబడినది. సిద్ధహస్తులు మరియెట్లు గావింతురా?

త్రిలింగ-11-ఫిబ్రవరి-1946

ప్రణయ స్వైరిణీ—

లో చంద్రగుప్తమౌర్యుని వివాహమాడిన హెలీన ఎట్లు తన ఊహాస్రవంతిలో స్వైరాభిలాష నౌకాసాయం విహారముల నోలలాడుటకు అనువైన సుహృన్మార్గము ఏర్పరచుకొన్నదో శ్రీసత్యదుర్గేశ్వరకవులు ప్రాచీన భాషాలక్షణబంధములకు దాసులుగాక స్వేచ్ఛగా తమకవితాధారసాగించారు.

సంపాదకీయ విమర్శ.

భావలహరి

రచయితలు, సత్యదుర్గేశ్వరకవులు. ఇది ఖండకావ్యము. అయినా రచన నవీన పంథానే నడచింది "ప్రబోధము" లోని ఈక్రింది పద్యాలు ప్రాచీన భారత ప్రతిభను చక్కగా చాటుతున్నాయి... ..."ఈనాటి అమెరికా భూమిద్దైన నిలవజాలునె నాటి వెన్నెల దివాలకు?"

"కవీ" అని సంబోధిస్తూ రచించిన "కాళిదాసు స్తుతిలో ప్రపంచ ప్రఖ్యాతిగన్న నాటకకర్త తన జీవితాన్ని రచించుకోలేదేమో! అనే విచారాన్ని వెలిబుచ్చిన కవికుమారుని "సుంతయైననూ మానూని సూనుపట్లు ఆత్మకథవ్రాయవైతికదా" అన్న పలుకులు చదివి అతని కవితాప్రవాహమందు విహరించు శుభసమయములందు కన్నీరు కార్చని వారెవరు? "క్షామ పిశాచిని" పొమ్మని అదలించే కవికుమారుని వీరత్వమూ "కవిః నిరంకుశః" అన్న లోకోక్తిని నిరూపించుకొన్నది. "పెండ్లి కొడుకు" "అత్తింటికోడలు" మొదలయిన సాంఘిక రాజకీయ సమస్యలు — "జగపతిఖడ్గమా!" మొదలగు క్షాత్రవీరుల చరిత్రలు చదువరుల రక్తనాళాలలో మరుగు పడిన క్రోధాగ్నిని రగులు కొల్పుతాయి.

శ్రీ హరికృష్ణ
శ్రమజీవి
రాజమండ్రి

రమాదేవి

ఇది సుప్రసిద్ధులగు శతావధానులు సత్యదుర్గేశ్వర కవులు రచించిన అయిదంకముల నాటకము. కథాసందర్భమున భారత దేశాభిమానము స్త్రీ విద్యావిషయములను గూర్చిన ఉద్బోధనలు కలవు. కవిత, కథాగమనము రసవంతములుగా ఉన్నవి.

గోలకొండ పత్రిక

బసా
్యాలం
సాటి
పంచ
అనే
లట్లు
వాహ
క్షామ
'అన్న
డలు'
డ్లగు
ర్యా
చించిన
శ్రీ
గేము
తిరిక.
రూన్.